https://prajapratibha.com
RNI : APTEL 2013/54721

# ప్రజా ప్రతిభ

ప్రతి అక్షరం ప్రజా పక్షం
తెలుగు దినపత్రిక

సంపుటి 13 | సంచిక 129 | prajapratibha.2013@gmail.com | ఎడిటర్ : దానూరి శ్రీనివాస్ | 9441500341 | వెల రూ. 5.00 | పేజీలు 24

తెలంగాణ | Published from Telangana & Andhra Pradesh | ఆదివారం, జనవరి 11, 2026

## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొననున్న మోడీ



02






## వైద్యులు సామాజిక బాధ్యత

# మరవ వద్దు

### సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి



ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ మిగతా 2లో..

## తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి

ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి

హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి

మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి

ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి



**న్యూఢిల్లీ, జనవరి10(ప్రజా ప్రతిభ):** తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయన రాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర–రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బడ్జెట్ మిగతా 2లో..

## గ్రీన్‌ల్యాండ్ స్వాధనం తప్పదు

మరోమారు ట్రంప్ హెచ్చరిక



**వాషింగ్టన్, జనవరి10(ప్రజా ప్రతిభ):** అక్కడి ప్రజలకు నచ్చినా నచ్చకపోయినా.. గ్రీన్‌లాండ్ ను ఎట్టిపరిస్థితుల్లో స్వాధీనం చేసుకుంటా మని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. అమెరికా ఏ మాత్రం వెనకడుగు వేసినా ఆ ప్రాంతాన్ని రష్యా లేదా చైనా స్వాధీనం మిగతా 2లో..



## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి

02

మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి

వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభంలో నెట్టిన కాంగ్రెస్

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయం

నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం



**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు మిగతా 2లో..



## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

రూ.3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమి స్వాధీనం

**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ నిర్వహించింది. రూ. 3వేల కోట్లకుపైగా విలువ చేసే ప్రభుత్వ భూమిని అక్రమార్కుల చెర నుంచి విడిపించింది. మక్తా మహబూబ్ పేటలోని సర్వే నెంబరు 44లో తప్పుడు పత్రాలతో 43 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. 159 సర్వే నెంబర్‌లోని భూమి పత్రాలతో సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎకరంన్నర వరకు ఇమ్రాన్ అనే వ్యక్తి కబ్జా చేయగా అతనిపై కేసు నమోదైంది. అలాగే మరో 5 ఎకరాలను కూడా ఆక్రమణల చెర నుంచి హైడ్రా మిగతా 2లో..

## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక

జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు

వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం



**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ మిగతా 2లో..

## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

హైదరాబాద్-విజయవాడ మధ్య వాహనాలు బారులు

ప్రత్యామ్నాయ రూట్లలో వెళ్లాలని పోలీసుల సూచన



**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్–విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా మిగతా 2లో..



## పంజాగుట్ట ఆలయంలో బండి పూజలు

మోడీ గోత్నామాలతో అర్చన

**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** పంజాగుట్టలో ఉన్న శ్రీదుర్గా భవాని ఆయలంలో కొలువైన దుర్గామల్లేశ్వర స్వామిని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శని వారం దర్శించుకున్నారు. ఈ సందర్భం గా ప్రధాని మోదీ గోత్రనామాలతో ఆయన అర్చన చేయించారు. ఆలయ కమిటీ కేంద్ర మంత్రిని శాలువాతో సన్మానించింది. ఆలయంలో కొలువైన దుర్గాభవాని అమ్మవారు, మేధా దక్షిణామూర్తి స్వామిని కూడా ఆయన దర్శించుకుని పూజలు చేశారు. కేంద్ర మంత్రిని పూలమాల, శాలువాతో ఆలయ కమిటీ సత్కరించింది. సుమారు 15 నిమిషాల పాటు శ్రీదుర్గాభవాని ఆలయంలో కేంద్ర మంత్రి గడిపారు. సోమనాథ్ ఆలయంపై దాడి జరిగి వెయ్యేళ్లు అయిన సందర్భంగా బీజేపీ పార్టీ సోమనాథ్ మిగతా 2లో..



## కరూర్ తొక్కిసలాట ఘటన

విజయ్ వాహనాన్ని సీజ్ చేసిన సీబీఐ

**న్యూఢిల్లీ, జనవరి10(ప్రజా ప్రతిభ):** తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట ఘటనకు బాధ్యులను గుర్తించేందుకు చేపట్టిన దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. నటుడు, రాజకీయనేత, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార వాహనాన్ని సీబీఐ సీజ్ చేసింది. ప్రచార వాహనం డ్రైవర్ సైతం సీబీఐ అధికారుల ముందు హాజరయ్యారు. గత ఏడాది సెప్టెంబర్ 27న వేలుసామిపురంలో జరిగిన టీవీకే ర్యాలీలో తొక్కిసలాట చోటు చేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోగా, 100 మందికి పైగా మిగతా 2లో..

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా

కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా

మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం



**హైదరాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మిగతా 2లో..

# తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి



(మొదటిపేజీ తరువాయి)
తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

## వైద్యులు సామాజిక బాధ్యత మరవ వద్దు

(మొదటిపేజీ తరువాయి)
రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

## పంజాగుట్ట ఆలయంలో బండి పూజలు

(మొదటిపేజీ తరువాయి)
స్వాభిమాన్ పర్వం నిర్వహిస్తోంది. వెయ్యేళ్ల ఆటుపోట్లు ఎదుర్కొన్నప్పటికీ ఆ ఆలయం ఇప్పటికీ సగర్వంగా, వైభవోపేతంగా నిలబడింది. అయితే ఆలయ పునర్ నిర్మాణం చేపట్టి 75 ఏళ్లు అవుతున్నది. 1951లో ఆ ఆలయాన్ని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సమక్షంలో భక్తుల కోసం తెరిచారు.

## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

(మొదటిపేజీ తరువాయి)
వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి' ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్ ప్లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్-నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్‌ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగులూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు.

## మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

(మొదటిపేజీ తరువాయి)
నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు.

### రెండు సంవత్సరాలుగా పట్టణాలను

## సంక్షోభంలో నెట్టిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)
పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరపున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.

## మహిళా అధికారిపై తప్పుడు వార్తలు

(మొదటిపేజీ తరువాయి)
మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు.

## సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

### 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ

**అహ్మదాబాద్, జనవరి10(ప్రజా ప్రతిభ):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్ఛరణ కార్యక్రమంలో పాల్గొనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

## గ్రీన్‌ల్యాండ్ స్వాధనం తప్పదు

(మొదటిపేజీ తరువాయి)
చేసుకుంటాయని ఆరోపించారు. రష్యా, చైనా అమెరికాకు పొరుగుదేశాల్లాగా ఉండటం తనకేమాత్రం ఇష్టం లేదని ట్రంప్ వ్యాఖ్యానించారు.

చర్చల ద్వారా గ్రీన్‌లాండ్‌ను పొందాలని అనుకున్నాం. కానీ అది సాధ్యం కాలేదు. కాబట్టే కఠిన మార్గాలను అనుసరించాల్సి వస్తోంది. గ్రీన్‌లాండ్ చుట్టూ ఉన్న జలాల్లో ఇప్పటికే చైనా, రష్యా తమ నౌకలను మోహరించి ఉన్నాయి. అమెరికా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోకపోతే ఆ పనిని చైనా, రష్యాలు చేస్తాయి. అందువల్లే గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడానికి కఠిన మార్గాలను ఎంచుకోవడానికైనా మేం సిద్ధంగా ఉన్నాం. అమెరికాకు గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా, రక్షణపరంగా కీలకమైంది. ఆర్కిటిక్ ప్రాంతంలో ప్రత్యర్థులను ఎదుర్కోవడానికి దానిపై నియంత్రణ అవసరం. దీనిపై మరింత లోతుగా చర్చలు జరపడానికి గ్రీన్‌లాండ్, డెన్మార్క్ నేతలతో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో భేటి అవుతారు' అని ట్రంప్ వైట్‌హౌస్‌లో మీడియా ముందు వ్యాఖ్యానించారు.

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

### చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి

### మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి

### వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్

**న్యూఢిల్లీ, జనవరి10(ప్రజా ప్రతిభ):** మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన్న ÷ర్ ఇవాల్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన

(మొదటిపేజీ తరువాయి)
గాయపడ్డారు. ఈ ఘటనపై ఇప్పటికే టీవీకే ఆఫీస్ బేరర్లను న్యూఢిల్లీలోని సీబీఐ హెడ్‌కార్వర్టర్‌లో అధికారులు ప్రశ్నించారు. జనవరి 12న తమ ముందు హాజరుకావాలని విజయ్‌కు సైతం సమన్లు పంపారు. కాగా, కరూర్ తొక్కిసలాట మృతుల కుటుంబాలను విజయ్ అక్టోబర్ 27న మహాబలిపురంలోని ఒక రిసార్ట్‌లో కలుసుకున్నారు. కరూర్ కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల చొప్పున సాయం అందిస్తామని, గాయపడిన వారికి రూ.2 లక్షలు సాయం చేస్తామని టీవీకే పలుమార్లు ప్రకటించింది. చెప్పిన విధంగానే 39 కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున మొత్తం 7.8 కోట్లు పంపించినట్టు టీవీకే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. రోవైపు, తొక్కిసలాట ఘటన అనంతరం సెప్టెంబర్ 28న శాంతిభద్రతల విభాగం ఏడీజీపీ డేవిడ్సన్ మాట్లాడుతూ, సమాచారం అందిన వెంటనే సుమారు 10 అంబులెన్స్‌లను అమరావతి ఆసుపత్రి నుంచి వెంటనే రంగంలోకి దింపామన్నారు. ర్యాలీకి 10,000 మంది వస్తారని అంచనా వేసినప్పటికీ సుమారు మూడు రెట్లుగా 27,000 మంది వచ్చారని, ఏడు గంటలు ఆలస్యంగా సభావేదిక వద్దకు విజయ్ రావడం వల్లే జనం చూసేందుకు ఎగబడి తొక్కిసలాట జరిగిందని పోలీసులు ఆరోపించారు.

## మియాపూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

(మొదటిపేజీ తరువాయి)
విడిపించింది. మియాపూర్ – బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా చెరువు కట్టపై 200 మీటర్ల మేర మట్టి పోసి ఏర్పాటు చేసిన 18 షెట్టర్లను కూడా హైడ్రా తొలగించింది. ప్రభుత్వ భూమిని కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదుపై స్పందించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. సర్వే నెం.44లోని ప్రభుత్వ భూమిపై విచారణ జరిపించారు. అందులోని అక్రమ రిజిస్ట్రేషన్లపై ఆరా తీశారు. కబ్జాదారుల కన్ను ప్రభుత్వ భూమిపై పడిందని నిర్ధారించిన హైడ్రా అధికారులు.. సమగ్ర విచారణ జరిపి మక్తా మహబూబ్ పేటలోని ఆ భూమిని స్వాధీనం చేసుకొని చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసి బోర్డులు పెట్టారు.

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
ప్రతి అక్షరం ప్రజా పక్షం తెలుగు దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
ఆదివారం
11 జనవరి 2026

# తెలంగాణలో గోంగూర కరువు

## గ్రామీణ ప్రాంత ప్రజల ఆహారం గోంగూర మచ్చుకైనా లేదు గోంగూర

**మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు మాంసాహారం కంటే అతి ప్రియమైన గోంగూర (పుంటి) కూర కరువైంది. విరివిగా ఎక్కడ చూసినా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని నాగర్ కర్నూల్, వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి, నియోజకవర్గాల్లో గోంగూర అంటే ఆ ప్రాంత ప్రజలకు ఎంతో రుచికరమైన ఆకుకూరలలో అతి ముఖ్యమైన ఆకుకూరగా గోంగూర ను ఈ ప్రాంత ప్రజలు ప్రీతి పదార్థంగా స్వీకరిస్తూ తమ తమ ఆరోగ్యాలను అనేక పోషక విలువలు కలిగిన గోంగూర లో లభించే ముఖ్యంగా విటమిన్ డి, తో పాటు ఐరన్, మెగ్నీషియం, క్యాల్షియం పుష్కలంగా లభించే గోంగూర ఈ ప్రాంత ప్రజలకు కంటికి కూడా కనిపించడం లేదు మారుతున్న కాలానికి అనుగుణంగా మార్కెట్లో వివిధ రకాల ఆకుకూరలు, కూరగాయలు, లభిస్తున్నప్పటికీ గోంగూర ఉన్న ప్రత్యేకత అంతా కాదు. ఎలాంటి క్రిమిసంహారక మందులు లేకుండా ఈ ప్రాంతంలో ఈ ఆకుకూర పుష్కలంగా లభిస్తున్న రోజులు కనుమరుగైపోయాయి. గ్రామీణ ప్రాంతాల ప్రజలు చికెన్ ,మటన్, ఇతర మాంసాహారానికి దూరంగా ఉంటూ కష్టం చేస్తే తప్ప ఫలితం దక్కదని తెలిసినా కూడా రేకార్డు తే గాని బొక్కాడని పరిస్థితుల్లో కాయ కష్టం చేసుకుంటూ తినడానికి తిండి లేక పెరుగుతున్న ధరలకు తట్టుకోలేక నిత్యవసర సరుకులు కొనుగోలు చేయలేక నూనెలు ఇతర వంట సామాగ్రి, ఆకుకూరలు కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ గోంగూర ఒక వరం లాంటిది అలాంటి గోంగూర పేద ప్రజలకు అందని ద్రాక్షగా తయారైంది. ప్రతి గ్రామంలో ప్రతి వారాంతపు సంతల్లో విరివిగా పుష్కలంగా లభించే గోంగూర ప్రస్తుతం మార్కెట్ లో ప్రజలకు కంటికి కనిపించకుండా పోయింది. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలు ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ధనవంతులు శ్రీమంతులు, డబ్బు కలిగిన అనేకమంది మాంసపు ప్రియులుగా రికార్డు స్థాయిలో తెలంగాణలో ఉన్నప్పటికీ శాకాహారంలో పేద ప్రజలు అట్టడుగున నలిగిపోతున్నారు. చివరకు



శాఖాహార ప్రియులలో ఆకుకూరలు కూరగాయల ధరలు ఇతర నిత్యవసర ధరలు పెరిగిన కూడా చివరకు పేద ప్రజల కడుపు నింపే గోంగూర మార్కెట్లో అడ్రస్ లేదు. దీనికి ప్రధాన కారణం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెట్టుబడును పెట్టలేక రైతులు పంట పండించలేక గోంగూర పంటకు దూరమవుతున్నట్లు తెలుస్తుంది. అందువల్లనే గోంగూర ధర తగ్గిపోయి రోజురోజుకు సమాజంలో ఎక్కడ చూసినా దయాబెటిస్ షుగర్ వ్యాధిగ్రస్తులు సంఖ్య మితిమీరి పోవడంతో మెంతికూర కు డిమాండ్ భారీగా పెరిగింది. దీనితోపాటు పాలకూర తోటకూర, ఇతర ఆకుకూరలు ధరలు అమాంతం పెరిగిపోతున్నాయి. ఆకుకూరలతో పాటు కూరగాయల ధరలు కూడా మార్కెట్లో చుక్కలు చూపిస్తున్నాయి. టమాట, పచ్చిమిర్చి, కాకరకాయ, బెండకాయ, బంగాళదుంప, ధరలు పెరిగిపోతూ నేటి సమాజంలో కూరగాయలు ఆకుకూరల ధరలు తట్టుకోలేక పేద ప్రజలు తల్లడిల్లుతున్నారు. పేద ప్రజలకు దిక్కులేని ఒకటే ఒక ఆకుకూర అదే గోంగూర (పుంటి) కూర కూడా దూరమై దుర్భర జీవితంలో ప్రజలు తల్లడిల్లి పోతున్నారు. పేద ప్రజల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం ఆహార భద్రత పథకం సక్రమంగా అమలు చేయకపోవడం వలన పేద ప్రజలకు తిండిగింజలు ఆహార ధాన్యాలు అందకుండా పోతున్నాయని చివరకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా నిత్యవసర సరుకులు కూరగాయలు ఆకుకూరలు, ఇతర కిరణం సరుకులు ధరలు ఆకాశాన్ని చుక్కలు చూపిస్తున్నాయని ప్రజలు తీవ్ర ఆవేదన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన దేశంలో రాష్ట్రంలో ప్రజల దుర్భరస్థితిలో జీవన విధానంలో మార్పు రావడంలేదని విమర్శలు వస్తున్నాయి. ఎక్కడ చూసినా నిలువు దోపిడీ దారి దోపిడీ తూకాలలో మోసాలు ధరల మీద ధరలు పెంచడం పేద ప్రజల నడ్డి విరుస్తున్నారని తీవ్రస్థాయిలో ప్రజలు విమర్శిస్తున్న కూడా ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలను ఓట్లతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శలు వస్తున్నాయి. ఎప్పుడు వస్తుంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బుద్ధి అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల్లో చైతన్యం రావాలని ముఖ్యంగా నిరుద్యోగ యువతీ యువకులతో పాటు రైతులు మహిళలు కార్మికులు కర్షకులు ప్రభుత్వాలపై పోరాటం చేస్తే తప్ప ఈ రాష్ట్రంలో దేశంలో పేదరికం పూర్తిస్థాయిలో నిర్మూలించడం సాధ్యం కాదని కొంతమంది అంటున్నారు.

# శ్రీ వేదాద్రి లక్ష్మ నరసింహ స్వామి దేవాలయానికి 500 కుర్చీలు అందజేత

### కీర్తిశేషులు శివ బుచ్చమ్మ శివ చిన్నయ్య జ్ఞాపకార్ధంగా వారి వెల్జాన్ ఉప సర్పంచ్ కోడలు కొడుకు శివ విజయలక్ష్మ శివ విజయ్ కుమార్



**తలకొండపల్లి జనవరి 10 ప్రజాప్రతిభ**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు శివ బుచ్చమ్మ చెన్నయ్య వారి కుమారుడు కోడలు వెల్జాల్ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మ విజయ్ కుమార్ వేదాద్రి శ్రీ లక్ష్మనరసింహస్వామి దేవాలయానికి తాను ఇచ్చిన మాట ప్రకారం తన వంతు దైవభక్తితో ఆలయ అభివృద్ధి కోసం భక్తుల సకల సౌకర్యాలు కలగజేయాలని 500 కుర్చీలు వారి తల్లితండ్రుల జ్ఞాపకంగా ఆలయ ప్రధాన ధర్మకర్త గూడ శ్రీనివాస్ మూర్తి శర్మ కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచి వానరాశి రాములమ్మ రామలింగం.. ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మ విజయ్ కుమార్.. మాజీ ఎంపీపీ సి ల్ శ్రీనివాస్ యాదవ్ .ఏఎంసీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి.. మోహన్ లాల్.. వాన రాశి వెంకటేష్.. పెంటయ్య గౌడ్.. బుచ్చయ్య గోపాలకృష్ణ శివ సాయి పవన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారుధ

# ముగ్గులు సంస్కృతికి ప్రతిబింభాలు






**దేవరకద్ర ప్రతినిధి జనవరి 10 (ప్రజా ప్రతిభ )**

ముగ్గులు సంస్కృతికి ప్రతిబింబాలని పాఠశాల ప్రిన్సిపాల్ వర్కటి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పాఠశాలలో స్వామి వివేకానంద జయంతి మరియు మకర సంక్రాంతిని పురస్కరించుకొని మండలం లోని డోకూర్ గ్రామా సమీపంలోని తపోవన్ పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో మొత్తం 42 జట్లకు గాను ఉన్నత పాఠశాల విభాగంలో మొదటి బహుమతి దీక్షత ఢ టీమ్ కు, రెండవ బహుమతి సాయి వర్ష ఢ టీమ్ కు, మూడవ బహుమతి జ్యోష్న ఢ టీమ్ కు వచ్చాయి. మాధ్యమిక పాఠశాల విభాగంలో మొదటి బహుమతి నేహ ఢ టీమ్ కు, రెండవ బహుమతి కీర్తి ఢ టీమ్ కు, మూడవ బహుమతి మేఘ వర్ష ఢ టీమ్ కు వచ్చాయి. ప్రాథమిక పాఠశాల విభాగంలో ప్రణీత ఢ టీమ్ కు, రెండవ బహుమతి అక్షర ఢ టీమ్ కు, మూడవ బహుమతి రిషిత ఢ టీమ్ కు వచ్చాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య, నర్సింహులు, రవి, శ్రీనివాసులు, ఇక్బాల్ పాష, తిరుపతయ్య, కురుమూర్తి, నాగరాజు, అనురాధ, ఉమ, సబీహా, పావని, అనిత, భవాని, స్వప్న, శిరీష, కరిష్మా, మౌనిక, లత, గౌతమి, భార్గవి పాల్గొన్నారు.

# మీ భద్రత మీ చేతుల్లో....
# సంక్రాంతి సెలవులలో దొంగల పట్ల జాగ్రత్త

## జాగ్రత్తలు పాటించండి
## పోలీసులకు సమాచారం ఇవ్వండి
## వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి సూచన

**మహబూబునగర్ ప్రతినిధి/రవిశంకర్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

సంక్రాంతి పండుగకు ఇతర గ్రామాలకు పట్టణాలకు వెళ్లే ముందు అప్రమత్తంగా తమ తమ ఇల్లు, ఆస్తులు, విలువైన వస్తువులు జాగ్రత్తగా ఉండే విధంగా ప్రజలు అప్రమత్తంగా మెలగాలని వనపర్తి జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రభుత్వం ఈ నెల 10 నుంచి 16 వరకు సెలవులు ఇచ్చిన నేపథ్యంలో విద్యార్థులు తల్లిదండ్రులు తమ తమ బంధువుల గ్రామాలకు వెళ్లడం సర్వసాధారణం అయినప్పటికీ కొంతమంది దొంగలు దోపిడీ ముఠాలు చెడ్డి గ్యాంగ్ లాంటి కరుడుగట్టిన దొంగలు సీజన్ లో దొంగతనాలకు పాల్పడడానికి కుట్రలు చేస్తారని అందులో భాగంగా పోలీసులు ప్రజలకు భరోసా కల్పిస్తూ బాధ్యతగా సంక్రాంతి సెలవులలో ఎక్కడ కూడా ఇలాంటి దోపిడీలు దొంగతనాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటూ 24 గంటలు పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ఆమె పేర్కొన్నారు, కానీ ప్రజలు కూడా పోలీసులకు సహకరించాలని తమ తమ ఇల్లు తమ తమ విలువైన వస్తువులు ఇంట్లో పెట్టకుండా ఇంటి పక్కన వ్యక్తులకు చెప్పకుండా పోలీసులకు సమాచారం ఇవ్వకుండా గ్రామాలనుంచి పట్టణాలకు పట్టణాలను గ్రామాలకు వెళ్లే ముందు తగిన సూచనలు సలహాలు పాటించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అంతేకాక దొంగలకు ఈ సెలవులు ఎంతో అవకాశం కల్పిస్తున్నాయని అందువల్లనే దొంగలు ఇలాంటి సందర్భంలో బయటికి వస్తారని ఆమె తెలిపారు. గ్రామాలలో పట్టణాలలో గుర్తుతెలియని వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కొత్త వ్యక్తుల పైన కదలికల పైన ప్రజల సహకారంతో పోలీసులు వెంటనే దొంగలను పట్టుకుంటారని తెలిపారు. పగటి వేళ లో రాత్రి వేళలో పోలీసులు ప్రజలకు భయభ్రాంతులకు గురికాకుండా భరోసా కల్పిస్తూ పెట్రోలింగ్ నిర్వహిస్తున్నారని తెలిపారు. వివిధ కాలనీలలో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసుకొని ఆ కాలనీవాసులు సెక్యూరిటీ గార్డ్ తో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. పోలీసులు చేస్తున్న పెట్రోలియంకు గస్తికి ప్రజలు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. తమ తమ సొంత ఇళ్లకు గ్రిల్స్ ఏర్పాటు చేయడం ద్వంద భద్రత ఇస్తుందని అన్నారు. అంతేకాక పాత తాళాలు బలహీన గ్రిల్స్ ఉన్న ఇండ్లు దొంగలు లక్ష్యంగా చేసుకుంటారని అది గుర్తుపెట్టుకుని తమ తమ ఇళ్లకు సెంట్రల్ లాకింగ్ ఐ






సెక్యూరిటీలకు వాడాలని విజ్ఞప్తి చేశారు. అనుమానం వస్తే 100 ఫోన్ చేయాలని ఆమె ప్రజలకు సూచించారు. అంతేకాక ప్రయాణం చేసే ముందు ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఇతర ప్రాంతాలలో తమ తమ బ్యాగులు విలువైన వస్తువులు జాగ్రత్తగా చూసుకోవాలని ఆర్టీసీ బస్టాండ్ లో కూడా రైల్వేస్టేషన్లో కూడా పూర్తిస్థాయిలో భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అంతేకాక తమ తమ ఇల్లు వదిలిపెట్టి ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రజలు ఇంటిముందు ఇంట్లో 24 గంటలు లైట్లు వెలిగే విధంగా చూసుకోవాలని కూడా విజ్ఞప్తి చేశారు. దూర ప్రాంతం వెళ్లే ప్రజలు తమ ఇంటి చిరునామా ఫోన్ నెంబర్ తో సహా స్థానిక పోలీస్ స్టేషన్లో నమోదు చేసి వెళ్లిపోవాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పండుగల సమయంలో చోరీలు ఆస్తి నేరాలు నియంత్రణకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక చర్యలు చేపడుతూ రాత్రి వేళలో పూర్తిస్థాయిలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్నామని ప్రజలు అప్రమత్తంగా అత్యంత కీలకంగా పోలీసులకు సహకరించాలని ప్రజల సహకారంతో ఏదైనా సాధిస్తామని ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని కూడా పేర్కొన్నారు. స్వార్థం లేకుండా ప్రతి ఒక్కరు తమకు సంబంధం లేకపోయినా పోలీసులకు ఇతరుల గురించి ఇతర నేరాల గురించి దొంగల కదలికల పైన పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ సునీత రెడ్డి వెల్లడించారు. వనపర్తి జిల్లాలో అత్యవసర సమయంలో ఎక్కడ ఎలాంటి అనుమానం వచ్చిన 630 39 23 200 ను సంప్రదించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శ్రీ వాణి హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### విద్యార్థుల చుక్కల ముగ్గులు ఐక్యతకు, భోగి మంటలు







**మక్తల్ ప్రతినిధి జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో స్థానిక శ్రీవాణి హైస్కూల్లో శనివారం రోజు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. భోగి మంటలతో భోగి పళ్ళతో గాలిపటాల విన్యాసాలతో విద్యార్థుల నృత్య ప్రదర్శనతో పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీ నిర్వహించడం భోగి మంటలు ఏర్పాటు చేయడం ప్రతి విద్యార్థికి కూడా మంచి సందేశాత్మకమైన ముగ్గులను రంగులతో అందంగా వేయడం ఉపాధ్యాయులందరికీ ఆకర్షించిందని తెలియజేశారు అందరికీ ముందుగా సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు నిర్వహించిన రంగుల పోటీలో మంచి ప్రతిభను కనపరిచిన విద్యార్థులకు పాఠశాల అడ్వైజర్ టిజే విశ్వేశ్వర్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్వైజర్ టిజే విశ్వేశ్వర్, పాఠశాల ప్రిన్సిపల్ లతా, గంగాధర్, అభిలాష, ఉపాధ్యాయులు శాంత చైతన్య, నాగలక్ష్మ, నసీమా, రాధమణి, తెలుగు తిరుమలేష్, వెంకటేష్ గౌడ్, శుభాశీష్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు

**దేవరకద్ర ప్రతినిధి, జనవరి 10(ప్రజా ప్రతిభ)**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాఠశాలల్లో విద్యార్థులచే ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ గౌడ్ తెలిపారు. శనివారం దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలోని పొలైట్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినీలు చూడ చక్కని ముగ్గులను పాఠశాల ఆవరణలో వేయడం జరిగింది. ఈ సందర్భంగా సంక్రాంతి యొక్క విశిష్టతను తెలియజేస్తూ హరిదాసు వేషధారణలో విద్యార్థులు పాల్గొనడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కౌకుంట్ల గ్రామ సర్పంచ్ నరేష్ గారు మరియు పాలకమండలి సభ్యులు హాజరై పాఠశాల యొక్క నూతన క్యాలెండర్ను ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా పాఠశాల యాజమాన్యం నూతన పాలకమండలిని సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డు సభ్యులతో పాటు వైస్ ప్రిన్సిపాల్ కథలయ్యగారు పాఠశాల ఉపాధ్యాయులు మానస శ్రీనివాస్, ఆలియా, మౌనిక ,జ్యోతి, శ్రీనివాసులు, అంజన్ రెడ్డి, ప్రేమ్ లాల్ రాణా పాల్గొని విజయవంతం చేయడం జరిగింది



# సంవత్సరాలు మారిన క్యాలెండర్లు తిప్పిన ...!!

## తెలంగాణలో దిక్కులేని జాబ్ క్యాలెండర్

## ఎవరి పాపం ఎవరి పాలైంది తెలంగాణ

## రాష్ట్రంలో నిరుద్యోగ గళం

## ఉద్యమాలకు సిద్ధమైన నిరుద్యోగ యువతీ యువకులు

## తెలంగాణ ఉద్యమ తరహాలో ఉద్యమాలకు శ్రీకారం

**మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉద్యోగాలలో విద్య పరంగా రాజకీయ రంగాలలో సాగునీటి రంగాలలో నీళ్లు నిధులు నియామకాలు అన్ని రంగాలలో వెనుకబడ్డ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవతరణ కోసం ఉద్యమం చేపట్టిన ఆనాటి ఉద్యమ వీరులు ఉద్యమ నాయకత్వం వహించిన అప్పటి మాజీ ముఖ్యమంత్రి ప్రస్తుత భారత రాష్ట్ర సమితి అధినేత కే చంద్రశేఖర రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం దాదాపు 1200 మంది నిరుద్యోగులు ప్రాణాలు బలిదానం చేసిన నేపథ్యంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర అవశ్యకత నిరుద్యోగుల ఆవేశాన్ని గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సంగతి అందరికీ తెలిసినప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాలు విడదీస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో రాష్ట్రంలో అధికారాన్ని కోల్పోయిన కూడా నష్టం జరిగిన కూడా ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీ దక్కింది. కానీ 2014 సంవత్సరంలో ప్రత్యేక రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రాన్ని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టకుండా తెలంగాణ ఉద్యమం కోసం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన తెలంగాణ రాష్ట్ర సమితి టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి 2014 ఎన్నికల్లో ఆ తర్వాత 2019 ఎన్నికల్లో రెండుసార్లు ఈ రాష్ట్ర ప్రజలు తెలంగాణ రాష్ట్రాన్ని దేశ చిత్రపటంలో ధనిక రాష్ట్రంగా మిగులు రాష్ట్రంగా దేశ చరిత్రలో ఇతర రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రాన్ని అమెరికా తరహాలో అభివృద్ధి చేస్తానని చెప్పిన అప్పటి ముఖ్య మంత్రి కే చంద్రశేఖర రావు పది సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ నేటికీ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగాలు లేక బిచ్చగాళ్ళ జీవితం గడుపుతున్నారు. మన రాష్ట్రము వస్తే మనకు ఉద్యోగాలు వస్తాయి నీళ్లు నిధులు నియామకాలు వస్తాయని నమ్మబలికి నట్టేట ముంచిన అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపం వల్ల మీ రాష్ట్రంలో ఉద్యోగాలు లేక లక్షలాది మంది నిరుద్యోగ యువతీ యువకులు వయోపరిమితి ఎక్స్ పైడ్ డేట్ అయిపోతున్నా కూడా ఉద్యోగాలు లేక దిక్కు లేక దిగులు చెందుతున్నారు. గత ప్రభుత్వం రకరకాల మోసాల పేరుతో 10 సంవత్సరాలు కాలం గడిపిన నేపథ్యంలో ఆగ్రహానికి గురైన నిరుద్యోగ యువతీ యువకులతోపాటు రైతులు మహిళలు పెద్ద ఎత్తున 2023 సంవత్సరంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి మూడోసారి జరిగిన ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని గద్దెకు ఎక్కించి తెలంగాణ రాష్ట్రానికి పాలమూరు ముద్దుబిడ్డ నల్లమల్ల టైగర్ ఏనుముల రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ఈ రాష్ట్రంలో 2023 సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అవలంబించిన ప్రజా వ్యతిరేక విధానాలు రైతు వ్యతిరేక విధానాలను ఆ ప్రభుత్వం పై వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో బలంగా వినిపిస్తూ తాము తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంవత్సరంలోపు జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తూ రెండు లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చినా ఇప్పటికీ 2023 సంవత్సరం జాబ్ క్యాలెండర్ దిక్కులేదు ఆ తర్వాత 2024 సంవత్సరం వచ్చినా కూడా జాబ్ క్యాలెండర్ అడ్రస్ లేదు కానీ నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించారు. 2024లో కూడా ఉద్యోగుల భర్తీ శూన్యం. ఆ తర్వాత కూడా 2025 సంవత్సరం వచ్చినా కూడా జాబ్ క్యాలెండర్ అడ్రస్సు లేదు ఉద్యోగాల నోటిఫికేషన్ దిక్కులేదు తిరిగి 2025 జాబ్ క్యాలెండర్ స్థానంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆవిష్కరించారు. అప్పటికి కూడా ఉద్యోగాల భక్తి లేదు అయినా 2026 సంవత్సరం వచ్చినా కూడా జాబ్ క్యాలెండర్ ఈ రాష్ట్రంలో ప్రకటించలేదు తిరిగి 2026 సంవత్సరంలో కూడా నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించుకొని ఆనందోత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలోఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ క్యాలెండర్ పై ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ నిరుద్యోగ యువతీ యువకులను రెచ్చగొట్టి రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం ఉద్యోగుల భర్తీ విషయం రెండు లక్షల ఉద్యోగాల హామీ జాబ్ క్యాలెండర్ తో పాటు ఇచ్చిన ఆరు ఉచిత గ్యారెంటీ పథకాలు ఇతర హామీలు వంటి అంశాలపై ప్రజల్లోకి బలంగా వెళ్లడానికి ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ ప్రయత్నాలు కొనసాగిస్తున్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కాలం గడిచినా కూడా ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడానికి ప్రధాన కారణం గతంలో ఈ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలన ఇచ్చిన అప్పటి టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు ఈ రాష్ట్రం పైన 8 లక్షల కోట్ల రూపాయల అప్పు చేశాడని అప్పు తీర్చలేక అవస్థలు పడుతున్నట్లు అయినా కూడా రాష్ట్రాన్ని గట్టెక్కిస్తున్నట్లు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగంగా ప్రజలకు లెక్కలతో సహా బయటపెట్టారు. ప్రతినెల ఈ రాష్ట్రానికి 16,500 కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని అందులో జీతభత్యాలు 6000 కోట్ల రూపాయలు ఖర్చు చేయగా మిగతా 6,500 కోట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ఎనిమిది లక్షల కోట్ల రూపాయల అప్పుకు వడ్డీ చెల్లిస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్ర ప్రజలకు బహిరంగంగా లెక్కలు చూపించారు. మిగిలిన 4000 కోట్ల రూపాయలతో ఈ రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలి ఒకసారి ఈ రాష్ట్ర ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కానీ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య ప్రధాన సమస్యగా ప్రభుత్వాలకు ఎదురైంది.ఏ ప్రభుత్వం వచ్చినా ఏముంది శూన్యం దోచుకో దాచుకో దిగమింగడం లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకోవడం తప్ప ఈ రాష్ట్రంలో ప్రధాన సమస్యలు నిరుద్యోగ సమస్యతో పాటు ఉద్యోగాల సమస్య రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు రైతు సమస్యలు. ఇతర అనేక సమస్యలు వెంటాడుతున్నాయి. అయినా ఉన్నత చదువులు చదువుకున్న నిరుద్యోగ యువత యువకులు 50 నుంచి 60 సంవత్సరాలు వయసు దాటినా కూడా ఇప్పటికీ ఉద్యోగాలు రాక ఆందోళన చెందుతున్నారు. అందుకే ఈ రాష్ట్రంలో నిరుద్యోగ యువత యువకులు రోడ్లపైకి ఉద్యమాలు చేయడానికి సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఈ పాపం ఎవరిది గత పాలకులు ఎందుకు ఉద్యోగాలు భర్తీ చేయలేదని తెలంగాణ రాష్ట్రం వస్తే మన ఉద్యోగాలు నిధులు నియామకాలు నీళ్లు ఎక్కడ ఉన్నాయని ప్రశ్నలు వస్తున్నాయి. ఏది ఏమైనప్పటికీ తెలంగాణ రాష్ట్ర ఆర్థిక చిన్న భిన్నంగా ఉందని చెప్పక తప్పదం లేదు. ఇప్పటికే రాష్ట్రంలో విలువైన కోట్ల రూపాయల ప్రభుత్వ భూములు అమ్ముకున్న కూడా అప్పులు తీరడం లేదు మరోపక్క రిజర్వ్ బ్యాంకు ప్రపంచ బ్యాంకులతో లక్షల కోట్ల రూపాయల అప్పు ఈ ప్రభుత్వం తీసుకున్న కూడా సమస్యలు తీయడం లేదు ఎప్పుడు ఈ రాష్ట్రంలో ఉద్యోగాలు భర్తీ చేస్తారో ఏ ప్రభుత్వం చేస్తుందో ఎవ్వరు చెప్పలేకపోతున్నారు. వెంటనే మూడు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తే తప్ప ఈ రాష్ట్రంలో ప్రధాన సమస్యగా నిరుద్యోగ యువతీ యువకుల వల్ల ప్రభుత్వాలు కుప్పకూలి పోయే ప్రమాదం లేకపోలేదని చెప్పవచ్చు.




# బూత్ నిర్మాణ అభియాన్ జిల్లా కార్యశాల



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 10, ( ప్రజా ప్రతిభ ) ;**

నాగర్ కర్నూల్ జిల్లా బూత్ నిర్మాణ అభియాన్ కార్యక్రమం అచ్చంపేట పట్టణంలోని లోటస్ ఫంక్షనల్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం అధ్యక్షత వహించిన నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు నిర్వహించారు ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి రాజు మాట్లాడుతూ రాబోయే అచ్చంపేట మరియు నాగర్ కర్నూలు జిల్లా పరిధిలో ఉన్న అన్ని మున్సిపాలిటీ లో ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించి విజయ డంక మోగిస్తోంది" జిల్లా ఇంచార్జ్ రాజు తెలిపారు . బూత్ కమిటీలను పటిష్టంగా నిర్మించి నట్లయితే బిజెపి పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అందుకే బూత్ కమిటీల నిర్మాణ్అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో పాల్గొన్న అచ్చంపేట మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు రాష్ట్ర అధికార ప్రతినిధి దిలీప్ చారి , సోలంకి శ్రీనివాస్ , జిల్లా కార్యదర్శి చంద్రకళ మరియు వరికుప్పలఆంజనేయులు నాగర్ కర్నూల్ జిల్లా లోని మండల అధ్యక్షులు మరియు బూత్ అధ్యక్షులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సంక్రాంతి సెలవుల్లో దొంగతనాల నివారణకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్

**జయశంకర్ జిల్లా బ్యూరో జనవరి 10 ప్రజా ప్రతిభ న్యూస్:**



రానున్న సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో తమ స్వగ్రామాలకు, బంధువుల ఇళ్లకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో, ఖాళీగా ఉండే ఇళ్లలో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, కాలనీలు, ఒంటరిగా ఉన్న ఇళ్ల పరిసరాల్లో పోలీస్ గస్తీని మరింత పటిష్టం చేసినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ప్రత్యేక మొబైల్ పెట్రోలింగ్ నిర్వహిస్తూ, బీట్ పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసి, అనుమానాస్పద కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు బలమైన తాళాలు వేసుకోవాలని, విలువైన వస్తువులు, నగదు, బంగారం వంటి వాటిని ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి, గ్రామ పెద్దలకు సమాచారం ఇవ్వడంతో పాటు, అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్కు ముందుగానే తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు.సంక్రాంతి సెలవుల సమయంలో దొంగతనాలతో పాటు చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలు, ఇళ్లలోకి చొరబడి నేరాలకు పాల్పడే ప్రయత్నాలను అడ్డుకునేందుకు ముందస్తు చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. గతంలో నేరాలు నమోదైన ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రత్యేక నిఘా, మరియు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళల్లో సరైన వీధి లైటింగ్ ఉండేలా ప్రజలు చూసుకోవాలని, సీసీటీవీ కెమెరాలు ఉన్న వారు అవి సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించుకోవాలని సూచించారు. అపరిచిత వ్యక్తులు ఇళ్ల చుట్టూ తిరుగుతూ సమాచారం సేకరిస్తున్నట్లు అనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.అలాగే పండుగల సమయంలో రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడంతో పాటు వాహనాలకు తాళాలు సరిగా వేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.సంక్రాంతి పండుగ సమయంలో జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని, ఏవైనా అత్యవసర పరిస్థితులు లేదా అనుమానాస్పద ఘటనలు ఎదురైతే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని తెలిపారు.ప్రజల అప్రమత్తత, పోలీస్ శాఖ సహకారంతోనే జిల్లా వ్యాప్తంగా నేరరహిత వాతావరణంలో శాంతియుతంగా, సురక్షితంగా సంక్రాంతి పండుగలను జరుపుకోవచ్చని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ సూచించారు.

# ప్రజా ప్రతిభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ జిల్లా బ్యూరో జనవరి 10 ప్రజా ప్రతిభ న్యూస్: భూపాలపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా శనివారం ప్రజా ప్రతిభ ఆర్ సి రిపోర్టర్ ఇప్పకాయల సాగర్, జయశంకర్ జిల్లా బ్యూరో జోడు ప్రదీప్ ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ.. ప్రజా ప్రతిభ ప్రజా సమస్యలపై మరిన్ని వార్త కథనాలు రాసి ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండాలని సమాజానికి మేలు జరిగే విధంగా వార్తలను అందిస్తూ ముందుకు సాగాలని సూచన చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో ఆనందకరంగా ఉందని ప్రజా ప్రతిభ యాజమాన్యం సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు సంధ్యల వెంకన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయ పోరాటం సబ్ ఎడిటర్ పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్ మాచర్ల నరేష్ ములుగు సతీష్ సిటీ కేబుల్ గడ్డం రఘు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పిప్పాల రాజేందర్ ఒద్దుల అశోక్ రెడ్డి గూట్ల తిరుపతి ఎండి చోటమియా ముత్యాల రాజయ్య నగునూరి రజినీకాంత్,వెంకీ యాదవ్,తోట రంజిత్,చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వేదాద్రి లక్ష్మ నరసింహ స్వామికి మహాభిషేకం

## లక్షపుష్పార్చన మహా సుదర్శన హెూమం

**తలకొండపల్లి జనవరి 10 ప్రజా ప్రతిభ న్యూస్**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ వేదాద్రి లక్ష్మనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ విశ్వవసనామ సంవత్సర పుష్య షష్టి శనివారం రోజు ఆలయ వేద పండితులు గూడ యాదగిరి నరసింహ శర్మ ఆలయ ప్రధాన ధర్మకర్త గూడ శ్రీనివాస్ మూర్తి శర్మ వేద పండితులు మురళి శర్మ ఆధ్వర్యంలోశ్రీ వేదాద్రి గుట్టపై స్వయంభుగా వెలసిన శ్రీ లక్ష్మనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు జరుగుచున్నవి అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడు ఆది మధ్యనతరహితుడు ఆపద్బాంధవుడు స్వామి అని నోరార పిలిస్తే హామీ తేనై నిలిచి కష్టాలు క్షణలలో తీర్చి కలలో ఇలలో వెంట నడిచి మనల్ని కంటికి రెప్పలా కాపాడే కుల దైవం వెలిజాల గ్రామ సంరక్షకుడై వేద స్వరూపుడై స్వయం ప్రకంటిత ఆదేవ దేవుడు గణపతి పూజ స్వస్తి వాచనము ధ్వజారోహణము రుత్విగ్రహణము బూత్వి గర్వణము కంకణ ధారణ పంచగవ్య ప్రాసన మండపారాధనలు స్వామివారికి అభిషేకము లక్ష పుష్పార్చన అగ్ని ప్రతిష్ట గణపతి హెూమం ప్రదోష పూజ మంగళహారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాదాలు అన్నదాన వితరణ సంస్కృతిక కార్యక్రమాలు రెండవ రోజు గణపతి ప్రార్ధన గురు వందనం ప్రాత కాల మంటప పూజలు అభిషేకము పుష్పార్చన లో పాల్గొన్న మహిళలు నవగ్రహ మహా సుదర్శన హెూమము సాయంత్రం బండ్లు తిప్పుట లక్ష పుష్పార్చన ప్రదోష పూజ మంగళహారతి మంత్రపుష్పం రాజోపచార పూజ రుద్ర క్రమార్చన త్రివిధ అన్న ప్రసాదం వితరణ సాయంత్రం ఏడు గంటలకు వేద పండితులు శ్రీ కాకనూరు సూర్యనారాయణమూర్తి ప్రవచనములు తదుపరి భజన కార్యక్రమలు ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వెంకట్ రెడ్డి మాజీ ఎంపీపీ సి ల్ శ్రీనివాస్ యాదవ్ వెల్జాల్ గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ రామలింగం వెల్జాల్ ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మ మాజీ సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మాజీ ఎంపిటిసి అంబాజీ అశోక్ గుప్తా డాక్టర్ శివ నరసింహ శివ కృష్ణ గుప్త కల్వకొల్లు శ్రీనివాసులు రాధాకృష్ణ మల్లేష్ ఆంజనేయులు అనిల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు







## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్టేదీ....?



**బయ్యారం,ప్రజా ప్రతిభ,జనవరి 10.**

బయ్యారం మండలం జగ్గుతండా గ్రామపంచాయతీ పరిధిలోని బంజార తండా గ్రామాన్ని అనుకోని ఉన్న పాఖలేరు నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా సాగుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్రమ ఇసుక రవాణాపై అధికారులకు రైతులు సమాచారమిచ్చినా పట్టించుకోవడం లేదని,ఆధారాలతో స్వయంగా వాహనాల వీడియోలు,ఫోటోలు తీస్తున్న ఫలితం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చీకటి పడిందంటే పాఖలేరులో ట్రాక్టర్లతో ఇసుక మాఫియా హల్‌చల్ చేస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.రాత్రికి రాత్రే అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుక అక్రమ రవాణా చేస్తుండగా ఇసుక తరలిపోవడంతో వ్యవసాయ బోరుబావులు ఎండిపోయి నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.పూర్తి ఆధారాలతో వీడియోలు,చిత్రాలను చూయించినా ఇసుక దొంగలు ఇసుక రవాణా ఆపడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తక్షణమే అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు,రైతులు కోరుతున్నారు.

## ఎన్ఆర్ఐ దంపతుల దాతృత్వం



**బయ్యారం,ప్రజా ప్రతిభ,జనవరి 10.**

ఎన్ఆర్ఐ దంపతులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. బయ్యారం మండలం సత్యనారాయపురం గ్రామ వాస్తవ్యులుప్రస్తుతం అమెరికాలో ఉంటున్నా కోనేరు దైవాదీనం-వెంకటేశ్వరరావు దంపతులు కోదండరామాలయ కమిటీ కి లక్ష రూపాయలు అందజేశారు.రామాలయ అభివృద్ధి,దాని అనుబంధంగా ఉన్న ఫంక్షన్ హల్ అభివృద్ధికి తమ వంతు సహాయంగాఒక లక్ష రూపాయలు విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.దైవాదీనం-వెంకటేశ్వరరావులను కమిటీ తరపున శాలువాతో ఘనంగా సత్కరించి వారి కుటుంబ సభ్యులకు శ్రీ కోదండ సీతారామంచంద్ర స్వామి అనుగ్రహం,ఆశీస్సులు ఉండాలని దేవాలయ కమిటీ తరపున వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

### చైనా మాంజా అమ్మకాలపై
## అటవీ అధికారుల తనిఖీ



**బయ్యారం,ప్రజా ప్రతిభ,జనవరి 10.**

గాలిపటాలను ఎగురవేసేందుకు ఉపయోగించే చైనా మాంజా అమ్మకాలపై బయ్యారం అటవీ అధికారులు తనిఖీలు చేపట్టారు.పక్షి జాతులకు ప్రమాదాన్ని కలిగించే సింథటిక్, గాజుతో తయారు చేసిన పదునైన మాంజా ఉపయోగాన్ని,అమ్మకాలను ప్రభుత్వం నిషేధించిన నేపథ్యంలో బయ్యారం అటవీశాఖ దీనిపై ప్రత్యేక ధృష్టి సారించింది.బయ్యారం మండల కేంద్రంలో అటవీ అధికారులు గాలిపటాలు,మాంజాలు విక్రయించే దుకాణాలను తనిఖీలు చేస్తున్నారు. గాలిపటాలను ఎగురవేసేందుకు కాటన్ మాంజాలను మాత్రమే వినియోగించాలని,ఎంతో పదునుగా ఉండే సింథటిక్,గాజు మాంజా వాడకం వల్ల ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే పక్ష జాతికి ప్రాణాపాయం ఉంటుందని చెపుతూ అటవీ అధికారులు మాంజా వాడకాలపై అవగాహన కలిగిస్తున్నారు. ప్రమాదకరమైన మాంజా వాడకం వల్ల ఏ ప్రాణికైనా నష్టం జరుగుతుందని, అందువల్ల దానిని తయారు చేయడం, వాడడం, అమ్మడం చేయవద్దని కోరారు. హాని కలిగించే మాంజా వాడకం వల్ల ఎక్కడ పక్షలకు గాయాలైనా అందుకు కారణమైన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం ప్రకారం చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నిషేధిత మాంజాకు సంబంధించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రమేష్,ఎఫ్ బిఓ శంకర్,బేస్ క్యాంప్ సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

### మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ
# ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి

**- వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి..**

**- పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఎక్కడా లేదు..**

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**జయశంకర్ జిల్లా బ్యూరో జనవరి 10 ప్రజా ప్రతిభ న్యూస్:**



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించి, వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదల ఉపాధిని దెబ్బతీయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు. పేదల కడుపు నింపే లక్ష్యంతో అమల్లోకి తెచ్చిన ఇలాంటి పథకం ప్రపంచంలో ఏ దేశంలో లేదన్నారు. గాంధీ పేరును తొలగించి ఆయన ప్రతిష్ఠను తగ్గించేందుకు చేస్తున్న ప్రయత్నాలకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షాలు రాబోయే రోజుల్లో మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, లేని యెడల పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు.

**మున్సిపల్ ఎన్నికల్లో సత్తా చాటాలన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తాను చాటేలా, ప్రతీ ఒక్క కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ రెండేళ్ల కాలంలో భూపాలపల్లి మున్సిపాలిటీలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షమ పథకాలను ప్రతి ఇంటికీ చేరవేయాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే మన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. గత పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం, తాగునీరు, రహదారులు వంటి అంశాల్లో సాధించిన పురోగతిని ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ముందుకువెళ్లాలని సూచించారు. క్రమశిక్షణ, ఐక్యతతో ముందుకెళ్తే మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**డిసెంబర్ 10 ప్రజా ప్రతిభ వరంగల్ ప్రతినిధి మోమిన్**



వరంగల్ పట్టణంలోని పలువురు పేదలు ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యానికి వెచ్చించిన మొత్తానికి గౌరవ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండిఆర్థిక సహాయం కోరుతూ సమర్పించిన దరఖాస్తులను మాజీ మంత్రి ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య ముఖ్యమంత్రి కార్యాలయంనకు సిఫారసు చేసి పంపించి, అట్టి పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించారు. నేడు బస్వరాజు సారయ్య నివాసంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని చెక్కుల రూపంలో అందించడం జరిగింది. 23 మంది లబ్ధిదారులకు 18లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా బస్వరాజు సారయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని పేర్కొంటూ, పేదలకు ఆర్థిక సహాయం అందించుటకు మరియు వారి అభ్యున్నతికి పాటు పడడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలియజేశారు. సీఎం సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కోరువారు నేరుగా తనను గాని, తన కార్యాలయంలో ఉండే పీఏ ను గాని సంప్రదించి దరఖాస్తులను అందించవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేంద్ర కుమార్, బస్వరాజు శిరీష శ్రీమాన్, పీసీసీ సభ్యులు నల్లగొండ రమేష్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొరివి పరమేష్, యూత్ కాంగ్రెస్ తూర్పు అధ్యక్షులు ఎండి సలీం, కుసుమ వరుణ్,మాజీ కార్పొరేటర్లు తత్తరి లక్ష్మణ్,జన్ను రవి, దామెర సర్వేశం,బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గోరంట్ల రాజు సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి, కూర తోట సదానందం ఎల్ శ్రీనివాస్, డి ఎస్ మూర్తి, రాముల బాబు, ఏం బాడీ అమరేందర్, బైరబోయిన చంద్రమౌళి, బత్తిని లింగయ్య, జన్ను శ్యామ్, తోట బాలరాజు, మార్త ఆంజనేయులు, రామ యాదగిరి, రాచర్ల కుమార్, మనోహర్, వేణు, కొమ్మల సందీప్, బాబు, చిరంజీవి, నటరాజ్, అజ్మత్ హుస్సేన్, క్యాతం వేణు,నరిగే శ్రీను, గుండేటి సతీష్, ఎండి జాహీర్, బొప్పరాతి శివ, సేవాదళ్ రామ్ సింగ్, మోహన్, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రతిభ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ.**

**హుజురాబాద్ ఆర్.సి రిపోర్టర్ ఇప్పకాయల సాగర్, జయశంకర్ జిల్లా బ్యూరో జోడు ప్రదీప్ ల ఆధ్వర్యంలో.**

**బీసీ జేపీసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్,సంధ్యల వెంకన్న..**





**భూపాలపల్లి ప్రతినిధి, జనవరి 10, ప్రజా ప్రతిభ:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా శనివారం రోజు ప్రజా ప్రతిభ క్యాలెండర్ హుజురాబాద్ ఆర్.సి రిపోర్టర్ ఇప్పకాయల సాగర్, జయశంకర్ జిల్లా బ్యూరో జోడు ప్రదీప్ ల ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ..ప్రజా ప్రతిభ ప్రజా సమస్యలపై మరిన్ని వార్త కథనాలు రాసి ప్రభుత్వాలకు ప్రజలకు వారధిగా ఉండాలని సమాజానికి మేలు జరిగే విధంగా వార్తలను అందిస్తూ, ముందుకు సాగాలని సూచన చేశారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరగడం ఎంతో ఆనందకరంగా ఉందని ప్రజా ప్రతిభ యాజ మాన్యం సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో బీసీ జేపీసీ గౌరవ అధ్యక్షులు, బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి న్యాయ పోరాటం సబ్ ఎడిటర్ సంధ్యల వెంకన్న, పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, మాచర్ల నరేష్, ములుగు సతీష్, సిటీ కేబుల్ గడ్డం రఘు, బహుజన వాది తదితరులు పాల్గొన్నారు.

### మాల మహానాడు పోరాట
# సమితి రాష్ట్ర నాయకులుపై చెప్పులతో దాడి.?

**అవసరాల నిమిత్తం మహిళా సంఘం సిఏతో నా భార్యని సంఘంలో చేర్పించాలి అనగా.**

**పొనగంటి మధుకర్ పై చెప్పులతో దాడి చేసిన కాంగ్రెస్ వార్డ్ సభ్యులు గుర్రం బాబు.**

**దౌర్జన్యంగా దాడి చేస్తుంటే స్థానిక సర్పంచ్ గుళ్ల స్వప్న-తిరుపతి ప్రత్యేక్షంగా చూస్తూ.?**

**కుల ఘర్షణలు కులాల మధ్య చిచ్చు పెట్టిన సిఏ అనూష, వార్డ్ సభ్యులు గుర్రం బాబు, మహేష్.**

**కుల ఘర్షణలు పెట్టిన కాంగ్రెస్ వార్డ్ సభ్యుని మీద వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలి.?**

**రేగొండ ప్రతినిధి, జనవరి 10, ప్రజా ప్రతిభ:**





రేపాక గ్రామంలో శుక్రవారం రోజున స్థానిక మహిళా సంఘం (సిఏ) గుర్రం అనూష, స్థానిక గ్రామ కాంగ్రెస్ వార్డు సభ్యులు గుర్రం బాబు అతని కొడుకు మహేష్ ఇద్దరు కలిసి మాల పోరాట సమితి రాష్ట్ర నాయకులు పొనగంటిమధుకర్ పై చెప్పులతో దాడి..?అవసరాల నిమిత్తం మహిళా సంఘం సిఏతో నా భార్యని సంఘంలో చేర్పించాలని కోరగా, నా మీద దుర్భషాలాడి, నా మీద దుమ్ము పోసి, అతని అనుచరులతో చెప్పులతో కొట్టి, నోటికి వచ్చిన మాటలు మాట్లాడుకుంటూ దౌర్జన్యంగా దాడి చేస్తుంటే స్థానిక సర్పంచ్ గుళ్ల స్వప్న-తిరుపతి ప్రత్యేక్షంగా చూస్తూ ఉండి కూడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా ప్రేక్షక పాత్ర వహిస్తూ ఉన్నడు. వెంటనే సర్పంచ్ దగ్గరికి వెళితే జరిగిన విషయాన్నీ కనుకోకుండా వివాదం కొనసాగించేలా మాట్లాడిండు. కుల ఘర్షణలు మొదలు పెట్టిన కాంగ్రెస్ వార్డ్ సభ్యుని మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఇలాంటి కుల ఘర్షణలు కులాల మధ్య చిచ్చు పెట్టిన సిఏ అనూష, వార్డ్ సభ్యులు గుర్రం బాబు, మహేష్ ల మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.

https://prajapratibha.com
RNI: APTEL 2013/54721

## ప్రజలకు, ప్రభుత్వానికి
# వారధి 'ప్రజా ప్రతిభ'

### - క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న సెంట్రల్ సెన్సార్ బోర్డ్ మెంబర్ కన్నెదారి వరప్రసాద్

**బూర్గంపహాడ్, జనవరి10, ప్రజా ప్రతిభ:**

నిజాయితీ, నిష్పక్షపాతత, ధైర్యమే ఆయుధాలుగా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న 'ప్రజా ప్రతిభ' తెలుగు దినపత్రిక దమ్మున్న జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోందని సెంట్రల్ సెన్సార్ బోర్డు మెంబర్, ప్రముఖ వ్యాపారవేత్త కన్నదారి వరప్రసాద్ అన్నారు. శనివారం వారి కార్యాలయంలో 'ప్రజా ప్రతిభ' క్యాలెండర్ ను ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల జీవితాలకు సంబంధించిన సమస్యలు, క్రైమ్ ఘటనలు, పరిపాలనా వైఫల్యాలను భయపడకుండా ప్రజల ముందుకు తీసుకువచ్చే సాహసం ప్రజా ప్రతిభ పత్రికలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రశంసించారు. డిజిటల్ యుగంలో వార్త అనేది కేవలం సమాచారం మాత్రమే కాకుండా ప్రజలకు ఆయుధమని పేర్కొంటూ, ఆ ఆయుధాన్ని బాధ్యతతో వినియోగిస్తూ క్షణాల్లో నిజమైన వార్తను ప్రజలకు చేరవేయడంలో 'ప్రజా ప్రతిభ' నెంబర్ -1 గా నిలుస్తోందని అన్నారు. సోషల్ మీడియా, డిజిటల్ వేదికల ద్వారా ప్రజా సమస్యలను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో పత్రిక కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. తక్కువ సమయంలోనే పత్రికా రంగంలో 'ప్రజా ప్రతిభ' ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందని, ప్రజల విశ్వాసమే పత్రిక బలమని ఆయన పేర్కొన్నారు. ప్రజల పక్షన నిలబడి, ప్రజల గొంతుకగా మారడమే నిజమైన జర్నలిజమని, ఆ దిశగా 'ప్రజా ప్రతిభ' సాగుతున్న ప్రయాణం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గంలో అనునిత్యం వార్తలతో ప్రజలకు అందుబాటులో ఉంటున్న 'ప్రజా ప్రతిభ' పినపాక నియోజకవర్గం ఇంచార్జ్ కోట. రమేష్ ను కన్నెదారి వరప్రసాద్ ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులోనూ ప్రజా సమస్యలపై రాజీ లేకుండా, నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల నమ్మకాన్ని బెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో 'ప్రజా ప్రతిభ' పత్రిక ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్
# కల్వకుంట్ల సంజయ్ వినూత్న ఆలోచన

**కోరుట్ల జనవరి 10 ప్రజా ప్రతిభ**

కోరుట్ల నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ల సంక్షమం కోసం ఉచితంగా ఇన్స్యూరెన్స్ అందిస్తానని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ‌ప్రకటించారు.కేటీఆర్ తరహాలో, తన స్వంత స్త్రఖర్చులతో నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లందరికీ ఇన్స్యూరెన్స్ అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.ఆటోలతో పాటు టాటా మ్యాజిక్‌లు, గూడ్స్ వాహనాల డ్రైవర్లకు, అలాగే షాపుల్లో పనిచేసే చిన్న కార్మికులకు కూడా ఇన్స్యూరెన్స్ కల్పిస్తామని స్పష్టం చేశారు.కోరుట్ల నియోజకవర్గంలోని ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, మెట్‌పల్లి మండలాలతో పాటు కోరుట్ల--మెట్‌పల్లి పట్టణాల్లో పనిచేస్తున్న ఆటో, టాటా మ్యాజిక్, గూడ్స్ ఆటో డ్రైవర్లందరికీ ఇన్స్యూరెన్స్ అందిస్తామని తెలిపారు..అదేవిధంగా అన్ని షాపుల్లో పనిచేసే కార్మికులకు, ఇతర గ్రామాల నుంచి బైక్‌లపై వచ్చి షాపుల్లో పని చేసే కార్మికులకు కూడా ఇన్స్యూరెన్స్ వర్తింపజేస్తామని చెప్పారు..ఆరోగ్యం బాగాలేక ఇబ్బంది పడుతున్న ఆటో కార్మికులకు కరీంనగర్‌లోని చల్మెడ హాస్పిటల్‌లో ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని, ఈ సేవలు పూర్తిగా ఫ్రీగా ఉంటాయని వెల్లడించారు..ఆటో కార్మికులందరినీ ఒక గ్రూప్‌గా ఏర్పాటు చేసి, వారికి హెల్త్ కార్డులు, ఇన్స్యూరెన్స్ కార్డులు అందిస్తామని తెలిపారు..అలాగే షాపుల్లో పనిచేసే కార్మికులకు కూడా ప్రత్యేకంగా హెల్త్ ఇన్స్యూరెన్స్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు..డ్రైవర్లకు ఇన్స్యూరెన్స్‌తో పాటు, వారి కుటుంబ సభ్యులకు కూడా హెల్త్ కార్డులు అందిస్తామని హామీ ఇచ్చారు.అంతేకాకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ప్రెస్ మిత్రులందరికీ ఉచితంగా ఆక్సిడెంట్ ఇన్స్యూరెన్స్ అందిస్తామని ప్రకటించడం విశేషం..




# టీపీసీసీ ఎస్ సి సెల్ చైర్మన్‌గా డాక్టర్ కవ్వంపల్లి

### నూతనంగా నియమితులైన మానకొండూరుశాసనసభ్యులు డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ

### అలుగునూర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికిన కాంగ్రెస్ మహిళల అధ్యక్షురాలు.







**హుజురాబాద్ ప్రతినిధి, జనవరి 10, ప్రజా ప్రతిభ:**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బహుజన నాయకులు మానకొండూరు శాసనసభ్యులు టీపీసీసీ ఎస్ సి సెల్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శనివారం రోజు కరీంనగర్ కు విచ్చేసిన సందర్భంగా మనకొండూరు నియోజకవర్గం అలుగునూర్ చౌరస్తాలో ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేసిన కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, కరీంనగర్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వెన్న రజిత రెడ్డి, హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యేముల పుష్పలత, ధర్మారం గ్రామ సర్పంచ్ చింతిరెడ్డి పద్మ, శంకర పట్నం బ్లాక్ అధ్యక్షురాలు కవ్వ పద్మ, సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాలు సొల్లు సునీత, రాజేశ్వరి, స్వప్న, దేవేంద్ర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

### భారీ బహిరంగ సభను పరిశీలించిన
## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**రామగుండం జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో నిర్వహించనున్న భారీ బహిరంగ సభ కు మంత్రులు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సభ స్థల ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, అదనపు కలెక్టర్ జల్దా అరుణ శ్రీ , సంబంధిత ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### గోలివాడ గ్రామంలో
## సమ్మక్క- సారలమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన
### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్





**రామగుండం జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

అంతర్గం మండలం గోలివాడ గ్రామంలో నిర్వహించనున్న సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్లను రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా జాతర నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, భక్తులకు త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, రహదారులు, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాతరను సజావుగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.సమ్మక్క-- సారలమ్మ జాతర గిరిజన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, ఈ పవిత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో తీసుకుని అన్ని విధాలా సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముత్తారంలో విద్యుత్ అధికారుల ప్రజా బాట

### రైతుల పొలాలకు వెళ్లి సమస్యల పరిష్కారం

### పొలం బాటలో పాల్గొన్న సర్పంచ్ మెంగని సమత తిరుపతి

**ప్రజా ప్రతిభ ప్రతినిధి, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

ముత్తారం మండల పరిధిలోని హరిపురం గ్రామ పంచాయతీలో విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో శనివారం 'ప్రజా బాట - రైతు పొలం బాట' కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించారు. రైతులకు విద్యుత్ సరఫరాలో ఎదురవుతున్న సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు అధికారులు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. హరిపురం సర్పంచ్ మెంగని సమత తిరుపతి ముఖ్య అతిథిగా పాల్గొని అధికారులతో కలిసి వ్యవసాయ పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులు సాగు నీటి మోటార్లకు కరెంటు సరఫరాలో అంతరాయం, వదులుగా ఉన్న విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఎదురవుతున్న సాంకేతిక లోపాల గురించి అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సర్పంచ్ మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, ముఖ్యంగా సాగు సమయం కావడంతో నిరంతర నాణ్యమైన విద్యుత్ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అధికారులు స్పందిస్తూ విద్యుత్ లైన్ల మరమ్మతులు మరియు పెండింగ్‌లో ఉన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, విద్యుత్ శాఖ ఏఈ, లైన్‌మెన్లు, స్థానిక రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. అధికారులే నేరుగా పొలాల వద్దకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకోవడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు.



https://prajaprathibha.com
RNI: APTEL 2013/54721
ప్రజా ప్రతిభ
తెలంగాణ జిల్లాలు
telanganaDistricts
Praja Pratibha News
ఆదివారం
11 జనవరి 2026

## డాక్టర్.కవ్వంపల్లి..మేడిపల్లి
# సత్యంలకు ఘన స్వాగతం

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.**





**హుజురాబాద్ ప్రతినిధి, జనవరి 10, ప్రజా ప్రతిభ:**

టి.పి.సి.సి. ఎస్.సి.సెల్ రాష్ట్ర చైర్మన్ గా నియమితులై మొట్టమొదటిసారి కరీంనగర్ జిల్లాకు విచ్చేసిన మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణలకు, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు మేడిపల్లి సత్యంకీ స్వాగతం పలికి, శాలవతో ఘన సన్మానం చేసిన హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్. ఈకార్యక్రమం లో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రేష్ఠ కిడ్స్ స్కూల్‌లో సంక్రాంతి వైభవం

**తల్లిదండ్రులకు ముగ్గుల పోటీలు.. విజేతలకు బహుమతుల ప్రధానం**

**చిన్నారుల సందడి మధ్య ఘనంగా పండుగ వేడుకలు**





**ప్రజా ప్రతిభ ప్రతినిధి, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

మంథని పట్టణంలోని శ్రేష్ఠ కిడ్స్ స్కూల్‌లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పండుగను పురస్కరించుకొని పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను నిర్వహించింది. ఈ పోటీల్లో పేరెంట్స్ ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల ముగ్గులు, గొబ్బెమ్మలతో పాఠశాల ప్రాంగణాన్ని సంప్రదాయబద్ధంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ కొండపర్తి అఖిల హాజరై పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఇలాంటి సాంస్కృతిక పోటీలు నిర్వహించడం వల్ల మన సంప్రదాయాలను తర్వాతి తరానికి అందించినట్లు అవుతుందని పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల కరెస్పాండెంట్ సిరిపురం క్రాంతికుమార్, డైరెక్టర్ సిరిపురం హిమబిందు, ప్రిన్సిపాల్ అన్నపూర్ణ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు పిల్లల సమన్వయంతో కార్యక్రమం అత్యంత విజయవంతమైందని హర్షం వ్యక్తం చేశారు. సంప్రదాయ దుస్తుల్లో మెరిసిన చిన్నారులు, పేరెంట్స్ సందడితో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.

# రాజన్న అన్నదాన సత్రాన్ని పరిశీలించిన ఆలయ ఈవో



**వేములవాడ ప్రతినిధి జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లోని శ్రీ రాజా రాజేశ్వర స్వామి దేవస్థానం స్వామివారి నిత్య అన్నదాన సత్రాన్ని ఆలయ కార్య నిర్వహణ అధికారి( ఈవో) రమాదేవి పరిశీలించారు .ఈ సందర్భంగా అన్నదాన సత్రానికి వచ్చే భక్తులకు అందిస్తున్న భోజనం నాణ్యత, రుచి ,పరిశుభ్రత పై భక్తులను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, కూరగాయల శ్రీనివాస్ తో పాటు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సొంత గూటికి
# మాజీ కౌన్సిలర్ భీమగోని సురేష్

**బిఆర్ఎస్ పార్టీలోకి**

**స్వాగతం పలికిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి**





**హుజురాబాద్ ప్రతినిధి, జనవరి 10, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ మున్సిపాలిటీకి చెందిన మాజీ కౌన్సిలర్, ముఖ్య నాయకులు భీమగోని సురేష్ తన సొంత పార్టీ భారత రాష్ట్ర సమితి బిఆర్ఎస్ లోకి చేరారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకుని బిఆర్ఎస్‌లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ..కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పాలనలో తెలంగాణరాష్ట్రానికి ఒరిగిందేమీ లేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలు చెల్లిస్తున్న పన్నుల మొత్తాన్ని కూడా రాష్ట్ర అభివృద్ధికి కేటాయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు పూర్తిగా అమలుకావడం లేదని విమర్శించారు. గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, హామీలను విస్మరించిందని ఆరోపించారు. రైతులు, పేదలు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతో తీవ్ర అసంతృప్తిలో ఉన్నారని తెలిపారు. తెలంగాణ రైతులకు కనీసం యూరియా సరఫరా చేయలేని స్థితికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చాయని, రెండు ప్రభుత్వలతో తెలంగాణకు ఎలాంటి న్యాయం జరగలేదని స్పష్టం చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోబిఆర్ఎస్ పార్టీకి ప్రజలు గట్టిగా అండగా నిలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ తన ఆధిపత్యాన్ని కొనసాగించిన విషయం అందరికీ తెలిసిందేనని, అదే విధంగా రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా హుజురాబాద్ నియోజకవర్గం లోని రెండు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు భీమగోని సురేష్ మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం సంపూర్ణంగా అభివృద్ధి చెందుతుందని నమ్మి పార్టీలో చేరామని తెలిపారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, రైతుల మన్ననలు పొందుతున్నారని, ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిరంతరం నిలదీస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న నాయకుడితోనే హుజురాబాద్ అభివృద్ధి సాధ్యమని విశ్వసించి పార్టీ కండువా కప్పుకున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూరయ్యపల్లిలో క్రికెట్ పండుగ

**ఉత్సాహంగా ప్రారంభమైన ఎస్పీఎల్-8 ప్రీమియర్ లీగ్**

**క్రీడాకారులను ఉత్సాహపరిచిన ప్రజాప్రతినిధులు**

**ప్రజా ప్రతిభ ప్రతినిధి, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

మంథని మండలంలోని సూరయ్యపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సంబరాలు ముందే వచ్చాయి. పండుగను పురస్కరించుకొని శనివారం గ్రామంలో ప్రతిష్టాత్మకమైన ఎస్పీఎల్-8 (సూరయ్యపల్లి ప్రీమియర్ లీగ్) క్రికెట్ టోర్నమెంట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ క్రీడా పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్పంచ్ ఆర్ల నాగరాజు, ఉప సర్పంచ్ ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ ముఖ్య అతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఇలాంటి టోర్నమెంట్లు ఎంతగానో దోహదపడతాయని, క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని చాటాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి సెలవుల్లో యువత అంతా ఒకచోట చేరి ఇలాంటి ఆరోగ్యకరమైన పోటీలు నిర్వహించుకోవడం సంతోషదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంథని సామెల్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రేపాక శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు ఎరుకల సురేష్, చెరుకు తోట రమేష్, సీనియర్ నాయకులు జంజర్ల గట్టయ్య, జింజర్ల రాజుతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు, క్రీడా అభిమానులు పాల్గొని క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మైదానమంతా యువత కేరింతలతో, క్రీడాకారుల సందడితో పండుగ వాతావరణం నెలకొంది.




# యువత కోసం ఆటస్థలం ముస్తాబు

**సర్పంచ్ చొరవతో లద్నాపూర్‌లో గ్రౌండ్ పనుల పూర్తి**

**సంతోషం వ్యక్తం చేస్తున్న క్రీడాకారులు**

**ప్రజా ప్రతిభ ప్రతినిధి, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

సంక్రాంతి పండుగ సెలవుల నేపథ్యంలో గ్రామాలకు వచ్చే యువతకు మెరుగైన క్రీడా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో లద్నాపూర్ గ్రామంలో క్రీడా మైదానం పునరుద్ధరణ పనులు చేపట్టారు. గ్రామంలోని పోచమ్మ దేవాలయం సమీపంలో ఉన్న మైదానాన్ని సర్పంచ్ వనం రాంచందర్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని క్రీడాకారులకు అనువుగా తీర్చిదిద్దారు. సింగరేణి అధికారులతో సమన్వయం చేసుకొని, వారి సహకారంతో జేసీబీ యంత్రం ద్వారా మైదానంలో ఉన్న పిచ్చిమొక్కలు, రాళ్లను తొలగించి గ్రౌండ్‌ను చదును చేయించారు. ప్రతి ఏటా సంక్రాంతి సెలవులకు పట్టణాల నుండి విద్యార్థులు, యువత గ్రామానికి వస్తారని, వారందరూ శారీరక దృఢత్వం కోసం క్రీడల్లో పాల్గొనేందుకు ఈ మైదానం ఎంతగానో ఉపయోగపడుతుందని సర్పంచ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యతని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో



ఒకటవ వార్డు సభ్యురాలు చిప్ప లావణ్య సతీష్, గ్రామ యువజన సంఘాల ప్రతినిధులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సర్పంచ్ చేస్తున్న కృషిని అభినందించారు. క్రీడా మైదానం అందుబాటులోకి రావడంతో గ్రామ యువత హర్షం వ్యక్తం చేస్తూ సర్పంచ్‌కు కృతజ్ఞతలు

# వైభవంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

**విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్**

**కళకళలాడిన రేణుక ఎల్లమ్మ ఆలయ ప్రాంగణం**

**ప్రజా ప్రతిభ ప్రతినిధి, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ముందస్తు సంక్రాంతి ముగ్గుల పోటీలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పోటీల్లో పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో ఆలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన మొలుగూరి కోమల ప్రథమ బహుమతిని సాధించగా, మాచిడి మంజుల ద్వితీయ, పూదరి స్వాతి తృతీయ బహుమతులను గెలుచుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మరియు విజయ క్రాంతి డిస్ట్రిక్ట్ స్టాఫర్ కొడారీ మల్లేష్ యాదవ్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకైన సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఇలాంటి పోటీలు నిర్వహించడం అభినందనీయమని, మహిళలు అద్భుతమైన నైపుణ్యంతో ముగ్గులు వేశారని కొనియాడారు. కార్యక్రమ నిర్వాహకులు వేగోలపు సంతోష్ గౌడ్ (సూర్య దిశ), మంథని లక్ష్మణ్ (ప్రత్యక్ష సాక్ష)లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మంథని గౌడ సంఘం సభ్యులు ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొడారీ మల్లేష్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు, గౌడ సంఘం సభ్యులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలుపుతూ స్వీట్లు పంపిణీ చేశారు.



# సైబర్ నేరాల నివారణపై అవగాహన కల్పించాలి

## పోలీసులు ప్రజల్లో మమేకం కావాలి -- జిల్లా ఎస్పీ

## కోరుట్ల పి ఎస్ ను తనిఖీ చేసిన ఎస్పీ అశోక్ కుమార్

**కోరుట్లడిసెంబర్ 10 (ప్రజా ప్రతిభ):**



ప్రజల్లో మమేకమవుతూ సైబర్ నేరాల నివారణ పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ శనివారం కోరుట్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, నేర నియంత్రణకు మరింత పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న కేసు డైరీలు, జనరల్ డైరీ, రిజిస్టర్లు, ఇతర రికార్డులను ఎస్పీ పరిశీలించి, రికార్డుల నిర్వహణపై తగిన సూచనలు చేశారు. విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారిస్తూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శించాలని, ప్రజలకు పోలీసుల అందుబాటు మరింత పెరగాలని ఆదేశించారు.రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలతో సత్సంబంధాలు, సైబర్ అవగాహన ప్రజలతో మరింత సత్సంబంధాలు పెంచుకోవాలని, ముఖ్యంగా యువతకు సైబర్ నేరాల నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. సంక్రాంతి పండుగ సందర్భంగా దొంగతనాల నివారణకు పటిష్ట పెట్రోలింగ్ చేయాలని సూచించారు. సంక్రాంతి పండుగ సమయంలో చాలా మంది స్వగ్రామాలకు వెళ్లడం వల్ల ఇళ్లు ఖాళీగా ఉండే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని దొంగలు తమకు అనుకూలంగా మలుచుకునే ప్రమాదం ఉన్నందున, పటిష్టమైన పెట్రోలింగ్ నిర్వహించి దొంగతనాలు జరగకుండా చూడాలని ఎస్పీ ఆదేశించారు.ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, కోరుట్ల, మెట్‌పల్లి సీఐలు సురేశ్, అనిల్ కుమార్, ఎస్ఐ చిరంజీవి ఉన్నారు"

## స్నేహపూర్వక వాతావరణంలో

# క్రికెట్ పోటీలు నిర్వహించుకోవాలి..

## ప్రీమియర్ లీగ్ సీజన్ 6ను ప్రారంభించిన ఎస్సై పృథ్వీధర్ గౌడ్..

## సంక్రాంతి పండుగ వచ్చిందంటే నవాబుపేటలో క్రికెట్ పండుగే...

**చిగురుమామిడి, జనవరి 10 ప్రజా ప్రతిభ**

స్నేహపూర్వక వాతావరణంలో క్రికెట్ పోటీలు నిర్వహించుకోవాలని,యువత క్రీడల్లో రాణించి మంచి పేరు తెచ్చుకోవాలని చిగురుమామిడి ఎస్ఐ పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో ఆ గ్రామ యువత నిర్వహించే ప్రీమియర్ లీగ్ సీజన్ 6క్రికెట్ టోర్నమెంట్ ను చిగురుమామిడి ఎస్సై పృథ్వీధర్ గౌడ్,గ్రామ సర్పంచ్ గూళ్ళ రజితరాజులు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మంచి స్నేహబంధాలు ఏర్పడడంతో పాటు మానసికోల్లాసం,శారీరక దారుఢ్యం పెంపొందుతుందని తెలిపారు.క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని,ఓడిపోయిన వారు నిరుత్సాహ పడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.యువత నిత్యం ఫోన్లతో కుస్తీపడుతూ ఆన్లైన్ గేమ్ లతో తమ విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారని చెప్పారు.సంక్రాంతి పండుగ వచ్చిందంటే చాలు నవాబుపేట గ్రామంలో క్రికెట్ క్రీడాకారులు, అభిమానులు గ్రామంలో క్రికెట్ టోర్నమెంటును పెద్ద పండుగలాగే జరుపుకోవడం సంతోష్ దగ్గర విషయమన్నారు.గంజాయి,మద్యం,ఆన్లైన్ గేమ్ లతోపాటు యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండేందుకు క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని ఎస్ఐ వివరించారు.క్రికెట్ పోటీలకు గ్రామస్తులంతా ఐక్యతతో సహకరించి యువతను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు.రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఎస్సై యువతకు,వాహనదారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.అనంతరం ఎస్సైని శాలువాలు కప్పి క్రీడాకారులు, అభిమానులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు బోయిని వేణుగోపాల్,ఠాగూర్ రానా ప్రతాప్ సింగ్,గొట్టె రఘుబాబు,పిల్లి తిరుపతి,బోయిని వెంకటవ్వ,మాజీసర్పంచ్ సుద్దాల ప్రవీణ్ కుమార్,ప్రముఖ పిల్లల డాక్టర్ కొండి సప్త ఋషి,ఠాకూర్ నరేందర్ సింగ్, షాబుద్దీన్,ఆర్గనైజర్లు బత్తిని సురేష్,వర్కోలు సంతోష్, గూళ్ల సాయికృష్ణ,బోయిని సాగర్, సలహాదారులు బోయిని శ్రీనివాస్, క్రికెట్ అభిమానులు,క్రీడాకారులు, గ్రామస్తులు,యువత తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఇండియా బుల్స్ ధని ఫైనాన్స్ పేరుతో

# తక్కువ వడ్డీ రేట్లకు లోన్స్ అంటూ సైబర్ మోసాలు

## అంతర్ రాష్ట్ర సైబర్ ప్రధాన నిందితుడు అరెస్ట్ రిమాండ్ కి తరలింపు..

## దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్ట్రోల్ నందు 30 ఫిర్యాదులు..

## గతంలో ముగ్గురు నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగింది..

## వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో ,వివరాలు వెల్లడించిన వేములవాడ :ఏ ఎస్పీ రుత్విక్ సాయి..

**వేములవాడ ప్రతినిధి జనవరి 10 (ప్రజా ప్రతిభ):**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ సర్కిల్ కార్యాలయంలో వివరాలు వెల్లడించిన వేములవాడ ఏఎస్పి రుత్విక్ సాయి. 1. లక్కీ కుమార్ అలియాస్ సదానంద్ కుమార్, తండ్రి శంకర్ షా వయస్సు 21 సంవత్సరాలు, కులం సాహూ, వృత్తి ప్రైవేట్ జాబ్ ,నివాసం ఖిజువ, బహుదూర్పూర్, నవ్వాడ, బీహార్ రాష్ట్రంబీహార్ రాష్ట్ర బహుదూర్పూర్ గ్రామానికి చెందిన లక్కీ కుమార్ అనే వ్యక్తి గతంలో హైదరాబాద్ లో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నిర్వహిస్తూ జీవించగా, వ్యాపారం సరిగా సాగకపోవడంతో బీహార్ కు తిరిగి వెళ్ళాడు. అనంతరం ఆన్లైన్ లో లోన్ల పేరుతో ప్రజలను మోసం చేయాలని పథకం రూపొందించాడు అందులో భాగంగా నిందితుడు తన సహచరులైన అనిల్ నాయక్ ,బోడ రజిత మరియు భరత్ రాజులతో కలిసి పేస్ బుక్ లో "ఇండియా బుల్స్ ధని ఫైనాన్సు అనే పేరుతో నకిలీ పేజీని సృష్టించి తక్కువ వడ్డీ రేట్లతో లోన్లు ఇస్తామని ప్రచారం చేశాడు ,ఆ పేజీని సందర్శించిన వారి ఫోన్ నెంబర్లను సేకరించి వారికి ఫోన్ చేసి లోన్ వివరాలు చెబుతూ నమ్మకం కలిగించేవారు. ఈ క్రమంలో బాధితుల నుంచి ఆధార్ కార్డు, పాన్ కార్డు తదితర గుర్తింపు పత్రాలను సేకరించి లోన్ ప్రాసెసింగ్ ఫీజు ఇతర చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేసి అనంతరం లోన్ మంజూరు చేయకుండా మోసం చేసినట్లు గుర్తించారు. బాధితుల నుంచి వసూలు చేసిన డబ్బులను వివిధ స్కానర్ కోడ్ లు మినీ ఏటిఎం కేంద్రాల ద్వారా తీసుకొని నగదుగా మార్చుకునేవారు అందులో భాగంగా ఫాజల్ నగర్ గ్రామానికి చెందిన పోగుల మల్లేశం అనే వ్యక్తికి కాల్ చేసి సామాజిక మాధ్యమాలలో "ఇండియా బుల్స్ దని ఫైనాన్స్ "తక్కువ వడ్డీ రేట్లు లోన్లు ఇవ్వనున్నట్టు చూసి అట్టి లింక్ ఓపెన్ చేయగా నా మొబైల్ ఫోన్ కి కాల్ చేసి మీకు ఐదు లక్షల లోన్ వస్తుంది అని తెలుపగా అందుకు గాను వాళ్లు చెప్పిన విధంగా ప్రాసెసింగ్ ఫీజు, విడుదలవారీగా 1,18,400 పంపడం జరిగింది. అనంతరం కూడా లోన్ కి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో మోసపోయిన అని గ్రహించి జిల్లా సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేయగా వేములవాడ రూరల్ స్టేషన్ లో కేసు నమోదు చేసి గతంలో లక్కీ కుమార్ కి సహకరించిన ముగ్గురు వ్యక్తులను అనిల్ నాయక్, బోడ రజిత, మరియు భరత్ రాజ్ లను అరెస్టు చేసి రిమాండ్ చేయడం జరిగిందని, ప్రధాన నిందితుడు లక్కీ కుమార్ ని వేములవాడ రూరల్ సిఐ ఆధ్వర్యంలో సైబర్ ఆర్ ఎస్ ఐ జునాయిద్, రూరల్ ఎస్ ఐ వెంకటరాజం, కానిస్టేబుల్ కిట్టు, చందు లతో టీం ఏర్పాటు చేసి సాంకేతికత ఆధారంగా హర్యానాలో అదుపులోకి తీసుకొని ఈరోజు రిమాండ్ కి తరలించడం జరిగింది నిందితులపై దేశవ్యాప్తంగా ఎన్ సి ఆర్ పి పోర్టల్ నందు 30 ఫిర్యాదుల వరకు ఉన్నవని వేములవాడ ఏ ఎస్ పి తెలిపారు. ప్రజలు ఆన్లైన్ లోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అనుమానాస్పద కాల్స్ లింక్స్ ఫేస్బుక్ పేజీలను నమ్మి, వ్యక్తిగత వివరాలు లేదా డబ్బులు పంపవద్దని పోలీసులు హెచ్చరించారు. ఆన్లైన్ మోసాలకు గురి అయిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930 సంప్రదించాలని సూచించారు.

# నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన విప్: శాత్రాజుపల్లి.

**వేములవాడ ప్రతినిధి జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాజు పల్లి లో 1 కోటి 43 లక్షలతో నిర్మాణం అవుతున్న 30 పడుకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వ విప్ పరిశీలించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ,మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సిలర్ సంఘ హనుమవ్వ, డిసిసి ఉప అధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, నాయకులు లింగంపల్లి కిరణ్ ,పొన్నాల మోహన్, స్తంభం పల్లి తిరుపతి ,కిషన్ ,తిరుపతి, అంజయ్య, కొమురయ్య, లక్ష్మరాజు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఇళ్ల భద్రతపై ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలి

## - సంక్రాంతి సెలవుల కారణంగా...

## - స్థానిక ఎస్సై మధు ప్రసాద్




**ములకలపల్లి , జనవరి 10 , (ప్రజా ప్రతిభ):**

మండల ప్రజలకు విజ్ఞప్తి... రాబోయే సంక్రాంతి పండుగ సెలవుల సందర్భంగా మండల ప్రజలు తమ స్వగ్రామాలకు , ఇతర పట్టణాలు దూర ప్రాంతాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఇళ్లకు తాళం వేసి వెళ్లే సందర్భాల్లో దొంగతనాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగాఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగలను దృష్టిలో ఉంచుకుని మండల వ్యాప్తంగా నిరంతర పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యంగా నివాస ప్రాంతాలు , అపార్ట్మెంట్లు , గ్రామాలు , మండలంలో గస్తీ పెంచి , రాత్రి వేళల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పండుగల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రయాణానికి వెళ్లే ముందు తమ ఇళ్లకు సురక్షితంగా తాళాలు వేసుకోవాలని , విలువైన వస్తువులు , నగదు , బంగారం ఇంట్లో ఉంచకుండా బ్యాంక్ లాకర్లలో భద్రపరచాలని సూచించారు. అలాగే పొరుగువారికి లేదా సమీప బంధువులకు సమాచారం ఇవ్వడం , అవసరమైతే స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలియజేయడం ద్వారా అదనపు భద్రత పొందవచ్చని తెలిపారు. దొంగతనాలను నివారించడానికి పోలీస్ అధికారుల నియమ నిబందనలు ఖచ్చితంగా పాటించాలని ఎస్సై తెలియజేయడం జరిగింది.అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా 112 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు. ప్రజల సహకారంతోనే శాంతియుతంగా, సురక్షతంగా పండుగలను జరుపుకోవచ్చని స్థానిక ఎస్ఐ మధు ప్రసాద్ తెలిపారు.

## న్యూ సెంచరీలో అంబరాన్ని

# అంటిన సంక్రాంతి సంబరాలు

## -రంగవల్లికలతో అలరించిన విద్యార్థి ని లు

## -ముగ్గుల పోటీలలో గెలుపొందిన విద్యార్థినీలకు బహుమతులు



**బూర్గంపహాడ్, జనవరి10, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలోని న్యూ సెంచరీ హై స్కూల్లో అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు శుక్రవారం పాఠశాల ఆవరణలో కరస్పాండెంట్ ఆశిక్ లైక్ ఆధ్వర్యంలో సంక్రాంతి శోభ ఉట్టిపడేలా కొబ్బరి ఆకులతో చెరుకుగడలతో సుందరంగా అలంకరించారు. తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు లో భాగంగా సంక్రాంతి కి ముగ్గులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అదే ముగ్గులు పాఠశాల ఆవరణలో విద్యార్థినీలు గ్రూపులుగా రంగురంగుల రంగవల్లికలతో అలంకరించారు .గొబ్బెమ్మలతో, కుండమీద పాలమీగడ పొంగు చెరుకు గడల తో గాలిపటాలతో అందంగా అలంకరించారు. ముగ్గుల పోటీల లో పోటాపోటీగా పాల్గొన్న విద్యార్థినీలకు ప్రత్యేక బహుమతులు అందించారు. వి విద్యార్థులు వివిధ వేషధారణలతో అలరించారు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ,ఉపాధ్యాయులు,తల్లీతండ్రులు,విద్యార్థులు, పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు...

## యూనివర్సల్ విద్యాలయం లో ఘనంగా జరిగిన ముందస్తు సంక్రాంతి వేడుకలు...

### పెద్ద ఎత్తున పాల్గొన్న విద్యార్థినులు...

**తల్లాడ, జనవరి 10 (ప్రజాప్రతిభ):::**



స్థానిక యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం విద్యాలయం నందు ముందస్తు సంక్రాంతి వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ టికె ప్రసన్నన్ మాట్లాడుతూ భారత దేశ సంప్రదాయ పండుగలలో సంక్రాంతి అత్యంత పవిత్రమైన, ఆనందభారతమైన పండగ అని, పంట చేతికొచ్చిన సంతోషాన్ని పంచుకునే ఈ పండగ రైతుల శ్రమకు గౌరవం తెలిపే మహోత్తర సందర్భం. ప్రకృతిలో మన అనుబంధాన్ని గుర్తుచేసే పండుగగా సంక్రాంతి నిలుస్తుందని. ఈ పండగ మనకు కష్టపడే తత్వం, సహనం, ఐక్యత, వంటి విలువలను నేర్పుతుంది. కుటుంబ సభ్యులతో కలిసి గడపటం పెద్దలను గౌరవించడం, చిన్నారులలో మంచి సంస్కారాలను పెంపొందించడం వంటి మంచి లక్షణాలు వంటి లక్షణాలు పండగ ద్వారా మనకు కనిపిస్తాయి అని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ వేడుకలలో టికే మేరీ సోఫియా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు అన్న ప్రసాదం వితరణ...



**తల్లాడ, జనవరి10 (ప్రజా ప్రతిభ )::**

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కోడూరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవం సందర్భంగా వారం రోజులు అన్నదాన కార్యక్రమం చేయుటలో భాగంగా మల్లారం గ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం అన్న ప్రసాదం వితరణ చేశారు, ఈ కార్యక్రమంలో అధ్యక్షులు, డిస్టిక్ జాయింట్ కోఆర్డినేటర్ తల్లాడ గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డిరెడ్డి, జెడ్ సి బెల్లంకొండ ఆంజనేయులు, మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఏపీ సింగ్ జన్మదినోత్సవ సందర్భంగా మల్లారంగ్రామపంచాయతీ కార్మికులకు మధ్యాహ్నం అన్న ప్రసాదాన్ని స్పాన్సర్ చేసిన డిసి బెల్లంకొండ ఆంజనేయులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి వేమిరెడ్డి వెంకటనారాయణ రెడ్డి, మాజీ సెక్రటరీ కటికి వెంకటేశ్వరరావు, అయినాల రామలింగేశ్వరరావు, వేమిరెడ్డి చిన్న కృష్ణారెడ్డి, తోట మురళి, తోట శ్రీనివాసరావు, జి బాలకృష్ణ, మల్లారం గ్రామ సర్పంచ్ కటికి కిరణ్, మాజీ సర్పంచ్ మేడి సీతారాములు, మల్లారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క.. సారలమ్మ"ని దర్శించుకున్న మాజీ జడ్పీటీసీ కుటుంబం



**బూర్గంపహాడ్, జనవరి10, ప్రజా ప్రతిభ**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, కొండారెడ్డి దంపతులు శ్రీ మేడారం సమ్మక్క సారక్క లను దర్శించుకున్నారు. సందర్భంగా ఆలయ గౌరవ మర్యాదలు, సంస్కృతుల ప్రకారం..మేళ తాళాలు తో స్వాగతం పలికిన ఆలయ కమిటీ సభ్యులు.మన తెలంగాణా ప్రత్యేక గిరిజన సంస్కృతి తెలియజేసే మేడారం మహా జాతర జనవరి 28 నుండి 31 వరకు జరగనుంది...ఈ జాతరకు కుటుంబ సమేతంగా పాల్గొని ప్రతేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్న బూర్గంపహాడ్ మండల మాజీ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత - రామకొండారెడ్డి దంపతులు, వారి కుమార్తెలు కామిరెడ్డి మహాలక్ష్మ, కామిరెడ్డి మైథిలి, వారితో పాటు పోతురెడ్డి గోవింద రెడ్డి - నాగమణి కుటుంబం, బిజ్జం శ్రీకాంత్ రెడ్డి- ప్రసన్న కుటుంబం మరియు బంధుమిత్రులు పాలొన్నారు..

## పలువురికి నివాళులర్పించిన బత్తుల అంజి



**ములకలపల్లి , జనవరి 10 , (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మాధారం గ్రామంలో శనివారం రోజున జరిగిన అన్నవరపు కమల దశదిన కర్మ లో పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించి అనంతరం పూసుగూడెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బత్తుల పిచ్చమ్మ మృతదేహానికి నివాళులర్పించిన భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ నాయకుడు , మాజీ జెడ్పిటిసి బత్తుల అంజి. ఈ కార్యక్రమాలలో ఆత్మ కమిటీ డైరెక్టర్ ఈర్ల సంజీవ్ , మండల కాంగ్రెస్ నాయకులు వల్లెపు మహేష్ , ఈర్ల మహేశ్వరరావు , వెంకట్రావు , సిపియం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య , కరుటూరి కృష్ణ , తేళ్ళ చెన్నయ్య , బొమ్మగాని వెంకన్న , ముదిగొండ గోపి , నరాటి రమేష్ , గాదెగోని జగదీష్ గౌడ్ , సురేష్ గౌడ్ , లెక్చరర్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ దాడులు...ఇరువురుపై కేసు నమోదు

**నేలకొండపల్లి జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

ఎక్సైజ్ సర్కిల్ లో అధికారులు జరిపిన దాడులలో ఇరువురు పై కేసు నమోదు చేశారు. నేలకొండపల్లి ఎక్సైజ్ సీఐ ఎస్.రమేష్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్ లోని శంకరగిరితండా లో శనివారం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 10 లీటర్ల సారా, 1 స్కూటీ, 1 మొబైల్ ను స్వాధీనం చేసుకున్నారు. ఇరువురు పై కేసు నమోదు చేశారు. వారిలో సూర్యాపేట జిల్లా, మోతె మండలం కు చెందిన వెంకటరమణ అనే బెల్లం వ్యాపారీ పరారీలో ఉన్నారు. పార్వతి అనే మహిళ ను అరెస్ట్ చేసినట్లు పేర్కోన్నారు. ఈ సందర్భంగా సీఐ సుంకరి రమేష్ మాట్లాడారు.....ఎక్సైజ్ అధికారులు అక్రమరవాణాదారులను పట్టుకోవటానికి చర్యలు తీసుకుంటున్నప్పటికీ కొంత మంది సోషల్ మీడియా, కొన్ని పత్రికలలో తమకు వ్యతిరేకంగా వార్తలు వ్రాయటం దురదృష్టకరమన్నారు. ఈ దాడులలో ఎస్సై లత, సిబ్బంది శ్రీనివాస్, సంపూర్ణ, బలరాం, వినిత్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసే బాధ్యత పాలకుల పై ఉంది

### నూతన పాలకవర్గంను సన్మానించిన రిటైడ్ ఎస్.పీ.ఉదయకుమార్రెడ్డి

**నేలకొండపల్లి జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

గ్రామాన్ని సర్వతోముఖాభివృద్ధి చేసే బాధ్యత నూతన పాలకవర్గం పై ఉందని రిటైడ్ ఎస్.పి. డి.ఉదయ్కుమార్రెడ్డి సూచించారు. మండలం లోని రామచంద్రాపురంలో నూతన పాలకవర్గం ను శనివారం సన్మాన కార్యక్రమం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...పంచాయతీలో ఉన్న వనరులను వినియోగించుకునేలా కార్యచరణ రూపొందించుకోవాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందేలా పాలకులు చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాభివృద్ధిలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు పాలుపంచుకోవాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు తప్ప... తరువతా గ్రామం కోసం ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. తాను ఎక్కడ ఉన్నా... తన సొంత గ్రామం కోసం



అభివృద్ధి లో భాగస్వామ్యులు గా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుడ్డెల పవన్కుమార్, ఉప సర్పంచ్ పల్లెబోయిన మమత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట తరలివెళ్లిన ఉద్యమకారులు

**నేలకొండపల్లి జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

తెలంగాణ ఉద్యమకారుల డిమాండ్ల ను పరిష్కరించాలని చేపట్టిన చలో సూర్యాపేట కు నేలకొండపల్లి మండలం నుంచి భారీ ఎత్తున తరలివెళ్లారు. సూర్యాపేట లో జరిగే బహిరంగ సభ కు శనివారం మండల కేంద్రంలో వాహన ర్యాలీ ని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ఉద్యమకారుల న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. ఉద్యమకారుల పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సంక్షమ బోర్డు ఏర్పాటులో నిర్లక్ష్యం ను సహించేది లేదని హెచ్చరించారు. ఉద్యమకారులకు స్థలం ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డె జగన్, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, మేకల వెంకటేశ్వర్లు, కాకామాను మల్లిఖార్జునావు, అంబటి వెంకటేశ్వర్లు, బోయిన రామనాథం, గుగులోత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

### బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉపసర్పంచ్ బానోతు కొండ

### నూతన నర్సరీ ని ప్రారంభించిన సర్పంచ్ బానోతు జ్యోతి

**బోనకల్, జనవరి 10 ( ప్రజా ప్రతిభ ) :**

గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని బోనకల్ సర్పంచ్ బానోతు జ్యోతి, ఉప సర్పంచ్ భానోతుకొండ అన్నారు. దీనిలో భాగంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయం వెనుక భాగంలో నూతనంగా నర్సరీని ఏర్పాటు చేశారు. ఈ నర్సరీని సర్పంచ్ బానోతు జ్యోతి , ఉప సర్పంచ్ కొండ, పాలకవర్గ సభ్యులతో కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ, గ్రామంలో పచ్చదనం పెంపొందించడమే ప్రధాన లక్ష్యంగా ఈ నర్సరీని ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

గ్రామాన్ని పరిశుభ్రంగా, హరిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నర్సరీ ద్వారా వివిధ రకాల పూల మొక్కలు, ఔషధ మొక్కలు, నీడనిచ్చే మొక్కలను పెంచి గ్రామంలోని ఖాళీ స్థలాలు, రోడ్ల ఇరువైపులా, పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద నాటనున్నట్లు పేర్కొన్నారు.ఈ నర్సరీ గ్రామ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా దోహదపడుతుందన్నారు. స్వచ్ఛ గ్రామ--హరిత గ్రామ లక్ష్య సాధనకు ఇది కీలకంగా మారుతుందని వారు అన్నారు.గతంలో ఈ నర్సరీ స్మశాన వాటికకు దగ్గర ఉండేదని, అక్కడ మొక్కల సంరక్షణ పెంపకానికి ఇబ్బందికరంగా ఉండేదని, అందుకనే ఆ నర్సరీని పంచాయతీ కార్యాలయం వెనక భాగంలో మార్చినట్లు వారు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ నర్సరీని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు ఇంటి ముందు ఒక మొక్క నాటాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో బసవోజు కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి కోలా రాజేశ్వరి, వార్డు సభ్యులు పోటు వెంకటేశ్వర్లు, మరీదు శేషు, గుగులోతు శ్రావణి, జరపల లావణ్య షేక్ షాహిన్, తాళ్లూరి జ్యోతి, ఉప్పర శ్రీను, షేక్ మీరా సాహెబ్, గ్రామ పెద్దలు గుండపనేని సుధాకర్ రావు, మోర్ల శ్రీను, తేళ్లూరి రమేష్, షేక్ బాజీ, పంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# విజయవంతమైన పశు వైద్య శిబిరం

**బూర్గంపహాడ్, జనవరి10, ప్రజా ప్రతిభ;**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలంలోని పశువైద్య, పశుసంవర్ధక శాఖ, డి ఎల్ డి ఏ, వైరా వారి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఇరవెండి గ్రామశీలో పశు వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో గొర్రెలకి బొబ్బరోగం నివారణ టీకాలు వేశారు.ఈ శిబిరానికి సర్పంచ్ గుండి బాబురావు,ఉప సర్పంచ్ మహంకాళి రామారావు విచ్చేసి రైతులందరూ ఈ పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం 45 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించారు. 520 గొర్రెలకు నట్టల నివారణ మందు,బొబ్బ రోగం నివారణ టీకాలు పలు రకాల వ్యాధులకు చికిత్స చేయడం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ కృత్రిమ గర్భధారణ ద్వారా కేవలం ఆడ దూడలు మాత్రమే పుడతాయని తెలిపారు. కృత్రిమ గర్భధారణ తో ఎటువంటి అపోహాలు తావు లేకుండా చూసుకోవాలని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకన్న బాబు, గోపాలమిత్రలు నాగరాజు,నాగేశ్వరరావు, గ్రామ రైతులు దాసరి నాగన్న, తాళ్లూరి పార్థు, రొట్టెల శ్రీను, గ్రామ పెద్దలు తాళ్లూరి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





# ఖమ్మంలో దారుణ హత్యకు గురైన మహిళ

**ఖమ్మంలో కలకలం రేపిన ఘటన**

**రక్తపు మడుగులో దారుణ హత్యకు గురైన ప్రమీల**

**ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించిన క్లూస్ టీం**

**భద్రాచలానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుని భార్యగా గుర్తించిన పోలీసులు**

**కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించిన పోలీసులు**

**ఖమ్మం, జనవరి 10 ( ప్రజా ప్రతిభ):**

ఖమ్మం నగరంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. కస్బాబజార్ లో గల జీవీ మాల్ పక్కన గల సందులో శుక్రవారం గత రాత్రి ఈ ఘటన చోటు చేసుకుంది. హత్యకు గురైన మహిళ (35)ను భద్రాచలానికి చెందిన ప్రమీలగా పోలీసులు గుర్తించారు. ఆమె భద్రాచలానికే చెందిన ఓ ఆర్ఎంపీ వైద్యుని భార్యగా కనుగొన్నారు.ప్రాథమిక సమాచారం ప్రకారం.. హత్యకు గురైన ప్రమీల తొలుత భద్రాచలంలోని ఓ బట్టల షాపులో పనిచేసేంది. పిల్లలు కలగని కారణంగా కొన్నేళ్లుగా భార్యాభర్తలు దూరంగా ఉంటున్నారు. ఈ పరిణామాల్లోనే ఆమె భర్త స్నేహితుడైన ఓ వ్యక్తి ప్రమీలను వేధించేవాడని ఆమె కుటుంబ సభ్యులు నెలరోజుల క్రితం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే అతని వేధింపులు తీవ్రతరం కావడంతో భరించలేక ఇటీవలే ప్రమీల భద్రాచలం నుంచి ఖమ్మం వచ్చి నగరంలోని ఓ బట్టల షాపులో పనిచేసుకుని జీవిస్తోంది. ఘటనా స్థలంలో రక్తపు మడుగులో దారుణ హత్యకు గురైన ప్రమీలఈ నేపథ్యంలోనే గత రాత్రి జీవీ మాల్ పక్క సందులో ప్రమీల గొంతుకోసిన స్థితిలో దారుణ హత్యకు గురి కావడం గమనార్హం. ఖమ్మం వన్ టౌన్ పోలీసులు, క్లూస్ టీం ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నగరం నడిబొడ్డున గల ప్రధాన వ్యాపార సముదాయపు ప్రాంతంలోనే జరిగిన ఈ హత్య తీవ్ర కలకలం రేపింది. ప్రమీల భర్త స్నేహితుడే ఆమెను చంపి ఉంటాడనే కోణంలో పోలీసులు విచారణ ప్రారంభించారు.



# దమ్మపేటలో మిన్నంటిన సంక్రాంతి పండుగ సంబరాలు

**మాజీ ఉపసర్పంచ్ ధారాయుగంధర్ ఆధ్వర్యంలో మరియు లైన్స్ క్లబ్,వాసవి క్లబ్ సంయుక్తంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు**

**దమ్మపేట జనవరి 10,( ప్రజా ప్రతిభ):**





భద్రాద్రి కొత్తగూడెం జిల్లాదమ్మపేట మండల కేంద్రంలో సంక్రాత్రి వేడుకలు రంగా రంగా వైభవంగా జరిగాయి దారా యుగంధర్, ఆధ్వర్యంలో వాసవి క్లబ్,లైన్స్ క్లబ్, సంయుక్త సారధ్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలలో గంగిరెద్దుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి భోగిమంటలు రంగురంగుల ముగ్గులతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా గడిపారు.ఈ సందర్భంగా సంక్రాంతి సంబరాల్లో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలు కనువిందు చేశాయి సుమారు 78 మంది మహిళలు ముగ్గుల పోటీలో పాల్గొని రంగురంగుల ముగ్గులతో తమ ప్రతిభను చాటారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజా, చిత్తలూరి ఉమా,దారా సుభాషిని,న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు పల్లె సంప్రదాయాలు ప్రజలను ప్రతిబిశీభించేలా సాగిన ఈ కార్యక్రమం దమ్మపేట ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.

# ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలబడాలి

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**అర్హులైన పేదలకు రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీనీ మోడల్ గా తీర్చిదిద్దుతాం**

**ఏప్రిల్ నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు**

**ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం/ఏదులాపురం, జనవరి10( ప్రజా ప్రతిభ ):**



పేద ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మంత్రి పొంగులేటి ఏదులాపురం మున్సిపాలిటీలో పర్యటించి బారుగూడెంలో 24 లక్షల 27 వేల రూపాయలతో, గొల్లగూడెంలో 37 లక్షల 20 వేల రూపాయలతో, నాయుడు పేటలో 44 లక్షల 50 వేల రూపాయలతో, నడిమితండ లో 77 లక్షల 10 వేల రూపాయలతో, జలగం నగర్ లో 29 లక్షల 30 వేల రూపాయలతో, ఆటోనగర్ లో 17 లక్షల 20 వేల రూపాయ లతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.అలాగే నాయుడు పేటలో 26 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన కమ్యూనిటీ హాల్ పునరుద్ధరణ పనులను, మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ వద్ద 7 లక్షల 40 వేల రూపాయలతో నిర్మించనున్న బస్ షెల్టర్ నిర్మాణ పనులకు, 24 లక్షల 30 వేల రూపాయలతో చేపట్టిన మహబూబాబాద్ క్రాస్ రోడ్డు జంక్షన్ అభివృద్ధి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేసారు. **మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ...**

ప్రజా ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల కాలంలో ఏదులపురం మున్సిపాలిటీ 19వ వార్డు గొల్లగూడెంలో 42 కోట్ల 26 లక్షల రూపాయలతో 14 అభివృద్ధి పనులు, పెద్దతండ గ్రామపంచాయతీలో అభివృద్ధికి సుమారు 14 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని అన్నారు.గత పాలకుల హయాంలో ప్రజలకు అవసరమైన మౌళిక వసతుల కల్పన పనులు చేయకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాబోయే సంవత్సరం కాలంలో ఏదులాపురం మున్సిపాలిటీ ను మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు. మున్నేరు భారీ వరదల నేపథ్యంలో ఇక్కడి ప్రజలు ఇబ్బందులు పడ్డారని, వర్షాకాలం నాటికి మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మిస్తామన్నారు. 20 ఏళ్లుగా ఆటోనగర్ ప్రాంతంలో మౌళిక వసతుల కల్పన లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారం రోజుల వ్యవధిలో మరో 2 రోడ్లు ఆటోనగర్ కు మంజూరు చేస్తామని, ప్రతి రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసే బాధ్యత తాను తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నెరవేరుస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. గత పాలకులకు పేదలకు ఇండ్లు అందించాలనే ఆలోచన రాలేదని , ఇందిరమ్మ ప్రభుత్వం మొదటి విడతలో 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేసిందని, రాబోయే మూడు విడతలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకతీతంగా అందిస్తామని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రతి సోమవారం ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. ఇంటి స్థలాలు లేని నిరుపేదలను ఎంపిక చేసి ప్రభుత్వ స్థలాలు ఎక్కడ అందుబాటు లో ఉన్నా కూడా పారదర్శకంగా పంపిణీ చేస్తామని అన్నారు. రాబోయే ఏప్రిల్ నెల నుంచి మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అబశ్రీశ్రీపేదల సంక్షమం, అభివృద్ధి కోసం కృషి చేసే ప్రభుత్వాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో ఆశీర్వదించాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఆర్ అండ్ బి ఎస్ ఈ యాకోబు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం రూరల్ మండల తహసిల్దార్ రాంప్రసాద్, మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం

**హాజరైన వివిధ హెూదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు**

**బోనకల్, జనవరి 10 ( ప్రజా ప్రతిభ):**

మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పీసీసీ , డిసిసి ఆదేశాల మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జీలు గా చిట్టి బాబు, డేవిడ్ ,నీలవేణి, సతీశ్ లు వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ నెల 30 వరకు ఈ కార్యక్రమాన్ని పల్లెల్లో నిర్వహించి ప్రతి ఇంటి మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను వారికి వివరించాలని, కాంగ్రెస్ పార్టీ నీ ఇంకా భలోపేతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాలి దుర్గారావు, పీసీసీ సభ్యులు, సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, రావినూతల గ్రామ సర్పంచ్ భూక్య బద్రునాయక్, గోవిందపురం ఏ గ్రామ సర్పంచ్ ఇస్రం కరుణ, మాజీ జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, గోవిందాపురం ఏ గ్రామ మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, కాంగ్రెస్ నాయకులు భాగం పాపారావు, పోటు వెంకటేశ్వర్లు, బోనకల్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు తోటపల్లి స్వామి, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ సర్పంచులు, గ్రామాల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టర్‌కు అలుమ్ని అచీవర్స్ అవార్డు

**2026 అవార్డు అందుకున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**హైదరాబాద్ బిట్స్ పిలాని గ్లోబల్ సమ్మిట్ లో అలుమ్ని అచీవర్స్ అవార్డును జిల్లా కలెక్టర్ కు ప్రధానం చేసిన మంత్రి శ్రీధర్ బాబు**






**ఖమ్మం, జనవరి 10( ప్రజా ప్రతిభ):**

ప్రపంచ స్థాయి విద్యా సంస్థ బిట్స్ పిలాని అందించే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్స్ ( వై ఏ ఏ ఏ ) 2026 ను ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అందుకున్నారు. శనివారం హైదరాబాద్ క్యాంపస్ బిట్స్ పిలాన్ ఇన్స్టిట్యూట్ నందు జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో యంగ్ అలమ్నస్ అచీవ్‌మెంట్ అవార్డ్ 2026 ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర సమాచార, సాంకేతికత, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్, పరిశ్రమలు, వాణిజ్యం, శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చేతులమీదుగా అందుకున్నారు. యువ వయసులోనే పరిపాలనా రంగంలో అసాధారణ ప్రతిభను ప్రదర్శిస్తూ, ప్రజాసేవలో నూతన ఆలోచనలతో కూడిన పాలన అందిస్తున్నందుకు గాను ఈ అరుదైన గౌరవానికి ఆయనను ఎంపిక చేసినట్లు బిట్స్ పిలాని అలుమ్ని రిలేషన్స్ కమిటి అధికారికంగా ప్రకటించింది. దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బిట్స్ పిలాని ప్రతి సంవత్సరం అత్యంత కఠినమైన ఎంపిక ప్రక్రియ ద్వారా కొద్ది మంది అలుమ్నీలకే ఈ అవార్డును ప్రదానం చేస్తుంది. విద్యాభ్యాసం పూర్తయ్యాక తక్కువ కాలంలోనే తమ రంగాల్లో విశేష విజయాలు సాధించి, సంస్థకు గర్వకారణంగా నిలిచిన అలుమ్నీలను గుర్తించి ఈ అవార్డును బిట్స్ పిలాని వారు అందిస్తున్నారు.

## 200 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు.**



**టేకులపల్లి,జనవరి 10 (ప్రజా ప్రతిభ) :**

టేకులపల్లి మండలంలోని దాస్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మంగళ్ తండా గ్రామంలోని పాయం వారి గుంపులో సుమారుగా 200 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ అధికారి జి. వెంకటకృష్ణ తన బృందంతో పట్టుకున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసామన్నారు. ఈ రేషన్ బియ్యం ఎవరిది అనేది గారి ఆప్తు చేసి పూర్తి సమాచారాన్ని సేకరిస్తున్నామని అన్నారు.. పేద ప్రజలకు అందించవలసిన రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతనంగా ఎన్నికైన సర్పంచులు, అధికారులు సమన్వయంతో

**పనిచేస్తేనే గ్రామాల అభివృద్ధి విజయవంతం అవుతుంది**

**- ఎమ్మెల్యే జారె**



**దమ్మపేట, జనవరి10 (ప్రజా ప్రతిభ):**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఈ దమ్మపేట మండల కేంద్రంలో జరుగుతున్న సెంటర్ లైటింగ్ పనులను పరిశీలించారు. ప్రజలకు మరింత సౌకర్యంగా ఉండేందుకు సెంట్రల్ లైటింగ్ పనులు నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్రీమతి పగడాల రమాదేవి ఆధ్వర్యంలో గ్రామంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పరిశీలించారు గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

# ఎదులాపురం మున్సిపాలిటీ పెద్దతండా

## 26వ వార్డులో త్రాగునీటి సంక్షభం

**ఖమ్మం 10 జనవరి (ప్రజా ప్రతిభ)**



ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని పెద్దతండా గ్రామం, 26వ వార్డులో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరా గత కొంతకాలంగా పూర్తిగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోజువారీ అవసరాలైన వంట, తాగునీరు, స్నానం వంటి పనులకు కూడా నీరు లేకపోవడంతో ప్రజలు ఇతర ప్రాంతాల నుంచి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రజలు తమ సమస్యను స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి గౌరవపూర్వకంగా తీసుకువచ్చారు. "మా నాయకత్వంపై మాకు పూర్తి విశ్వాసం ఉంది. ప్రజల కష్టాలను వారు తప్పకుండా అర్థం చేసుకుంటారు" అని స్థానికులు పేర్కొన్నారు. ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను గుర్తించి త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించబడితే ఈ వార్డు ప్రజలకు అది పెద్ద ఊరటగా మారుతుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. నిత్యజీవితంలో ఎదురవుతున్న కష్టాలు తొలగిపోతాయని, ప్రజలలో భద్రతా భావన పెరుగుతుందని చెబుతున్నారు. అంతేకాకుండా, ప్రజాప్రతినిధులపై మరింత విశ్వాసం బలపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో మున్సిపాలిటీ అధికారులు, మిషన్ భగీరథ విభాగం ఇంజనీర్లు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి, నీటి సరఫరా నిలిచిపోయిన కారణాలను పరిశీలించి త్వరితగతిన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పెద్దతండా -- 26వ వార్డు ప్రజల జీవనాధారమైన త్రాగునీరు సమస్యను అత్యవసరంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని వారు స్పష్టంగా పేర్కొంటున్నారు.

# గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలి

**- విబిజీ రామ్ జీ పథకం వల్ల గ్రామీణ పేదలు ఉపాధి కోల్పోపోయే ప్రమాదం.**

**- గ్రామీణ పేదలకు గ్రామీణ ఉపాధి హామీ పనిని కల్పించాలి**

**ములకలపల్లి, జనవరి 10, (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని మాదారం గ్రామంలో జరిగిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించాలని ఉపాధి పని దినాలు 200 రోజులకు పెంచాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో విబిజీ రామ్ జీ పేరు మార్చి గ్రామీణ పేదలకు ఉపాధికి దూరమయ్యే విధంగా పథకాన్ని తీసుకొని వచ్చి గ్రామీణ పేదలను తీవ్రంగా నష్టం చేస్తుందని ఆరోపించారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించి పేదలకు ఉపాధిగా ఉన్న చట్టాన్ని కోతలు పెడుతూ గ్రామీణ పేదలకు ఉపాధి కరువయ్యే విధంగా చర్యలు తీసుకోవడం సరైంది కాదని హెచ్చరించారు. గ్రామీణ ఉపాధి చట్టాన్ని పరిరక్షించేందుకు గ్రామీణ ప్రజలు పోరాటానికి సిద్ధం కావాలని తెలియజేశారు. గ్రామీణ పేదలకు రక్షణగా ఉన్న చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్రను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పని దినాలు 200 రోజులు పెంచాలని, రోజు కూలి ప్రతి మనిషికి 600 రూపాయలు కల్పించాలని, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లలో గ్రామీణ ఉపాధి పథకం బడ్జెట్ ను కేటాయించడం సరైనది కాదని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మచ్చా వెంకటేశ్వర్లు, రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, బి. చిరంజీవి, నిమ్మల వెంకన్న, ముదిగొండ రాంబాబు, బత్తుల వెంకటేశ్వర్లు, యాస నరేష్, జంగిలి వెంకటరత్నం, చంటి, నాగరత్నం, రాజేశ్వరి, భాస్కర్, మాలోత్ రావూజ తదితరులు పాల్గొన్నారు.




# జెండా పండుగ వేడుకను ఘనంగా నిర్వహించాలి

**గణతంత్ర దినోత్సవ వేడుకలో భాగంగా ప్రతి ఇంటి పైన భారత దేశపు జెండా ఎగరవేయాలి**

**మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**ఎర్రుపాలెం, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**



ఎర్రుపాలెం మండలం స్థానిక సర్దార్ జమలాపురం కేశవరావు మొమోరియల్ కళాశాల నందు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన ఏర్పాటుచేసిన జెండా పండుగ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఇన్చార్జులుగా నియమితులైన దుంప వెంకటేశ్వర రెడ్డి, బిట్ర ఉద్దండయా, కోన వీరా రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు హాజరయ్యి అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జెండా పండుగ కార్యక్రమం ఉంటుంది. కావున ఎర్రుపాలెం మండలంలో ప్రతి ఒక్క గ్రామంలో ప్రతి ఒక్క ఇంటికి కాంగ్రెస్ పార్టీ జెండా కట్టాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పై కేంద్రంలో బీజేపీ పార్టీ చేస్తున్న కుట్రలను తీవ్రంగా వ్యతిరేకించారు. మండలంలో ని ప్రతి ఒక్క కార్యకర్త ప్రతి ఒక్క నాయకులు వారి వారి గ్రామాలలో జెండా పండుగను ఘనంగా నిర్వహించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, టీపీసీసీ నాయకులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అద్యక్షులు వెజెండ్ల సాయి కుమార్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, మార్కెట్, ఆత్మ కమిటీ డైరెక్టర్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం

# నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారే




**అశ్వారావుపేట, జనవరి 10 (ప్రజా ప్రతిభ) :**

అశ్వారావుపేట పట్టణ పరిధిలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్ నందు తెలంగాణ గ్రామీణ వైద్యుల సంక్షమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన క్యాలెండర్ ను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణలో గ్రామీణ వైద్యుల సేవలు అత్యంత కీలకమైనవి అని ప్రశంసించారు. మారుమూల గ్రామాలలో అత్యవసర సమయాల్లో ప్రజలకు తక్షణ సేవలు అందిస్తూ ప్రాణాలు కాపాడుతున్న గ్రామీణ వైద్యులు సమాజానికి చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని చిన్నచిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పోషకాహారం ముఖ్యమైన వైద్య పరీక్షలు వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించడంలో గ్రామీణ వైద్యులు మరింత ముందడుగు వేయాలని కోరారు. ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల బలోపేతానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమం ఆర్ఎంపి అశ్వారావుపేట మండల అధ్యక్షులు ఎస్కే ఉస్మాన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అసోసియేషన్ జిల్లా బాధ్యులు మాట్లాడుతూ ఐ ఎం సి దాడులు ఎక్కువ అయ్యాయని, ఆర్ఎంపీల వైద్యాలు చేసే పరిస్థితి కూడా ఉండదని, దీనికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, సుంకవల్లి వీరభద్రం, మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు మరియు ఆర్ఎంపి వైద్యులు పాల్గొన్నారు.




## మాంజాలపై నిషేధం

# ఎవరు తీసుకొచ్చి అమ్మిన కఠిన చర్యలు

**- సిఐ మురళి**



**ముదిగొండ, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

ముదిగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ మురళి ఆదేశాల మేరకు శనివారం మండలంలోని పలు కిరాణా, ఫాన్సీ షాపులలో చైనా మాంజా అమ్మకాలపై ఆకస్మిక తనిఖీలు చేశారు. చైనా మాంజా అమ్మకం నేరమని, అమ్మినచో చట్ట ప్రకారం చర్య తీసుకుంటామని వారికి తెలియజేశారు.

## ముదిగొండ పోలీస్

# స్టేషన్లో సెల్ ఫోన్‌లో రికవరీ

**- సీఐ మురళి ఆదేశాల మేరకు సిఐఆర్ పోర్టల్ ద్వారా ఐదు సెల్ ఫోన్ల రికవరీ**

**- హర్షం వ్యక్తం చేసిన ముదిగొండ ప్రజలు**

**ముదిగొండ, జనవరి 9 (ప్రజా ప్రతిభ):**




ముదిగొండ మండలంలోని వివిధ గ్రామాల్లో చెందిన పలువురు నిమిత్తం పోగొట్టుకున్న సెల్ ఫోన్లు పై సెల్ ఫోన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆదేశాలతో కేఆర్ ఫోటోలు ద్వారా ఐదు సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితులకు అప్పగించారు. అప్పగించిన కార్యక్రమంలో ఎస్సైలు హరిత కృష్ణ ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 'ప్రజా ప్రతిభ' కథనానికి స్పందన

**ఆళ్లపల్లి మండలంలో ఎరువుల దుకాణాలపై అధికారుల తనిఖీలు**




**ఆళ్ళపల్లి/గుండాల, జనవరి10, ప్రజా ప్రతిభ:**

ఆళ్లపల్లి మండల కేంద్రంలో శనివారం ఎరువుల దుకాణాలపై అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో ఉన్న ఎరువుల స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. మండలవ్యాప్తంగా ప్రస్తుతం 1250 బస్తాల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నట్లు అధికారులు తెలిపారు. రైతులు తమ పంటలకు సంబంధించిన విత్తనాల బిల్లుల ఆధారంగా అవసరమైనంత ఎరువులను ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే కొనుగోలు చేసి తప్పని సరిగా రసీదు పొందాలని సూచించారు. ఎవరైనా అధికృత ఎరువుల డీలర్లు ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువకు ఎరువులను విక్రయించినట్లు గుర్తిస్తే, ఎరువుల నియంత్రణ చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు లైసెన్స్ రద్దు చేసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. కావున డీలర్లు ఎమ్మార్పీకి మించి ధరలు వసూలు చేయరాదని స్పష్టం చేశారు.

రైతులు ఎవరైనా అధిక ధరలు వసూలు చేసినట్లు గమనిస్తే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.



ప్రజా ప్రతిభ

**యూరియా 1000..గ్రోమోర్ 2000..**

**ఆళ్లపల్లి ఫెర్టిలైజర్ షాపుల అక్రమ దోపిడీ**

**రైతులను బెదిరించి దోచుకుంటున్న**

**ఫెర్టిలైజర్ వ్యాపారులు -- లైసెన్స్ రద్దుకు డిమాండ్**

ఆళ్ళపల్లి,గుండాల జనవరి09 ప్రజా ప్రతిభ

ఆళ్లపల్లి మండల కేంద్రంలోని ఫెర్టిలైజర్ షాప్ సెట్లు రైతులను నిస్సహాయులను చేసి నట్టేట ముంచుతున్నాయి. ప్రభుత్వ ధరలను పూర్తిగా బేఖాతరు చేస్తూ యూరియా ముందుకట్టను రూ.750 నుంచి రూ.1000 వరకు వసూలు చేస్తూ, గ్రోమోర్ 20:20 ఎరువును ఒక్క ముందుకట్టకు రూ.2000 చొప్పున అమ్ముతూ రైతులపై అక్రమ భారం మోపుతున్నారు. అంతేకాక పురుగుమందులను కూడా ఇష్టారాజ్యంగా అధిక ధరలకు విక్రయిస్తూ రైతులను బెదిరించి మోసం చేస్తున్నారని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పంటకాలంలో ఎరువుల కోసం షాపుల చుట్టూ తిరుగుతున్న రైతుల బలహీనతను అవకాశంగా మార్చుకుని కొందరు వ్యాపారులు దోపిడీకి పాల్పడటం అమానుషమని ప్రజలు మండిపడుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఈ అక్రమాలకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. రైతుల శ్రమను దోచుకుంటున్న ఈ ఫెర్టిలైజర్ షాప్ సెట్లపై వెంటనే కఠిన చర్యలు తీసుకుని వారి ఫెర్టిలైజర్ లైసెన్సులను రద్దు చేయాలని రైతులు, ప్రజలు గట్టిగా డిమాండ్ చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆళ్లపల్లి మండలంలోని అక్రమ ఎరువుల వ్యాపారులపై ఉక్కుపాదం మోపకపోతే రైతుల ఆగ్రహం ఉవ్వెత్తున ఎగసిపడే పరిస్థితి తప్పదని హెచ్చరిస్తున్నారు.

## వైరా మున్సిపాలిటీ మూడో వార్డులో

# బీసీ రిజర్వేషన్లు పోటీకి పర్సా వెంకట్ గౌడ్...

**గతంలో ఒకసారి ఎంపీటీసీగా బరిలో నిలిపిన పర్సా వెంకట్ గౌడ్..**

**పర్సా వెంకట్ గౌడ్ బరిలో ఉంటేనే మంచిదని కోరుకుంటున్న వార్డు ప్రజలు...**

**జిల్లా నాయకులకు అత్యంత సన్నిహితుడు... నమ్మకమైన వ్యక్తి...**



**వైరా జనవరి 9 ( ప్రజా ప్రతిభ)**

మున్సిపాలిటీ ఎన్నికలు రానున్న నేపథ్యంలో వైరా మున్సిపాలిటీ మూడో వార్డులో పర్సా వెంకట్ గౌడ్ బరిలో నిలువనున్నారు. సామాజిక స్పృహ చైతన్యం కలిగిన వ్యక్తులకు ఈసారి



అవకాశం ఇచ్చే పరిస్థితులు ఉన్నాయని రాజకీయాలపై సామాజిక పరిస్థితులపై ఆసక్తి అనుభవం కలిగిన వ్యక్తుల వైపే కాంగ్రెస్ పెద్దలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తుంది ఇందులో భాగంగా మూడో వార్డులో పదవుల్లో లేనప్పటికీ వార్డులో ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కుటుంబానికైనా ఎటువంటి సర్టిఫికెట్లు కావాలన్నా ఏదైనా గవర్నమెంట్ ఆఫీసుల్లో పనులు కావాలన్నా తన సొంత పని లాగా భావించి తన యొక్క సమయాన్ని వెచ్చించి వారి యొక్క సమస్యలను పరిష్కరిస్తూ వార్డులో ముందుకు దూసుకెళ్తున్నారు మంచితనం నేర్పరితనం ఉండటంతో ఎటువంటి బెషజాలు లేకుండా వార్డులో ఉన్నటువంటి అందరి వ్యక్తులతో అన్నా తమ్ముడు అనుకుంటూ బాబాయ్ పిన్ని అనుకుంటూ తాతావా అనుకుంటూ అందర్నీ ఆప్యాయంగ పలకరించుకుంటూముందుకు వెళ్తారు ఏది ఏమైనప్పటికీ మున్సిపల్ ఎన్నికలు నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో వార్డు నుంచి బరిలో దిగటానికి అన్ని లక్షణాలు ఉన్నాయని వార్డు బీసీ రిజర్వేషన్ అయితే కాంగ్రెస్ పెద్దలు టికెట్ ఇచ్చి బరిలో నిలపాలని పేద ప్రజలకు న్యాయం చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అందుట్లో మేము భాగం కావటం మా అదృష్టమని తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికలలో

# కాంగ్రెస్ జెండా రెపరెపలాడాలి... ఎమ్మెల్యే జారే

**క్రమశిక్షణ సమన్వయంతో ఐక్యంగా పనిచేస్తే గెలుపు మనదే**

**మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు సునాయాసం**

**అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ**

**అశ్వారావుపేట, జనవరి 10 (ప్రజా ప్రతిభ) :**

అశ్వారావుపేట మేజర్ గ్రామపంచాయతీ నుండి అశ్వారావుపేట , పేరాయిగూడెం, గుర్రాల చెరువు మూడు గ్రామపంచాయతీలు కలిపి ఒక నూతన మున్సిపాలిటీగా అవతరించిన నేపథ్యంలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమన్వయంతో ముందుకు సాగాలని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట కోనేటి బజారులో ని సత్య సాయి బాబా కళ్యాణ మండపం లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. ప్రతీ కార్యకర్త ప్రజల మధ్య ఉండి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షమ పథకాలను ఇంటింటికీ తీసుకువెళ్లాలని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ముఖ్యంగా పేద మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడుతున్న పథకాలపై అవగాహన కల్పించడం ద్వారా పార్టీకి బలమైన మద్దతు ఏర్పడుతుంది అని తెలిపారు. అలాగే కార్యకర్తల ఐక్యత క్రమశిక్షణ సమన్వయంతో కూడిన పనితీరే విజయానికి నాంది అని దిసానిర్దేశం చేశారు. ప్రతి వార్డు స్థాయిలో బూత్ కమిటీలను బలోపేతం చేసి ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందనే నమ్మకాన్ని కల్పించాలని అన్నారు. నూతన మున్ని మున్సిపాలిటీ అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అశ్వారావుపేట ప్రజల ఆశీర్వాదాలతో ఘనవిజయం సాధిస్తామని ఎమ్మెల్యే భీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## వంద పడకల ఆసుపత్రిని

# ప్రారంభోత్సవం చేయనున్న డిప్యూటీ సీఎం

**ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న వంద పడకల ఆసుపత్రి**

**వంద పడకల హాస్పిటల్ ను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**మధిర, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

మధిర పట్టణంలో రెండో డివిజన్ నందు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో నూతనంగా నిర్మితమైన వంద పడకల హాస్పటల్ ఈనెల 16న ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈనెల 16న ప్రారంభం కానున్న మధుర వంద పడకల ఆసుపత్రి ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని రకాల సదుపాయాలతో నిర్మాణమై ఉండి ఈ నెల 16వ తారీఖున ప్రారంభం కానుంది ఈ ఆసుపత్రిని తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొని ఆసుపత్రిని ప్రారంభోత్సవం చేయనున్నారు అని మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు , మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్రా ఉద్దండయ్య, డివిజన్ కమిటీ అధ్యక్షుడు షేక్ బాజీ బొల్లెద్దు రాజేంద్ర, సజ్జ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు తదితరులు నాయకులు పాల్గొన్నారు.




# సర్పంచుల ఫోరం అధ్యక్షులు దోడ రంజిత్ జన్మదిన వేడుకలు

**నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ ఆశీర్వచనం**

**రాయికల్, జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

కోరుట్ల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దోడ రంజిత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ని కలిసి పూల మొక్కను అందజేసి ఆశీర్వాదం తీసుకున్న సర్పంచ్ రంజిత్ రెడ్డి, జన్మదినం సందర్భంగా నర్సింగ్ రావు రంజిత్ రెడ్డి గారిని శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా రంజిత్ రెడ్డి ని ప్రజ సేవలో మరింతగా రాణించాలని ఆకాంక్షంచారు . ఈ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వాడి చంద్రశేఖర రావు, కోరుట్ల మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మాజీ జిల్లా గ్రంధాలయం సంస్థ డైరెక్టర్ సురేష్ గౌడ్,ఏనుగు రాకేష్ రెడ్డి, అయిలాపూర్ గ్రామ సర్పంచ్ రామకృష్ణ, పల్లపు అశోక్,గంగాధర్ గౌడ్, మోహన్ రెడ్డి, తోట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాయికల్ పట్టణ బీజేపీ ఆధ్వర్యంలో శివాలయంలో ఓంకార జపం,పంచాక్షరి నామం



**రాయికల్, జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

సుప్రసిద్ధ సోమనాథ్ ఆలయం పై 1025 జనవరిలో గజనీ మహమ్మద్ అత్యంత క్రూరమైన దాడి చేసి ఈ ఏడాది 2026 నాటికి 1000 సంవత్సరాలు.భారతీయ చరిత్రలో అత్యంత పవిత్రమైన ఆలయాన్ని ధ్వంసం చేసినప్పటికీ, ఎంతోమంది అవిరళ కృషి ఫలితంగా నేడు సోమనాథ్ ఆలయ వైభవం ప్రపంచవ్యాప్తంగా వెలుగొందుతోంది.ఆలయ పునరుద్ధరణలో కీలక ఘట్టం 1951లో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ చేతుల మీదుగా ఆలయ పునర్నిర్మాణం జరిగి నేటికీ 75 ఏళ్లు (అమృతోత్సవం) పూర్తవుతుంది. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ఓంకార జపం చేస్తూ పంచాక్షరి నామాన్ని సామూహికంగా జపం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు కురుమ మల్లారెడ్డి, ఆలయ నిర్వాహకులు ఏనుగందుల రమేష్, ప్రధాన కార్యదర్శి కునరపు భుమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్ అల్లే నరసయ్య , తోకల శంకర్,నాయకులు బొడుగం శ్రీకాంత్ రెడ్డి,సామల సతీష్, శ్రీగద్దె సుమన్, కైరం సుదర్శన్, కట్కం కిషోర్ , దాసరి సంతోష్, సదుల అశోక్, తిరుకోవెల సురేందర్, సందెల అభి,నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్**



**రామగుండం జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో పార్టీలో చేరికలు జోరుగా కొనసాగుతున్నాయిరామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ సమక్షంలో మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్ అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు పార్టీలో చేరిన అనంతరం కన్నూరి సతీష్ పలువురు కీలక కాంగ్రెస్ నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొంతల రాజేష్ ను కలిసి రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. అలాగే మాజీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామిని కలిసి పార్టీ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కన్నూరి సతీష్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ నాయకత్వంలో ప్రభుత్వ సంక్షమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు

## రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్‌కి ధన్యవాదాలు

**పేదల సంక్షమమే ధ్యేయం ఇచ్చిన**

**మాట నిలబెట్టుకోవడం మన నాయకుడి నైజం**

**రామగుండం జనవరి 10 (ప్రజా ప్రతిభ)**



రామగుండం నియోజకవర్గ ప్రియతమ నాయకులు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ చొరవతో డివిజన్ అధ్యక్షులు యం.డీ నాజీముద్దీన్ ఆధ్వర్యంలో పాత 7వ డివిజన్ (ప్రస్తుత 4వ డివిజన్) పరిధిలో సొంతింటి కల కంటున్న 13 మంది అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి, వారి జీవితాల్లో వెలుగులు నింపారు మన ఎమ్మెల్యే స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు గార్ల చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ ఇస్తుండడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పేదల కష్టాలను గుర్తించి, పారదర్శకంగా ఇళ్లను కేటాయించినందుకు డివిజన్ ప్రజల పక్షన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన ఎండీ నాజీముద్దీన్

## ఇందిరమ్మ చీరల పంపిణీ

**రాయికల్, జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

రాయికల్ మండలంలోని కుమ్మరిపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ శనివారం గ్రామ పంచాయతీ ఆవరణలో ఘనంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ గుమ్మడి సంతోష్ ఉపసర్పంచ్ కొడిమ్యాల శేఖర్ గ్రామ పంచాయితీ సిబ్బంది మహిళలు ఉన్నారు.



## మంత్రుల సభ నేపథ్యంలో
## గోదావరిఖనిలో కట్టుదిట్టమైన పోలీస్ బందోబస్త్
### గోదావరిఖని ఏసిపి ఎం రమేష్ కమిషనరేట్





**రామగుండం జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న బహిరంగ సభ కు మంత్రులు ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్న నేపథ్యంలో బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీస్ అధికారులు, సిబ్బందికి రాజ్యలక్ష్మి గార్డెన్స్ మార్కండేయ కాలనీ లో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ సమగ్ర బ్రీఫింగ్ నిర్వహించారు ఈ సందర్బంగా ఏసీపీ మాట్లాడుతూ సభా ప్రాంగణంలో వేదిక, పబ్లిక్ గ్యాలరీ, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల ఎంట్రీ -- ఎగ్జిట్ మార్గాలు, వి ఐ పి, పబ్లిక్ వాహనాల పార్కింగ్, హెలిప్యాడ్, సభకు హాజరు అయ్యే వారికోసం ఏర్పాట్లు చేసిన భోజనాల ప్రాంతంలో, తదితర భద్రత ఏర్పాట్లపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సభ ప్రశాంతంగా సాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో విధులు నిర్వహించాలని ఏసీపీ సూచించారు ఈ కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు,లింగమూర్తి, మంథని సీఐ బి. రాజు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ దామోదర్, శ్రీనివాస్, ఎస్ ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఇంద్రేశం మున్సిపాలిటీలోలే అవుట్ రోడ్డు కబ్జా
### కాలనీ వాసుల ఇబ్బందులు



**పటాన్చెరు, జనవరి 10(ప్రజా ప్రతిభ):**

సంగారెడ్డి జిల్లా పటాన్ చేరు మండలం ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని పార్వతి పురం సర్వే నంబర్162 నుండి 181లో ఉన్న లేఅవుట్‌లో గల 25 ఫీట్ల వెడల్పు లే అవుట్ రోడ్డు ని కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేపట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది.సుమారు ఎనిమిదేళ్ల క్రితం లేఅవుట్‌లోని ప్రధాన రహదారిపై కొందరు వ్యక్తులు అక్రమంగా నిర్మాణం చేపట్టారని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. అప్పట్లో ఈ ప్రాంతం గ్రామ పంచాయతీ పరిధిలో ఉండటంతో, నిబంధనలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ ఆ అక్రమ నిర్మాణానికి ఇంటి నంబర్ కూడా జారీ చేయడం గమనార్హం.లే అవుట్ రోడ్డు పూర్తిగా మూసివేయడంతో కాలనీలో నివసించే ప్రజలు రోజువారీ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర వాహనాల రాకపోకలకు కూడా అడ్డంకి ఏర్పడుతోందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.లేఅవుట్‌లోని రోడ్డు పై అక్రమంగా నిర్మాణం చేపట్టిన వారిపై మున్సిపల్ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలను తొలగించి ప్రజలకు లో అవుట్ రోడ్డు అందుబాటులోకి తీసుకురావాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.

## రెండున్నర లక్షల రూపాయల విలువైన
## ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్చెరు,జనవరి10(ప్రజా ప్రతిభ):**

ఆపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీకి చెందిన చెన్ బసప్ప గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు జిఎంఆర్ ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రెండు లక్షల 50 వేల రూపాయల విలువైన ఎల్‌ఓసిని శనివారం సాయంత్రం పటాన్చెరు లోని తన కార్యాలయంలో బసప్ప కుటుంబ సభ్యులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నగేష్ యాదవ్, నర్సింలు, రాజన్ సింగ్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతికి ఊరెళ్తున్నారా..
# అయితే ఈ ముందస్తు జాగ్రత్తలు తీసుకోండి

**ఎర్రుపాలెం, జనవరి 10 (ప్రజా ప్రతిభ)**







సంక్రాంతి పండుగ పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.'సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు పోలీసులు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలి.

**సంక్రాంతికి ఊరెళ్లే వారికి పోలీసుల సూచనలు..**

ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చు కోవాలి. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలి. విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదు.బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్లాలి. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలి.ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలి. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకుంటే ఉత్తమం.బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితం. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వెలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తం. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిది. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదు.ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలి. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలి. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలి అవసరమైతే వద్ద నంబర్ కి ఫోన్ చేసి పోలీసు వారికి వివరాలు తెలియ పరచాలి.

# శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ గదుల కిరాయి వేలం

## - పలువురి కైవసం

**రాయికల్, జనవరి 10 (ప్రజా ప్రతిభ)**



రాయికల్ పట్టణంలో గల శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం యొక్క దుకాణముల కిరాయి బహిరంగ వేలములు జగిత్యాల డివిజన్ పరిశీలకులు రాజమొగిలి పర్యవేక్షణలో శనివారం నిర్వహించగా కాలపరిమితి 01-02-2026 నుండి 31-01-2029 వరకు అనగా 3 సంవత్సరాలకు గానుషాప్ నెంబర్. 1 తాటిపాముల జ్ఞానేశ్వర్ 9900/- లకుషాప్ నెంబర్. 2 కాముని నరేష్ 9150/- లకుషాప్ నెంబర్. 3 పారుపాటి ప్రేమ్ సాగర్ 11200/- లకుషాప్ నెంబర్. 4 చౌడారపు సతీష్ 11700/- లకుషాప్ నెంబర్. 05 సిరిపురం మల్లేశ్ 11500/- లకుషాప్ నెంబర్ 06 కాడ భూమయ్య 11700/- లకు హెచ్చుపాట పాడి నెల వారి కిరాయికి దక్కించుకున్నారు. ఇట్టి కార్యక్రమం లో ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి ముద్దం విక్రమ్ గౌడ్, ధర్మకర్తలు: గణేష్, రాజేందర్, దేవాదాయ శాఖ సిబ్బంది: శివకేశవ్, రవీందర్, సతీష్ శర్మ, పద్మ, మల్లారెడ్డి పాల్గొన్నారు.

# అభినయ కల్చరల్ ఆర్ట్స్ 43వ కళాఉత్సవాలు సందర్భంగా

## 11వ డివిజన్ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు
## పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్,
## మాజీ కార్పొరేటర్ పెద్దేల్లి ప్రకాష్ తేజస్విని



**రామగుండం జనవరి 10 (ప్రజా ప్రతిభ)**



గోదావరిఖని లో అభినయ కల్చరల్ ఆర్ట్స్ 43వ కళాఉత్సవాలు సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు హాజరైన ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాగూర్, మాజీ కార్పొరేటర్ పెద్దేల్లి ప్రకాష్ తేజస్విని అభినయ కల్చరల్ ఆర్ట్స్ 43వ కళాఉత్సవాలు సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 11వ డివిజన్ మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించారు. గోదావరిఖని శ్రీ కోదండ రామాలయం మైదానంలో నిర్వహించిన ఈ ముగ్గుల పోటీలను ఆ డివిజన్ మాజీ కార్పొరేటర్ పెద్దేల్లి తేజస్విని ప్రకాష్ లు ప్రారంభించగా, మహిళలు ఉత్సాహంగా పాల్గొని వారికి కేటాయించిన స్థలంలో వివిధ రకాల ముగ్గులను వేసి రంగులతో వాటిని అందంగా తీర్చిదిద్దారు. కాగా ముగ్గుల పోటీల పోటీలకు ఆపిల్ కిడ్స్ కరస్పాండెంట్ గాలి సునీత, లయన్స్ క్లబ్ మగువ సెక్రటరీ శశికళ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించి, ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సలేషన్ బహుమతులను ప్రకటించారు. కాగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రామగుండం ఎమ్మెల్యే సతీమణి మానాలి ఠాకూర్ హాజరై సంక్రాంతి ముగ్గులను అందంగా వేసిన మహిళలను అభినందించారు. అలాగే ముగ్గుల పోటీలలో ప్రథమంగా నిలిచిన వారికి మిక్సి గ్రైండర్,ద్వితీయంగా నిలిచిన వారికి పట్టు చీర,మూడవ స్థానంలో నిలిచిన వారికి ఐరన్ బాక్స్, కన్సలేషన్ కు కేటిల్ తోపాటు ముగ్గులు వేసిన మహిళలందరికీ బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా మనాలి ఠాకూర్ మాట్లాడుతూ మన పండుగ సాంప్రదాయాలను ఈతరం వారికి తెలియపర్చాల్సిన అవసరం ఉందన్నారు. అభినయ కల్చరల్ ఆర్ట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు రేణుకుంట్ల రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్పి సరోజ, కందునూరి రామస్వామి, బొమ్మ ప్రభాకర్, కాలనీ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జిఎంఆర్‌ను కలిసిన పటాన్చెరు తాసిల్దార్ హరిబాబు

**పటాన్చెరు,జనవరి10(ప్రజా ప్రతిభ):**



పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు మండల తహసిల్దారుగా బదిలీపై వచ్చిన హరిబాబు శనివారం సాయంత్రం పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ.. వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ సూచించారు.

# ముఖ్యమంత్రి మేడారం పర్యటనకు సన్నాహాలు

## సీఎం కార్యక్రమానికి సంబంధించిన పనుల్లో అధికారులు నిమగ్నం.

## శాంతి భద్రతలు, బందోబస్తు, ప్రోటోకాల్‌పై ప్రత్యేక దృష్టి.




**ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 10, (ప్రజా ప్రతిభ):**

ఈ నెల 18న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేడారానికి రానున్న నేపథ్యంలో, ఆయన పర్యటనకు సంబంధించిన ఏర్పాట్ల పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. సీఎం కార్యక్రమం ఎలాంటి లోపాలు లేకుండా సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలు చేపట్టింది.ఈ నేపథ్యంలో మేడారంలో కొనసాగుతున్న ఆదివాసీ మ్యూజియం, ఆర్‌టీసీ పార్కింగ్ స్థలాలు, టెంట్ సిటీ పనులను జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర, జిల్లా ఎస్పీ రామ్‌నాథ్ కేకన్, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రాలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని అన్ని పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తగిన సూచనలు చేశారు.అలాగే ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా శాంతి భద్రతలు, బందోబస్తు ఏర్పాట్లు, ప్రోటోకాల్‌కు సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ అధికారులను నియమించినట్లు తెలిపారు. సీఎం పర్యటన సురక్షితంగా, క్రమబద్ధంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా యంత్రాంగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# మహిళా సంఘాల స్టాల్స్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సీతక్క..





**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 10 ( ప్రజా ప్రతిభ)**

ఇందిరా మహిళా శక్తి ద్వారా మేడారం జాతర సందర్భంగా జీవనోపాధి కోసం మహిళా సంఘాల వారికి స్టాల్స్ ఏర్పాటు చేయగా రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క పాల్గొని ప్రారంబించారు.ములుగు మండలం పరిధిలోని ఇంచార్ల క్రాస్,జంగాలపల్లి క్రాస్, ఎర్రి గట్టమ్మ ప్రాంతాల్లో మహిళా సంఘాల చేత ఏర్పాటు చేసిన వివిధ రకాల వ్యాపార స్టాల్స్ ను రాష్ట్ర మంత్రి సీతక్క ప్రారంబించారుగ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఇంచర్ల ఎర్రిగట్టమ్మ వద్ద ఏర్పాటు చేసిన టీ స్టాల్,జంగాలపల్లి క్రాస్ వద్ద బొంగు చికెన్,నాటు కోళ్లఅమ్మకం,కూరగాయలు,పండ్లు విక్రయించే స్టాల్స్ మంత్రి సీతక్క ప్రారంభించి జాతర భక్తులకు స్వయంగా టీ విక్రయించారు.అదే విధంగా జాకారం,మల్లంపల్లి లో ఏర్పాటు చేసిన డైరీ పార్లర్‌కిరణం స్టాల్, టి స్టాల్ ఒ కిరణం స్టాల్స్ మంత్రి సీతక్క చేతుల మీదుగా ప్రారంబించారు.జాతరతో పాటు అన్ని ప్రధాన రూట్లలో మహిళా సంఘాల చేత స్టాల్స్ చేసే వారికి ఆర్ధిక అబివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా సహకారం అందిస్తుందని మంత్రి సీతక్క తెలిపారు.మహిళలు స్వయం ఉపాధితో బలోపేతం కావాలని ,జాతర వంటి పెద్ద అవకాశాలను ఆదాయ వనరులుగా మార్చుకోవాలని మంత్రి సీతక్కపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు,అదనపు డి ఆర్ డి ఓ గొట్టే శ్రీనివాస్, డీపీఎం గడ్డం శ్రీనివాస్, ఏపిఎం శ్రీనివాస్,మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# 19న సీఎం టూర్ సక్సెస్ చేయాలి

## రాష్ట్ర మంత్రి సీతక్క

## - మున్సిపాలిటీ ఎన్నికల్లో 20వార్డులు గెలుచుకోవాలి

## - ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య నాయకులతో సమావేశం

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 10, (ప్రజా ప్రతిభ)**



అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరుగనున్న మేడారం మహాజాతర ప్రారంభోత్సవానికి ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయవంతం చేయడానికి కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షమశాఖా మంత్రి సీతక్క స్పష్టం చేశారు. శనివారం ములుగు లోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మేడారంలో అభివృద్ధి పనులు చేపట్టగా పనులు పూర్తిచేసుకొని ముఖ్య మంత్రి చేతులమీదుగా పున:ప్రారంభించుకుందామన్నారు. కాంగ్రెస్ ముఖ్య నాయకులు ఆలయ ప్రారంభోత్సవానికి హాజరై సమ్మక్క సారలమ్మలను దర్శించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి రానున్న మన్సిపాలిటీ ఎన్నికల్లో ములుగులో 20వార్డులు గెలుచు కోవడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డ ప్రతీ ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, పంచాయతీరాజ్ రాష్ట్ర డైరెక్టర్ బైరెడ్డి భాగవాన్ రెడ్డి, మండల, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్పెషల్ క్యాంపులు జిల్లా వ్యవసాయ అధికారి ఉష

**(షాబాద్ ప్రజా ప్రతిభ జనవరి 10)**



జిల్లా వ్యవసాయ అధికారి ఉష మేడం ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం మన షాబాద్ మండలంలో నాగర్ కుంట, షాబాద్, బోడంపాడు, అంతారం, నాగర్ గూడ, చందనవల్లి గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ స్పెషల్ క్యాంపులు నిర్వహించడం జరిగినది. నాగర్ కుంట గ్రామంలో మండల వ్యవసాయ అధికారి దండెం. విజయచంద్ర సందర్శించి, వ్యవసాయ విస్తరణ అధికారీ ఎ.గాయత్రి తో రైతులకు, పట్టాకల్గిన ప్రతి రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవలని, రైతు రిజిస్ట్రేషన్ నమోదు ద్వారా కేంద్ర - రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు, రైతులకు పిఎం కిసాన్ పథకం సహాయానికి ఫార్మార్ ఐడీ తప్పనిసరి, ఫసల్ బీమా, సబ్సిడీలు, రుణాలు మరియు ఇతర ప్రభుత్వ వ్యవసాయ పథకాలు అందుతాయి రైతులు వీలైనంత త్వరగా మీ సమీప మీసేవ కేంద్రాలు లేదా వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)ని సంప్రదించి రైతు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోవాలని తెలియజేయడం జరిగినది. నాగర్ కుంట గ్రామంలో ఉప- సర్పంచి బుగ్గరాములు, రైతులు పాల్గొన్నారు, అదేవిధంగా వివిధ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు.. శివతేజ, మౌనిక, లిఖిత, గీత, రాజేశ్వరి ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు చేశారని, అలాగే మండలంలో సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్స్ వద్ద యూరియా అవసరమైన నిల్వలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని, రైతులు యూరియా కోసం ఆధార్, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ తో వచ్చి సొసైటీలు మరియు ప్రైవేట్ డీలర్ల వద్ద తీసుకోవాలని, మండల వ్యవసాయ అధికారి దండెం విజయచంద్ర సూచించారు.

# హైడ్రా భారీ ఆపరేషన్.. మియాపూర్‌లో రూ. 3,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి స్వాధీనం..!

**శేరిలింగంపల్లి జనవరి 10,(ప్రజా ప్రతిభ) :**





హైదరాబాద్ నగరంలో చెరువులు, ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రా మియాపూర్ ప్రాంతంలో అత్యంత విలువైన భూమిని కాపాడింది.మియాపూర్ విలేజ్ పరిధిలోని మక్తా మహబూబ్‌పేటలో సాగుతున్న భారీ కబ్జా యత్నాలను హైడ్రా అధికారులు భగ్నం చేశారు. తాజాగా చేపట్టిన ఈ ఆపరేషన్ ద్వారా సుమారు 15 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్నారు. బహిరంగ మార్కెట్ ధర ప్రకారం ఈ భూమి విలువ 3 వేల కోట్ల రూపాయలకు పైగా ఉంటుందని అంచనా.మియాపూర్ మక్తా మహబూబ్‌పేటలోని సర్వే నంబర్ 44 లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతోందని గతంలోనే 'హైడ్రా ప్రజావాణి'కి ఫిర్యాదులు అందాయి. ఈ నేపథ్యంలో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. నిజానికి గతంలోనే ఇదే సర్వే నంబర్‌లో ఉన్న 5 ఎకరాల భూమిని హైడ్రా స్వాధీనం చేసుకుంది. అలాగే మియాపూర్ -- బాచుపల్లి ప్రధాన రహదారికి సమాంతరంగా ఉన్న చెరువు కట్టపై నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 18 షట్టర్లను కూడా అధికారులు గతంలోనే తొలిగించారు.ఇటీవల మక్తా మహబూబ్‌పేట భూములకు సంబంధించి జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లు, సంబంధిత సబ్ రిజిస్ట్రార్ సస్పెన్షన్ ఉదంతాల నేపథ్యంలో హైడ్రా మరోసారి లోతైన విచారణ చేపట్టింది. సర్వే నంబర్ 44 లోని సుమారు 43 ఎకరాల ప్రభుత్వ భూమిని తప్పుడు పత్రాల సాయంతో కబ్జా చేసేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నట్లు అధికారులు నిర్ధారించుకున్నారు. ముఖ్యంగా సర్వే నంబర్ 159 కి చెందిన పత్రాలను చూపిస్తూ, సర్వే నంబర్ 44 లోని ఎకరన్నర ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఇమ్రాన్ అనే వ్యక్తిపై ఇప్పటికే కేసు నమోదు చేశారు.తాజా ఆపరేషన్లో భాగంగా స్వాధీనం చేసుకున్న 15 ఎకరాల భూమి చుట్టూ హైడ్రా అధికారులు పక్కాగా ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని, ఇక్కడ కబ్జాలకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తూ భారీ బోర్డులను ఏర్పాటు చేశారు. విలువైన భూమిని కాపాడటమే కాకుండా, అక్రమ రిజిస్ట్రేషన్లకు సహకరించిన అధికారులపై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో స్థానికంగా ఈ అంశం చర్చనీయాంశంగా మారింది.

# వివాహం కాలేదన్న మనోవేదనతో డ్రైవర్ ఆత్మహత్య

## బండ్లగూడ సహభవన్ టౌన్‌షిప్‌లో విషాద ఘటన

**నాగోల్,జనవరి 10(ప్రజా ప్రతిభ)**

వివాహం కాలేదన్న మనోవేదనతో ఓ వ్యక్తి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన బండ్లగూడలోని నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారరౌరాజ్ కుమార్(40) గత మూడు సంవత్సరాలుగా తన సోదరుడు గిట్టక్కగారి నాగరాజు నివాసమైన సహభవన్ టౌన్‌షిప్, బండ్లగూడలో నివసిస్తూ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. 40 సంవత్సరాల వయస్సు వచ్చినప్పటికీ వివాహం కాలేదన్న కారణంతో అతడు మానసిక ఒత్తిడికి గురవుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ నెల 9న సాయంత్రం సుమారు 4 గంటల సమయంలో డ్రైవింగ్ పని ముగించుకుని ఇంటికి వచ్చిన రాజ్ కుమార్, ఇంటిలోని బెడ్‌రూమ్‌లోకి వెళ్లి లోపల నుంచి తలుపు వేసుకుని నిద్రపోయాడు. అనంతరం రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో అతడిని పిలిచినా లోపల నుంచి స్పందన రాకపోవడంతో, మాతృసోదరుడు నాగరాజు పొరుగువారి సహాయంతో తలుపు పగులగొట్టి లోపలికి వెళ్లాడు.అక్కడ రాజ్ కుమార్ అల్మారాకు ఉన్న హ్యాండిళ్లకు శాలువాతో ఉరి వేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక విచారణలో వివాహం కాలేదన్న మానసిక ఒత్తిడే ఆత్మహత్యకు కారణమై ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జిల్లా స్థాయి ఇంగ్లీష్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం




**రాజేంద్రనగర్- ప్రతినిధి, జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్లో పీఎం శ్రీ శివరాంపల్లి ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్(ఎల్టా) మరియు భారతీ ఎయిర్టెల్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు, రాత మరియు వకృత్వ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం జరిగింది.ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్(ఎల్టా) జిల్లా ప్రెసిడెంట్ మొగులయ్య మరియు జనరల్ సెక్రెటరీ డాక్టర్ సలోమి స్నేహలత ఆధ్వర్యంలో వచ్చే నెలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీను నాయక్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి, మండల స్థాయిలో గెలుపొందిన విద్యార్థుల ను జిల్లాస్థాయిలో పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఇంగ్లీష్ భాష పై ఉండే భయాన్ని పోగొట్టి విద్యార్థుల యొక్క భాషా నైపుణ్యాలను పెంపొందించుటలో ఆంగ్ల భాష ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని కొనియాడారు. భవిష్యత్తులో పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఇకముందు భవిష్యత్తులో కూడా ఆంగ్ల భాషా నైపుణ్యాభివృద్ధి విద్యార్థులకు ప్రాథమిక దశ నుంచి పెంపొందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ఈపోటిల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.వకృత్వ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులు ఆలూరు జిల్లా పరిషత్ పాఠశాల దివ్య,షాబాద్ కేజీబీవీ భవాని, కిస్మత్పూర్ కేజీబీవీ స్రవంతిలు,రాత పోటీలలో అమీనా(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేశంపేట్), శేర్లింగంపల్లి, మణికొండ మరియు షాబాద్ విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపికైయ్యారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య ,షబ్బీర్, లక్ష్మణ్ ,రజిని , అనురాధ ,స్వప్న , వీరప్ప ,రవి, శ్రీనివాస్ , సుధాకర్ మహమూద్, రాములు, దుర్గ భవాని , ఉపాధ్యాయ నాయకులు సుదర్శన్, గోపాల్,వెంకటప్ప తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

# తెలంగాణ మధ్యాహ్న బోజన పథకం జిల్లా కమిటీ సమావేశం

## మధ్యాహ్న భోజన పథకాన్ని సెంట్రలైజడ్ కిచెన్ పేరుతోని ప్రైవేట్ పరం చేసే విధానాన్ని ముఖ్యమంత్రి మార్చుకోవాలి

## రాష్ట్రవ్యాప్తంగా 54,200 మంది వంట కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉంటుంది,

## రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్



**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 10( ప్రజా ప్రతిభ )**

ములుగు జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన తెలంగాణ మధ్యాహ్న బోజన పథకం జిల్లా కమిటీ సమావేశంలో, సంఘం రాష్ట్ర ప్రదాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ మీద ముఖ్యమంత్రి సమీక్ష చేస్తున్న సందర్భంలో గతంలో ఆకునూరి మురళి కమిషన్ ద్వారా మధ్యాహ్న భోజన పథకం విషయంలో రిపోర్ట్స్ తయారు చేపించుకోవడం జరిగినది, కానీ ఆ రిపోర్టును ఏ మాత్రం బయట పెట్టకుండా వారు చేసిన అమూల్యమైన సూచనలనుతీసుకోకుండా,ఈరోజు మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటు పరం చేయడానికి సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం పేరుతోని రెండు నియోజకవర్గాలకు ఒకటి చొప్పున అక్షయపాత్ర అనే అనే పేరుతోని హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్కు కట్టబెట్టడానికి ఎందుకు ప్రయత్నిస్తున్నారు ఒకసారి పునః సమీక్ష చేసుకోవాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ కోరారు, ముఖ్యమంత్రి గత ప్రభుత్వ హయాంలో పాఠశాలలో వంటలు చేస్తున్న మధ్యాహ్న భోజన వంట కార్మికులు వేతనాలు పెంచాలని విద్యార్థులకు ఇస్తున్న మెనూ చార్జీలు పెంచాలని అనేకమైన పోరాటాలు చేస్తున్న సందర్భంలో నేటి ముఖ్యమంత్రి ప్రస్తుతం ఉన్న మంత్రులు శాసనసభ్యులు ప్రతి ఒక్కరూ మేం చేస్తున్న సమ్మెలో పాల్గొని మాకు సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియజేసిన సందర్భంలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే వంట కార్మికులకు రూపాయలు పదివేల వేతనాలు చెల్లిస్తామని మెనూ చార్జీలు పెంచేస్తామని బిల్లులు కూడా పెండింగ్ లేకుండా ఏ నెలకి అందిస్తామని ఇది జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి అది జరగాలంటే మధ్యాహ్న భోజన వంట కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరడం జరిగింది ఆ సందర్భంలో రాష్ట్రంలో ఉన్న 54,200 మంది వంట కార్మిక కుటుంబాలు ప్రతి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవడం కోసం తీవ్రంగా కృషి చేసి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురాగలిగాము అన్నారు కానీ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటిన సందర్భంలో గత హామీలను విస్మరించి ముఖ్యమంత్రి గారు వంట కార్మికులనందరినీ రోడ్డు మీద పడేసే విధంగా వంట పథకాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి ప్రయత్నాలు చేయడం సమంజసం కాదు అన్నారు కనుక వంట కార్మికుల శ్రేయస్సు దృష్టితోని పథకాన్ని ప్రైవేటుపరం చేయకూడదని అన్నారు దానితోపాటు ఎన్నికల హామీలు అయినా పదివేల వేతనాలు వెంటనే చెల్లించే విధంగా పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసే విధంగా కృషి చేయాలని గత ప్రభుత్వంలో ప్రవేశపెట్టిన అల్పాహారానికి సంబంధించిన బిల్లులు పది నెలలుగా రాష్ట్రవ్యాప్తంగా 22 కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నవి ఆ డబ్బులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు కనుక ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ 10 కాలాలపాటు అధికారులు ఉండాలని కోరుకుంటే ఎన్నికల హామీలను మాత్రమే అమలు చేయాలని దానికి భిన్నంగా ప్రవర్తిస్తే ఏ ప్రభుత్వాలు మనుగడ చేయలేవని సూచించారు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 54,200 కుటుంబాలు ఆందోళనకు దిగే పరిస్థితులను కల్పించకూడదని ఈ సందర్భంగా తెలియజేశారు,ఈ సమావేశంలో పాల్గొన్నావారు జిల్లా ప్రదాన కార్యదర్శి గున్నాల రాజకుమారి, ఉపాధ్యక్షరాలు పోరెడ్డి ప్రమీల, జిల్లా కమిటీ సబ్యులు కుడుముల సమ్మక్క ముద్దబోయిన భారతి, పౌర రాధ, మాలగాని కమలక్క,

# క్రీడలు శారీరక,మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూత్కూరి వెంకటరెడ్డి



**నడిగూడెం,జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

క్రీడలు శారీరక,మానసిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు అన్నారు.శనివారం నడిగూడెం మండల కేంద్రంలో కీర్తిశేషులు ఎలుగూరి వెంకటేశ్వర్లు యువసేన ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ క్రీడలను స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రత్నవరం సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు,తెల్లబెల్లి ఉప సర్పంచ్ నలమాద వీరబాబు,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్,గ్రామ శాఖ అధ్యక్షుడుబోళ్ల నర్సిరెడ్డి, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్,కాసాని మాదవి గోపినాధ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు విజయరామారావు,చిలికేశ్వరపు అన్నపూర్ణ,పల్లపు శ్రీను,పాతకోట్ల శ్రీను,శ్రీరాముల శ్రీను,మౌలాన,పాతకోట్ల నాగరాజు,దున్నా రవి,కాసాని ఎల్లయ్య,దున్నా గురుమూర్తి,అక్రమ్, రహీమ్,ఎలుగూరి వెంకన్న, నిర్వాహకులు మామిడి రామకృష్ణ,బెల్లంకొండ వేణు,ఎలుగూరి గోపి క్రీడాకారులు పాల్గొన్నారు.ం

# ప్లాస్టిక్ వాడకాన్ని వదిలేయండి

# పర్యావరణాన్ని రక్షంచండి

## మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా ప్రతినిధి, జనవరి 10, (ప్రజా ప్రతిభ ):**

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం జాతర అటవీ ప్రాంతంలో ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క చేతుల మీదుగా "ప్లాస్టిక్ ను వాడకండి. పర్యావరణాన్ని పరిరక్షంచండి" అనే గోడపత్రికలను మరియు "జాతరకు వచ్చే భక్తులు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకండి"అనే కరపత్రాలను ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ మేడారం జాతర కు వచ్చే భక్తులు అటవీ ప్రాంతం లో పర్యావరణాన్ని కాపాడుతూ,సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ప్లేట్స్, గ్లాస్, కవర్ల ను ఉపయోగించవద్దని అన్నారు. వాటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తాయని అన్నారు. ప్లాస్టిక్ ప్లేట్స్ కవర్లలో వేడి, వేడి ఆహారం తీసుకోవద్దన్నారు. దానివల్ల జీర్ణకోశ వ్యాధులు, క్యాన్సర్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే మేడారం జాతరలో భక్తులు సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకుండా గాలి, భూమి నీరు ను రక్షంచాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , ఎస్పీ రామ్నాథ్ సుధీర్ కేకన్,డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ , ఏ.ఎస్.ఆర్ సేవా స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎర్రబోయిన రాజశేఖర్, సభ్యులు రాముసేవక్, రవికాంత్,అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 10 ( ప్రజా ప్రతిభ )**

వన దేవతల సన్నిధికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని భక్తులకు సాఫీగా దర్శనం అయ్యేలా ఏర్పాట్లు కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం ఎస్.ఎస్ తాడ్వాయి మండలం మేడారం లోని శ్రీ సమ్మక్క సారలమ్మ వన దేవతలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్ లతో కలిసి దర్శించుకున్నారు.అనంతరం మంత్రి సీతక్క ఆలయ ప్రాంగణ అభివృద్ధి పనులను, ఫ్లోరింగ్ పనులను, క్యూ లైన్ షేడ్స్ నిర్మాణాలను పరిశీలించి త్వరిత గతిన పూర్తి చేయాలని సంబధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సెలవు దినాల లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి ఇబ్బందులు లేకుండా దర్శనం కలిగే విధంగా చూడాలని అన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి చేతుల మీదుగా గద్దెల పునః ప్రారంభం చేయడం జరుగుతుందని పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. గద్దెల ప్రాంగణం విద్యుత్ కాంతుల వెలుగులతో ఆకర్షవంతగా కనిపించడం కోసం నూతన ఆధునిక విద్యుత్ దీపాలను అమర్చడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆలయ పూజారులు, గుత్తేదారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# చైనీస్ మాంజా క్రయవిక్రయాలు

# జరిపితే చట్టపరమైన కేసు

## ఎస్పై అజయ్ కుమార్

**నడిగూడెం,1జనవరి 10 (ప్రజాపతిభ):**



చైనీస్ మంజ క్రయవిక్రయాలు జరిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నడిగూడెం ఎస్ఐ అజయ్ కుమార్ హెచ్చరించారు.శనివారం రోజు ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ చైనా మంజ ఎక్కడైనా అమ్మితే ప్రజలు వెంటనే పోలీసులకు పక్కా సమాచారం ఇవ్వాలని కోరారు.మీరు కొనకండి, పక్కోళ్లను కొననియ్యకండని హెచ్చరికలు జారీ చేశారు. చైనీస్ మాంజా దారం కాదు, అది మనుషుల పాలిట యమపాశమని,పక్షల గొంతు కోసే రక్కసని వివరించారు.ప్రభుత్వం నిషేధించిన ఆ మాంజాను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చండూరు, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సహకారం తో మంజూరి అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ ల పంపిణి బంగారిగడ్డ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు ప్రభాకర్ ఆధ్వర్యంలో బోయపల్లి పద్మమ్మ రూ 23,500,సుంకరి కళ్యాణి రూ 27,500, పెద్దగోని సిసింద్రీ రూ 34,000, అనిమల్ల అండాలు 34,000,సుంకరి ఎట్టమ్మ 28,000,మొత్తం లబ్ధిదారుల కు 1,47,000,చెక్ లు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లబ్ధిదారులు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ మాజీ కార్యదర్శి ఇర్గి రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి నర్సింహ్మ,సుంకరి శివనారి, బోయపల్లి సైదులు, పల్లె యాదయ్య,, బొడ్డు ముత్తయ్య,పెద్దగోని యాదయ్య,నల్పరాజు కోటి, నల్పరాజు రామస్వామి,ఇర్గి శ్రవణ్,నల్పరాజు పరమేష్, ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



**పెన్ పహాడ్, జనవరి 10(ప్రజా ప్రతిభ):**

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మండల పరిధిలోని లింగాల గ్రామంలో శనివారం ఏర్పాటుచేసిన ఉచిత పశువైద్య శిబిరమును గ్రామ సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో 35 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించినట్లుగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ అనంతుల వెంకన్న తెలిపారు. ఈ కార్యక్రమంలో పొనుగోడు పశువైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్, గోపాలమిత్ర సూపర్వైజర్ లింగయ్య, గోపాలమిత్రలు మహబూబ్ అలీ, సైదులు, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండలో జరిగిన రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఉద్యమకారుల ఫోరం నాయకులు



**వలిగొండ జనవరి 10 ప్రతినిధి (ప్రజా ప్రతిభ)**

నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట శనివారం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపుమేరకు ఉద్యమకారుల ఫోరం నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న,వలిగొండ మండల ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి కదిరేని స్వామి, కొండూరు శ్రీరాములు, కొండూరు సత్తయ్య, సుంకి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**పెన్ పహాడ్, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

33/11 కెవి పెన్ పహాడ్ సబ్ స్టేషన్ లో మెయింటెనెన్స్ కారణంగా నేడు పెన్ పహాడ్ మండల కేంద్రం తో పాటు సింగిరెడ్డిపాలెం, అనంతారం, దుబ్బ తండా, పొట్లపహాడ్ పీడర్ కింద ఉన్న గ్రామాలకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కావున గృహ, వాణిజ్య, వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ ఇరుగు శ్రీనివాస్ శనివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు.

## గురువులను పూజించాలి

### తల్లిదండ్రుల సేవ చేయాలి విద్యార్థిని విద్యార్థులకు

### అంబి టాస్ స్కూల్ యాజమాన్యం పిల్లలకు విద్యాబుద్ధులు

### నేర్పించడం జరిగింది



**చౌటుప్పల్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ అంబి టాస్ స్కూల్ ఓపెన్ హౌస్ ఈరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆచార్య రమేష్ గురూజీ పేరు ప్రత్యేకంగా ఆహ్వానితులుగా విచ్చేసి విద్యార్థుల, తల్లిదండ్రుల గురించి మాట్లాడుతూ ధ్యానం, మౌనం, ఆధ్యాత్మిక యొక్క అర్థాన్ని వివరించారు. గురువులను గౌరవించాలని విద్యార్థులకు వివరించారు. అలాగే తల్లిదండ్రులను వృద్ధాప్యంలో మంచిగా చూసుకోవాలని వారి అవసరాలను తీర్చాలని తల్లిదండ్రులకు ప్రతిరోజు సేవ చేయాలని తల్లిదండ్రులే మొదటి దైవం అని తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులకు పాదపూజ చేశారు. స్కూల్ చైర్మన్ కే జైపాల్ రెడ్డి మరియు డైరెక్టర్ పి శ్రీకాంత్ రెడ్డి జ్యోతి ప్రయోజనాలు చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్ అంబికా మరియు విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలను

### లక్ష్మదేవి నీ ముగ్గుగా భావించి

### ఇంటి ముందట చక్కగా వేయాలి

### త్రినేటి హై స్కూల్ యాజమాన్యం వివరించారు..

**చౌటుప్పల్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ ప్రాంతం గల ఇల్లును చూసి ఇల్లాల్ని అంచనా వేసే నానుడి గా ఇంటి ముందు ఉన్న ముగ్గులతో ఇల్లాలి గుణాలు అంచనా వేస్తారంటూ వాటిని అందంగా తీర్చిదిద్దడానికి త్రినేటి విద్యా సంస్థలు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సంక్రాతి పండుగను లక్ష్మదేవిగా భావించి ముగ్గులను పోటీలను నిర్వహించడం అయినది. ఈ పోటీలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు 20 గ్రూపులుగా విభజించి గ్రూపులకు 11 మంది చొప్పున ముగ్గుల పోటీ నిర్వహించడం అయినది. ఈ పోటీలో సాంప్రదాయ ముగ్గులతో పాటు రంగురంగులతో భోగి, సంక్రాంతి, కనుమ పండుగల విశిష్టతను తెలుపుతూ అందమైన ముగ్గులతో పోటీలతో పాల్గొనడం అయినది. ఈ ముగ్గులు రైతే దేశానికి వెన్నుముక అన్నదాత అని ధాన్య గారాల, మహిళ సాధికారత, నూతన విద్య విధానం, చరవాణి, వల్ల లాభనష్టాలు కండ్లకు కట్టినట్టు వేశారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి గా 5116 అనూష జట్టు, రెండవ బహుమతి 4116 జై శ్రీదేవి జట్టు , మూడవ బహుమతి గా 3116 జై శ్రీదేవి జట్టు అందరికీ ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో త్రినేటి విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జని మంజుల, చైర్మన్ కె వి బి కృష్ణారావు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ప్రెసిడెంట్ విన్ రెడ్డి సంధ్య, త్రినేటి శ్రేయోభిలాషులు కరుణ, పాల్గొన్నారు....



### ములుగు జిల్లా పచ్చని అడవి అందాల

# పర్యాటకులకు స్వాగతం పలుకుతుంది..

### కుటుంబ సమేతంగా సరదాగా గడుపుతూ ఆహ్లాదాన్ని,

### ఆనందాన్ని పంచుకుంటూ ఆస్వాదించండి

### మంత్రి ధనసరి అనసూయ సీతక్క



**ములుగు జిల్లా బ్యూరో, జనవరి 10 ( ప్రజా ప్రతిభ)**



పర్యాటకులు ఎక్కడికో వెళ్ళి పర్యటించి పట్టణ ప్రాంతాల్లో కలుషిత వాతావరణంలో గడిపే బదులు, ములుగు జిల్లా పచ్చని అడవి అందాల పర్యాటక ప్రదేశం లో కుటుంబ సమేతంగా సరదాగా గడుపుతూ ఆహ్లాదాన్ని, ఆనందాన్ని పంచుకుంటూ ఆరోగ్యవంతమైన పర్యటన చేసుకునే విధంగా ములుగు జిల్లా స్వాగతంపలుకుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం తాడ్వాయి మండలం పరిధిలోని జలగలంచ వాగు ప్రాంతంలో అటవీ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చని అడవి అందాల వ్యూ పాయింట్ ను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంబించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ములుగు జిల్లాలో బొగత జలపాతం ఎంతోమంది పర్యాటకులను ఆకర్షిస్తూ చాలా ప్రాంతాల ప్రజలు వస్తు వెళుతున్నారు. గత సంవత్సరం పస్రా తాడ్వాయి మద్యలో జలగలంచ వాగు వద్ద బ్లాక్ బెర్రీ ఐ ల్యాండ్ ప్రారంభించామని, ఇటీవలే తాడ్వాయి హట్స్ వద్ద సఫారీ కూడా అడవి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని అదే విధంగా ఈ రోజు జలగలంచ వద్ద అడవి అందాలు పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఊటీ, కొడైకెనాల్ లాంటి పర్యాటక ప్రాంతాలకు దీటుగా మన అడవి అందాలు ఉంటాయని వివిధ రాష్ట్రాల నుండి వచ్చే వారు, సరదా కుటుంబ సభ్యులతో, స్నేహితులతో సరదాగా గడపడానికి ములుగు జిల్లా ప్రకృతి అందాల తరపున రాష్ట్ర మంత్రి సీతక్క స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క రాష్ట్ర ప్రజలకు మంత్రి సీతక్క ముందస్తుగా సంక్రాంతి శు భాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ అంటేనే పతంగుల పండుగ అని, చిన్నా పెద్దా అందరూ కలిసి పతంగులు ఎగురవేస్తూ ఆనందాన్ని పంచుకుంటారని పేర్కొన్నారు. పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కైట్ ఫెస్టివల్‌ను కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.అయితే పండుగ వేళ చైనీస్ మాంజా దారాల వాడకం వల్ల ప్రజలు తమ ప్రాణాలు కోల్పోతున్నారని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మనుషులకే కాకుండా పక్షులకు కూడా చైనీస్ మాంజా దారాలు ప్రాణాంతకంగా మారుతున్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా చైనీస్ మాంజా దారాలను వాడకూడదని, స్వచ్ఛందంగా వాటిని పూర్తిగా నిషేధించాలని మంత్రిసీతక్కపిలుపునిచ్చారు.సురక్షతమైన పతంగి దారాలను మాత్రమే వినియోగిస్తూ, పండుగను ఆనందంగా,బాధ్యతాయుతంగా జరుపుకోవాలని ప్రజలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే ప్రమాదాలను నివారించి, పండుగ సంతోషాన్ని అందరూ సురక్షతంగా అనుభవించగలమని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేఖన్, డి ఎఫ్.ఓ. రాహుల్ కిషన్ జాదవ్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, అడవి శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కక్ష పూరిత వైఖరి

### గాంధీ పేరుతో వచ్చిన చట్టాన్ని చెరిపేయాలనే కుట్ర

### వీబీ జీ రామ్ జీ చట్టంతో కూలీలకు కష్టాలే: యువజన కాంగ్రెస్

### జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 10(ప్రజా ప్రతిభ):**





గ్రామీణ నిరుపేదల సంక్షమం కోసం, వలసల నివారణే లక్ష్యంగా యూపీఏ ప్రభుత్వం 2006లో రూపొందించిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఏ) పై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కక్షపూరిత వైఖరితో వ్యవహరిస్తుందని యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షురాలు సంకరమద్ది శ్రావ్య సుధీర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సూర్యాపేటలో ప్రజా ప్రతిభ ప్రతినిధితో ఆమె శనివారం మాట్లాడుతూ... గత యూపీఏ సర్కారు గ్రామీణ నిరుపేదల సంక్షమం కోసం పకడ్బందీగా ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని పేర్కొన్నారు. గాంధీ పేరును చెరిపేయాలనే కుట్రలో భాగంగా బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేసిందని విమర్శించారు. ఎంజి ఎన్ఆర్ఈజీఏ పథకం గ్రామీణ ప్రాంత ప్రజల జీవనోపాధి భద్రతకు మూలస్తంభంగా ఉందని, ఏటా దేశవ్యాప్తంగా 5 కోట్ల కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయని గుర్తు చేశారు. దీనివల్ల గ్రామాల్లో వలసలను తగ్గించడంతోపాటు పేదల జీవన ప్రమాణాలు పెంచే వెసులుబాటు కలిగిందని తెలిపారు. గతంలో ఈ పథకం కింద నిధులను కేంద్రమే భరించేదని, కానీ కొత్త చట్టం ద్వారా బడ్జెట్ లో 40 శాతం కోతపెట్టి రాష్ట్రాల మీద భారం మోపుతున్నారని, గ్రామ పంచాయతీల హక్కులను తీసేశారని ఆరోపించారు.

#### గ్రామ సభల్లో కాదు.. ఢిల్లీలో నిర్ణయాలు

వీబీ జీ రామ్ జీ చట్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రావ్య సుధీర్ రెడ్డి అన్నారు. ఈ చట్టం వల్ల కేంద్రం నోటిఫై చేసి బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందని తెలిపారు. గతంలో ఏ గ్రామంలోనైనా పని కోరే వీలు ఉండేదని, ప్రస్తుత చట్టం వల్ల కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీల్లో మాత్రమే పనిచేయాల్సి ఉంటుందని అన్నారు. గతంలో ఏడాది పొడవునా పని కల్పించే వారని, ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారని తెలిపారు. దీనివల్ల కూలీలకు పనులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో పనులు గ్రామ సభలలో నిర్ణయించగా ప్రస్తుతం దిల్లీ నిర్ణయంపై ఆధారపడి ఉంటాయని వివరించారు. పాత చట్టంలో గ్రామసభలు, పంచాయతీలు ఉపాధి పనుల కోసం ఖర్చులను నిర్ణయిస్తే ఇకపై పనులను, నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని చెప్పారు.

#### కూలీల దోపిడే లక్ష్యం

గతంలో పనులు గ్రామ ఆస్తులుగా ఉండగా నేడు కాంట్రాక్టర్ ఆధారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయని దుయ్యబట్టారు. దీనివల్ల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించి కూలీలు దోపిడీకి గురయ్యే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. కొత్త చట్టంతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గడం, దళిత, ఆదివాసీ కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త చట్టం వల్ల పంచాయతీలు కేవలం నిర్ణయాలు అమలుపరిచే సంస్థలుగా మారి స్థానిక పనులపై నిర్ణయాధికారాలను కోల్పోతాయని ఆమె తెలిపారు.

# ఆదమరిస్తే అరనిమిషంలో గాయబ్ అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

### . నిందితుల నుంచి భారీ మొత్తంలో బంగారు ఆభరణాలు

### నగదు స్వాధీనం

### . పరారీలో ఉన్న నిందితులను తొందర్లోనే పట్టుకుంటాం: జిల్లా

### ఎస్పీ శరత్ పవర్

**నల్గొండ ప్రతినిధి జనవరి 10 ప్రజా ప్రతిభ**





బస్సులలో బంగారు ఆభరణాలను దొంగలించే అంతరాష్ట్ర “థర్ గ్యాంగ్ “ ముఠా సభ్యుడిని అత్యాదునిక సాంకేతిక పరిజ్ఞానం తో అరెస్టు చేసిన నల్గొండ జిల్లా పోలీసులు ,
15 రోజుల పాటు మధ్యప్రదేశ్ థర్ జిల్లాను జల్లెడపట్టి అంతరాష్ట్ర థర్ గ్యాంగ్ దొంగల ముఠా సభ్యుడి అరెస్ట్ చేశారు..నిందితుడి వద్ద నుండి దొంగలించిన 85 లక్షల విలువగల “ఇంటాక్ట్ ప్రాపర్టీ” 600 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామ్మన్నారు . ముఠాలోని ఐదుగురు అలవాటు పడిన నేరస్తులు గతంలో ఆంధ్రప్రదేశ్,మహారాష్ట్ర మధ్యప్రదేశ్ రాష్ట్రం లలో నేరస్తులన్నారు.పరారీలో ఉన్నమిగితా నేరస్తులను కూడా అతి త్వరలో పట్టుకుంటాము - జిల్లా యస్పీ తెలిపారు. సోమవారం పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు దోపిడి వివరాలను వివరించారు.జతీ. చీశీ. 341/2025 శీట చిట్యాల పిఅబశ్రీశ్రీఎస్ కు సంబందించి తేదీ 05-12-2025 నాడు చిట్యాల పోలీసు స్టేషన్ పరిధి లో చీూ 01 దీ2 2756 నెంబరు గల బస్సులో భారీ మొత్తం లో బంగారు ఆభరణాల చోరీ జిల్లా లో సంచలనం సృష్టించినది. దీనిని సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ , హైవే ల వెంట ధాబాల వద్ద ఆగి ఉన్న బస్సులను లక్ష్యంగా చేసుకొని ప్రయాణికుల బంగారు ఆభరణాలు దొంగతనం చేస్తున్న ముఠాలను అదుపులోనికి తీసుకొవాలని రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక బృందాలు సిఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎస్, ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి పర్యవేక్షణలో కేసును ఛేదించటానికి వివిధ ప్రాంతాలలో పర్యటించి ఎటువంటి ఆధారాలు లభించని కేసును అత్యదునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ఇట్టి నేరానికి పాల్పడినది మధ్యప్రదేశ్ రాష్ట్రం థర్ జిల్లా కు చెందిన అలవాటుపడిన నేరాస్తులుగా గుర్తించినారు. తదుపరి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఇట్టి రెండు ప్రత్యేక బృందాలను మధ్యప్రదేశ్ రాష్ట్రనికి పంపడం జరిగినది . ఇట్టి ప్రత్యేక బృందాలు 15 రోజుల పాటు మధ్యప్రదేశ్ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలో పర్యాటించి అత్యదునిక సాంకేతిక పరిజ్ఞానం తో నేరస్తులపై ప్రతెక నిఘా ఉంచి మధ్యప్రదేశ్ రాష్ట్రం మనవార్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఉమర్బాన్ క్రాస్ రోడ్డు వద్ద ఒక నింది తుడడిని అదుపులోకి తీసుకొని విచారణ చేయగా, అతడు తన సహచరులు అస్రఫ్ ఖాన్, సైఫ్ అలీ ఖాన్, జాబర్ ఖాన్, ఉమర్ ఖాన్లతో కలిసి పైన పేర్కొనబడిన నేరాన్ని చేసినట్టుగా అంగీకరించినాడు మరియు గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్రంలో హైవేలపై ప్రయాణించే బస్సులను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నట్లు అంగీకరించాడు. విచారణలో భాగంగా గతంలో కూడా ఇట్టి ముఠా 2022 మరియు 2023 సంవత్సరం లో కూడా విజయవాడ హైవే పై ఇవే ప్రదేశాలలో హెూటల్ ల వద్ద ఆగి ఉన్న బస్సు నుండి భారీ మొత్తంలో డబ్బులను మరియు బంగారు ఆభరణాలను దొంగలించి నట్టు తెలిపినాడు. ఇట్టి నిడితుదిని మునవ్వర్ న్యాయస్థానం నందు హాజరు పరిచి ట్రాన్సిట్ వారెంట్ పై జిల్లాకు తీసుకోరవడం జరిగినదన్నారు. నిందితుడి వద్దనుండి రూ.85 లక్షల విలువైన 60 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఇట్టి ముఠా సభ్యులను గతంలో చేసిన పాతనేరాలను వెలికితీసి సమగ్ర విచారణ కై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగినది. పట్టుబడిన నేరస్థుని వివరాలు: 1.షా అల్లా రఖా,వయస్సు: 30 సంవత్సరాలు,వృత్తి: డ్రైవర్,నివాసం: ఖల్ఘాట్ గ్రామం, ధర్మపురి తాలూకా, ధార్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం.ఇట్టి ముఠా సభ్యులను సిసిఎస్, ఇన్స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి పర్యవేక్షంలో పట్టుకోవడంలో ప్రతిభ కనపరిచిన, చిట్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు ,సి.సి.ఎస్ ఎస్ఐ శివ కుమార్, మరియు సి.సి.ఎస్ హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, పుష్పగిరి, నాగరాజు, కానిస్టేబుల్స్ వెంకటేష్, సాయికుమార్ , జునేద్ , శివరాజు, మహేశ్, కమల్ కిశోర్. చిన్న బాబు మరియు ఇతర సిఅబశ్రీశ్రీసిఅబశ్రీశ్రీఎస్ సిబ్బందిని జిల్లా ఎస్.పి. ప్రత్యేకంగా అభినందించి రివార్డును ప్రకటించారు.

# మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్స్ ఉన్నందున

## మున్సిపల్ జడ్పిటిసి ఎంపిటిసి ఎలక్షన్స్ ఉన్నందున పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ గారికి వినతిపత్రం

**వలిగొండ జనవరి 10 ప్రతినిధి (ప్రజాప్రతిభ)**


తెలంగాణ బి.సి విద్యార్థి సంఘం
(ర.నెం 2187/92)
Telangana State B.C Student Association.
Office Address: #SRT-43, Vidyanagar, Hyderabad,-500 044,- Telangana, India.
Phone No: 040 27641710.

STATE VICE-PRESIDENT
పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్,
modhiramdev@gmail.com
సెల్ :9642222403.

To
The Honorable Superintendent of Police,
Yadadri Bhuvanagiri District,
Telangana State.

**Subject**: Request to set up police pickets necessary actions in connection with the municipal, ZPTC, and MPTC elections in Bhuvanagiri District.

Respected Sir,

Municipal, ZPTC, and MPTC elections are scheduled to be held in Bhuvanagiri District. Your police force is essential to ensure these elections are conducted peacefully and fairly. Therefore, we humbly request you to take the following actions as per the key points below:

1) **Setting up police pickets:** Police pickets should be established in areas related to municipal, ZPTC, and MPTC elections within Bhuvanagiri District. These should operate 24 hours a day.
2) **Preventing public fear and anxiety:** Increase patrolling in villages and take all measures to ensuresure people participate in the elections fearlessly and confidently.
3) **Controlling caste and political dominance:** Since caste and political dominances are prevalent in villages and municipal areas, control them strictly and put a firm stop to dominance politics.
4) **Ensuring free voting rights:** Remove all obstacles so that people can exercise their voting rights freely, and provide complete protection.
5) **Preventing distribution of liquor and money:** Put a strict stop to actions distributing liquor and money for votes during elections. Take legal action immediately upon receiving information.
6) Attacks on SC, ST, and BC categories should be prevented."

We hope that these measures will ensure our district's elections are conducted democratically.
Thank you,

Yours sincerely

Parlagorla Modi Randev
Convenor
Telangana BC Students Union

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ ఆకాంక్ష యాదవ్ ను కోరడం జరిగింది ఎస్సీ ఎస్టీ బీసీ సంఘం నాయకులు రాచకొండ కమిషనరేట్ నుండి యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎస్పీ హోదా వచ్చిన సందర్భంగా జిల్లా ఎస్పీ గారికి సన్మానించడం జరిగింది బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య , బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షలు గుండెబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, వారు మాట్లాడుతూభువనగిరి జిల్లాలో మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, మున్సిపల్ కేంద్రంలో గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది 1 పోలీస్ పికెట్ల



ఏర్పాటు భువనగిరి జిల్లా పరిధిలోని మున్సిపల్, జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి. 2 ప్రజల భయాందోళన నివారణకై గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి3 కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ: గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి4 స్వేచ్ఛా ఓటు హక్కు ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి 5 మందు, డబ్బు పంపిణీ నివారణ ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.6 ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ గారిని కోరడం జరిగింది ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, సామాజికవేత్త బట్టు రామచంద్రయ్య, బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షలు గుండబోయిన సురేష్, బీసీ యువజన సంఘం ఉమ్మడిజిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# దళిత గిరిజన ఆదివాసులకు వీ బిజీ రాంజీ చట్టం మరణశాసనం

**. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలి**

**. కొత్త చట్టంతో పేదలకు తీవ్ర నష్టం**

**. చట్టానికి ఉపసంహరించకపోతే తిరుగుబాటు తప్పదు: డిసిసి కైలాష్ నేత**

**నల్గొండ ప్రతినిధి జనవరి 10 ప్రజా ప్రతిభ**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని , ఇది పేద, దళిత,గిరిజన, ఆదివాసి వర్గాలకు అన్నం పెట్టిందని,అటువంటి చట్టాన్ని మారుస్తూ,కేంద్ర బిజెపి ప్రభుత్వం చేపట్టిన కుట్రలపై డిసిసి ప్రెసిడెంట్ పున్న కైలాస నేత తీవ్ర విమర్శలు గుప్పించారు. శనివారం నల్గొండ పట్టణంలోని యాదవ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం,పేదలకు వరంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. అటువంటి పేదల కు అన్నం పెట్టే చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వీ బీజీ రాంజీ చట్టాన్ని తీసుకురావడం వల్ల పేదలకు మరణశాసనంగా మారిందని అన్నారు. నాడు గ్రామపంచాయతీ పరిధిలోని ఈ చట్టం పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ఈ కొత్త చట్టంలో గ్రామ ఆస్తులు కాంట్రాక్టర్ ఆదారిత ప్రాజెక్టులుగా మారబోతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు . కేంద్ర ప్రభుత్వం పని దినాలను పెంచుతున్నామని చెప్పి గ్రామీణ ప్రాంతాల ప్రజలను మరింత దీన స్థితిలోకి తీసుకు వెళ్లే విధంగా నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వి బి జి రామ్ జి చట్టం తో నిరుద్యోగం తీవ్రంగా పెరిగి, కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించి కూలీలను



దోపిడీ చేసే అవకాశాలు ఉన్నాయన్నారు. కార్మికులపై నిర్బంధంలో కూలీల బలవంతపు వలసలు పెరుగుతాయని,మహిళ ఉపాధి అవకాశాలు పూర్తిగా తగ్గిపోతాయని తెలిపారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపుమేరకు తెలంగాణలోని అన్ని గ్రామ పంచాయతీల తీర్మానంతో వీబి జి రాంజీ చట్టం వెంటనే రద్దు చేయాలని తీర్మానాలు చేస్తూ, తీర్మాన పత్రాలను కేంద్ర ప్రభుత్వానికి,రాష్ట్రపతికి పంపుతామని అన్నారు. రాష్ట్రంలో పది రోజులపాటు రైతులతో కలిసి దళిత గిరిజన వర్గాలతో పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని తెలిపారు. త్వరలో తెలంగాణలో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని అన్నారు.ఈ సమావేశంలో టిపిసిసి మేనిఫెస్టో కమిటీ మెంబర్ చామల శ్రీనివాస్ ,జిల్లా సీనియర్ నాయకులు కన్నారావు, ఎండి ముంతాజ్ అలీ ,చింతపల్లి వెంకటయ్య, గౌతమ్ ,పగిళ్ల శివ, పోలగొని వెంకట్ గౌడ్, శ్రీనివాస్, సిహెచ్ శంకరయ్య, రమేష్ బ్రహ్మదేవర ,ముత్యాల ఆంజనేయులు, మజీద్, నాగార్జున గౌడ్ తదితరులు పాల్గొనారు.

# మానవత్వం చాటిన పోలీస్ కానిస్టేబుల్ సంజీవ్ రావు

## - జిల్లా రక్తదాతల సేవాసమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న అనిత అనే మహిళకు అత్యవసరంగా ఆపరేషన్ నిమిత్తమై ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు జిల్లా రక్తదాతల సేవా సమితి నీ సంప్రదించడంతో ఒక్క ఫోన్ చేయగానే స్పందించిన కామారెడ్డి జిల్లా దోమకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ముకుందు గారి సంజీవరావు సహకారంతో వారికీ కావాల్సిన ఓ పాజిటివ్ రక్తం అందజేశారు. ఈ సందర్భంగా సేవా సమితి నిర్వాహకులు మాట్లాడుతూ ఎవరికైనా రక్తం అవసరం ఉంది అనీ మెసేజ్ గాని ఫోన్ గాని రాగానే 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరు రక్తదానంకు ముందుండాలని కోరారు మరియు రక్తదాత కానిస్టేబుల్ సంజీవరావు గారికి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వాహకులు బోనగిరి శివకుమార్ ముదాం శ్రీధర్ పటేల్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పేషంట్ కుటుంబసభ్యులు బ్లడ్ సెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# రక్తదాతలు దేవుళ్ళతో సమానం

## - రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

## - రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న

**కామారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

రక్తదాతలు దేవుళ్ళతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదాతల స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను నిలపాలి. రక్తదాతలు దేవుళ్ళతో సమానమని, ప్రతి ఒక్కరూ రక్తదాతల స్ఫూర్తితో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలను నిలపాలని రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న అన్నారు. శనివారం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి లో బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు పడిపోవడంతో కామారెడ్డి రెడ్ క్రాస్ సహకారంతో కామారెడ్డి బ్లడ్ డోనర్స్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదాతలు ఆపద సమయంలో వారి రక్తాన్ని దానం చేస్తూ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్నారు అన్నారు. కామారెడ్డి జిల్లా రక్తదాతలు ఆపద కాలంలో చేదోడు వాదోడుగా ఉంటూ రక్తదానం చేస్తూ ముందుకెళ్తున్నారన్నారు. రక్తదాతలు మంచి మనసున్న మహారాజులన్నారు. రక్తదానానికి ముందుకు వచ్చిన కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ ఎన్ సీ సి విద్యార్థులు, సాందీపని డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు పలువురు రక్తదాతలకు మెమంటూ అందజేసి సత్కరించారు. కార్యక్రమం నిర్వహించడానికి ముందుకు వచ్చిన బ్లడ్ డోనర్స్ జిల్లా అధ్యక్షుడు కిరణ్, జనరల్ సెక్రటరీ మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్ లను రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న అభినందించారు. కార్యక్రమానికి సహకరించిన చింతల లక్ష్మపతి తో పాటు, రెడ్ క్రాస్ చైర్మన్ రాజన్న, వైస్ చైర్మన్ నాగరాజ్ గౌడ్, హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి, కిరణ్, మోసార్ల శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్లతో పాటు టెక్నీషియన్ లు ప్రమోద్, ఈక శ్రీనివాస్ రావు, సంధీపని కళాశాలల ఉపాధ్యాయులను, ఎన్ సీ సి ప్రభుత్వ, సాందీపని విద్యార్థులను మెమొంటోలు అందజేసి సన్మానించారు.




# ఆకట్టుకున్న సంక్రాంతి ముగ్గులు




**చౌటుప్పల్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ ప్రాంతంలో చుక్కలను భూమి మీదకి దించి వాటిని అందమైన రంగులతో ఆకట్టుకునేలా వేసి కళాత్మక త అమ్మాయిల సొంతమని నిరూపించుకున్న అరవిందు జూనియర్ నలంద డిగ్రీ విద్యార్థులు. నేడు సంక్రాంతి ముగ్గుల కళాశాల ఆవరణంలో విద్యార్థులు అందంగా ముగ్గులు వేశారు. తెలుగుదనం ఉట్టిపడేలా అందమైన ముగ్గులు వేశారు. ఈ ముగ్గులు ప్రపంచానికి అన్నం పెట్టే రైతు దంపతులు ముగ్గురూపంలో వేసి రైతులకు కృతజ్ఞత తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్, వల్ల మల రాజశేఖర్, చిలువేరు దుర్గయ్య, అధ్యాపకులు కట్టెల లింగస్వామి, నాగలక్ష్మ, రాములు, కళ్యాణి, శ్రీదేవి, మహేష్, బాలరాజు, విద్యార్థినిలు పాల్గొన్నారు...

# సృజలస్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన కోదాడ ఎమ్మెల్యేఉత్తమ్ పద్మావతి



**నడిగూడెం,జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

మండల పరిధిలోని సిరిపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ వెంపటి రామారావు తన సొంత నిధులతోఏర్పాటు చేసిన సృజన స్రవంతి వాటర్ ప్లాంట్ ను శనివారం రోజు కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంత తొందరగా ఇంత మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సిరిపురం గ్రామ సర్పంచ్ వెంపటిరామారావును అభినందించారు.ఇదే స్ఫూర్తితో సిరిపురం గ్రామాన్నిఅభివృద్ధి చేయాలని వారు కోరారు. గ్రామంలో గల ప్రధాన సమస్యలను తన నిధులతో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రారంభోత్సవానికి వచ్చిన మహిళలతో శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి మాట్లాడి వారితో గ్రూప్ ఫోటో దిగారు.సిరిపురం గ్రామంలో గల కోదండ రామస్వామి దేవాలయంలో ఎమ్మెల్యేపూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చంద్రావు,జిల్లా గ్రంథలయ అధ్యక్షలు వంగవేటి రామారావు,కోదాడ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షలు భూతుకూరి వెంకట్ రెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు చలపతి, కాసాని వెంకటేశ్వర్లు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

**- స్వామి వివేకానంద జయంతి సందర్భంగా...**

**- జనవరి 12 సోమవారం రోజున ఉదయం 9:00 గంటలకు నుండి లక్ష్మదేవి గార్డెన్స్**

**- నిజాంసాగర్ రోడ్ - దేవి విహార్ దగ్గర..**




**కామారెడ్డి జిల్లా బ్యూరో, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుంది అలాంటి చిన్నారులు తెలంగాణ రాష్ట్రంలో 8,000 మంది ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 200 మంది ఉన్నారు ఉన్నారు ఆ చిన్నారుల ప్రాణాలు కాపాడడం కోసం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జనవరి 12 సోమవారం రోజున ఉదయం 9 గంటల నుండి లక్ష్మదేవి గార్డెన్స్ లో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి 15 రోజులపాటు కాపాడవచ్చును. ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని కోరుకుంటున్నాం.. ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసే ప్రతి రక్తదాతకు ప్రశంసా పత్రాన్ని మరియు కీ చైన్ ను అందజేశారు. జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఉన్న యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థలు గ్రామ సర్పంచులు నాయకులు ప్రతి ఒక్కరు ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసే బాధ్యతను తీసుకోవాలని మనవి చేస్తున్నాము. ఈ యొక్క విలువైన సమాచారాన్ని అన్ని గ్రూపులకు పంపించి ఎక్కువ సంఖ్యలో రక్తదాతలు వచ్చే విధంగా ప్రయత్నించగలరని పేరుపేరునా మనవి మనం చేసే ఈ విలువైన సహాయం ఒక చిన్నారి ప్రాణాలను 15 రోజులపాటు కాపాడుతుంది అనే విషయాన్ని మరిచిపోకూడదని మనవి.. మరిన్ని వివరాలకు సంప్రదించగలరు. డాక్టర్. ఎన్ బాలు 9492874006ఎండి జమీద్ అహ్మద్ 8897349872

# హలో కామ్రేడ్, చలో ఖమ్మం

**ఇంటికోమనిషి బిఊరుకో బండితో కదలిరండి,**

**ఖమ్మం జిల్లాలో జనవరి 18న జరిగే సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి,**

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివ శంకర్**

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 10, ( ప్రజా ప్రతిభ ) ;**

నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని కామ్రేడ్, లక్ష్మణ చారి భవన్ లో ఏఐటీయూసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది,సమావేశానికి బండి లక్ష్మ పతి అధ్యక్షత వహించారు, ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పాల్గొని మాట్లాడుతూ భారత గడ్డపై సిపిఐ కి వందేళ్లు నిండిన సందర్భంగా అఖిల భారత స్థాయి ముగింపు ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఖమ్మం నగరంలో నిర్వహించే లక్షలాది మందితో భారీ బహిరంగ సభ,కు 45 దేశాల ప్రతినిధులు హాజరవుతున్నారు, 1925 డిసెంబర్ 26 న ఆవిర్భవించిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ, భారత గడ్డపై వందేళ్లు పూర్తి చేసుకుంటున్నది, భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని తొలుత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ, శత వసంత ఉత్సవాలు ఆవిర్భవించిన కాన్పూర్ లో 2024 డిసెంబర్ 26న ప్రారంభమై ఉత్సవాలు ఉత్సాహ పూరితంగా జరుగుతున్నాయి, బ్రిటిష్ వారి నుండి మన దేశ విముక్తి కొరకు రాజీలేని పోరాటాలు నిర్వహించింది, ఆనాడు పార్టీపై నిషేధం విధించారు, కాన్పూర్, మీరట్, పెషవర్ తదితర కుట్ర కేసులు పెట్టి నాయకులను జైల్లో నిర్వహించారు, కార్మిక, విద్యార్థి, యువజన, రైతు, మహిళ తదితర ప్రజా సంఘాలను వ్యక్తి చాకిరి విముక్తి కొరకు కార్మికులు కర్షకులను దోపిడి నుండి విముక్తి చేయడానికి రాజుల రాజీలేని పోరాటాలు చేసింది,భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకులే విముక్తికై నిరంతరం నిజాంను గద్దె దించడానికి జరిగిన మహోత్సవమైన తెలంగాణ సాయుధ పోరాటంలో 4,000 మంది ప్రాణ త్యాగాలతో 300 వేల గ్రామాలకు విముక్తి, 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర భరత కమ్యూనిస్టు పార్టీకే దక్కిందని ఆయన అన్నారు, సిపిఐ పార్టీకి వందేళ్లు నిండిన సందర్భంగా ఇంకా మరింత ఉత్తేజంతో ప్రజా సమస్యలపై పోరాటాలు, నిర్వహించి ప్రజలను చైతన్యం చేసి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి కేంద్ర ప్రభుత్వం కార్మిక రైతు వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలు నిర్మించాలని ఆయన అన్నారు,నాగర్కర్నూల్ జిల్లా నలుమూలల నుండి కార్మికులు కర్షకులు రైతులు విద్యార్థులు మహిళలు యువజనులు కార్మికులు అందరూ కలిసికట్టుగా ఖమ్మం జిల్లా నగరంలో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, భాస్కర్, రామస్వామి, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు,




# నేడే వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు

**సంచార జాతి వడ్డెరుల పై చిన్న చూపు**

**ఎస్టీ జాబితా ఎండమావి**

**అమలు కానీ హామీలు వడ్డెరల డిమాండ్లు**

**మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

భారతదేశానికి స్వాతంత్రం రాకముందు 1871లో దేశవ్యాప్తంగా వడ్డెరలను క్రిమినల్ యాక్టిలో చేర్చడంతో వడ్డెరలు సంచార జీవులుగా సంచరిస్తూ నేటికీ విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సామాజికంగా ఆర్థికంగా అన్ని రంగాలలో వెనుకబడి పోతున్నారు. వడ్డెర్ల సంక్షమం కోసం వడ్డెర్ల హక్కుల కోసం పోరాటం చేసిన స్వాతంత్ర సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలు ఈనెల 11న దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నప్పటికీ ప్రతి సంవత్సరం ఆయన జయంతి వేడుకలు వర్ధంతి వేడుకలు మొక్కుబడిగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని వడ్డెర సంక్షమ సంఘం నాయకులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. అనాది కాలం నుంచి వడ్డెరలు గుట్టలలో కొండలు, అడవుల లో సంచరిస్తూ జీవనోపాధి కోసం బండరాలను తమ కండరాలతో బద్దలు కొట్టి రెక్కలు ముక్కలు చేసినా కూడా నేటికీ తమ జీవన విధానంలో మార్పు రావడంలేదని వడ్డెర సంక్షమ సంఘం వనపర్తి జిల్లా నాయకులు దేవరాజు, ఎం రామచందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దేశంలో వడ్డెరలను ఐదు రాష్ట్రాలలో ఎస్టీ జాబితాలో చేర్చగా మరో 13 రాష్ట్రాలలో ఎస్సీ జాబితాలో చేర్చడం జరిగిందని ఒక రాష్ట్రంలో ఓసీ జాబితాలో చేర్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వడ్డెరలను కేవలం బీసీ జాబితాలో చేర్చడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వడ్డెరలను అన్ని విధాల ఆదుకోవాలని వడ్డెరల సంక్షమం కోసం పది లక్షల కోట్ల రూపాయల ప్రత్యేక ప్యాకేజీని దేశవ్యాప్తంగా అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల రూపాయల నిధులను వడ్డెర సంక్షమ సంఘానికి కేటాయించాలని అదేవిధంగా వడ్డెర కులస్తులు కేవలం ఓటు బ్యాంకు కోసం ఈ ప్రభుత్వాలు వాడుకుంటున్నాయని మండిపడ్డారు. తరతరాల నుంచి ఎన్నో సంవత్సరాల నుంచి వడ్డెరలు క్రిమినల్ జాబితాలో ఉన్నప్పటికీ 1950 సంవత్సరంలో అప్పటి భారత ప్రభుత్వం పేర్కొన్నారు. క్రిమినల్ యాక్టివ్ నుంచి తొలగించిన కూడా నేటికీ వడ్డెరలను క్రిమినల్ గా భావిస్తూ చిన్నచూపు చూస్తున్నారని వడ్డెర సంక్షమ సంఘం ఈ విషయాన్ని తీవ్రంగా ఖండిస్తుందని కుంచపు దేవరాజ్, ఎం రామచందర్ పేర్కొన్నారు. అంతేకాక వడ్డెర ఓబన్న జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలని ఈ జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా నాలుగు నుంచి ఆరు లక్షల కోట్ల మంది వడ్డెర కులస్తులు



ఉన్నారని తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది దాకా వడ్డెర కులస్తులు ఉన్నా కూడా పాలక ప్రభుత్వాలు వడ్డెరల పట్ల చిన్నచూపు చూస్తూ రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా ఉద్య ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో అంచివేత్తకు గురిచేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డెర వీరత్వం వడ్డెర వారసులు తూచా తప్పకుండా పాటిస్తూ వడ్డెర హక్కుల కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రభుత్వం లోని పెద్దలు ప్రభుత్వ అధికారులు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలతో పాటు వర్ధంతి వేడుకలను మొక్కుబడిగా నిర్వహించకుండా ఒక లక్ష్యంతో నిర్దిష్టంగా వడ్డెరుల ఆత్మగౌరవం దెబ్బతీయకుండా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## మేఘన రాణి,భావనల పార్థివ

# దేహాలను పరామర్శించిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు..

**బయ్యారం,ప్రజా ప్రతిభ,జనవరి 10.**

ఉన్నత చదువుల కోసం వెళ్లి గత నెల 28న అమెరికాలోని అలబామా హిల్స్ మూలమలుపు వద్ద కారు లోయలో పడి మృత్యువాత పడిన స్నేహితులు మేఘన రాణి(24), భావన(24)ల పార్థివ దేహాలను 14 రోజుల నిరీక్షణ అనంతరం శనివారం మహబూబాబాద్ జిల్లా గార్లలోని వారి స్వస్థలాలకు చేరాయి.వారి పార్థివదేహాలకు ఇల్లందు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకుపల్లి నరేందర్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.మృతుల తల్లిదండ్రులు గుండెలవిసేలా ఏడ్చారు.కడసారి చూపు కోసం గ్రామస్తులు అంతా కదిలి వెళ్లారు. ఇద్దరి స్నేహితురాళ్లను ముల్కనూర్ లోని భావన వ్యవసాయ క్షత్రంలో ఒకే దగ్గర అంత్యక్రియలు నిర్వహించి ఖననం చేశారు.వారి వెంట గార్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజీవ్,యూత్ కాంగ్రెస్ నాయకులు పాషా,సతీష్,సందీప్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.





# చైనా మాంజా అమ్మితే జైలుకే

## వ్యాపారులకు టౌన్ ఇన్స్పెక్టర్ కఠిన హెచ్చరిక.

**మహబూబాబాద్ జనవరి 10( ప్రజా ప్రతిభ).**

మహబూబాబాద్సంక్రాంతి పండుగను దృష్టిలో పెట్టుకుని పర్యావరణానికి, ప్రజల ప్రాణాలకు తీవ్ర ముప్పుగా మారుతున్న నిషేధిత చైనా మాంజా విక్రయాలను అరికట్టేందుకు మహబూబాబాద్ టౌన్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని పలు దుకాణాలు,గోదాముల్లో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.సంక్రాంతి అంటే పతంగుల పండుగ అయినప్పటికీ, చైనా మాంజా వాడకం వల్ల పక్షలు, జంతువులు మాత్రమే కాకుండా మనుషుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతోందని టౌన్ ఇన్స్పెక్టర్ తెలిపారు.చైనా మాంజా పర్యావరణానికి తీవ్ర హానికరమని, అందుకే తెలంగాణ ప్రభుత్వం దీన్ని సంపూర్ణంగా నిషేధించిందని ఆయన గుర్తుచేశారు.నిషేధం ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు దొంగచాటుగా చైనా మాంజాను విక్రయిస్తుండగా,ప్రజలు కూడా అవగాహన లేకుండా కొనుగోలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పట్టణంలో ఎవరైనా చైనా మాంజాను విక్రయించినా,గోదాముల్లో నిల్వ చేసినా లేదా అక్రమ రవాణాకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.సంక్రాంతి పండుగను ఆసరాగా చేసుకుని ఇతర రాష్ట్రాల నుంచి రైళ్లు, బస్సులు, ప్రైవేట్ వాహనాల ద్వారా చైనా మాంజాను తరలిస్తున్నట్లు సమాచారం అందిందని, ఆ మార్గాలపై కూడా పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపారు.చైనా మాంజా విక్రయాలు లేదా నిల్వలపై సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 లేదా మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ నెంబర్ 8712656933కి తెలియజేయాలని ప్రజలను కోరారు.



## చెరువులో గుర్తుతెలియని

# మహిళ మృతదేహం లభ్యం

**నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జనవరి 10, ( ప్రజా ప్రతిభ ) ;**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం చెరువు బతుకమ్మ ఘాట్ వద్ద శనివారం సాయంత్రం 50 సంవత్సరాల వయస్సు కలిగిన మహిళా మృతదేహం గుర్తించారు. స్థానికులు నీటిలో తేలియాడుతున్న మహిళ మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సాయంత్రం మహిళా మృతదేహాన్ని బయటకు తీశారు. ఆమె ఒంటిపై ఆకుపచ్చ చీర, చాక్లెట్ కలర్ జాకెట్ ధరించి ఉంది. మృతదేహాన్ని జనరల్ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఎవరైనా మృతురాలిని గుర్తిస్తే నాగర్కర్నూల్ పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ

# స్థాయి వరకు గుర్తింపు పొందవచ్చు

**వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి వెల్లడి**



**మహబూబ్ నగర్ ప్రతినిధి/రవిశంకర్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

క్రీడలతో పల్లె నుంచి ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని, యువతి, యువకులు, విద్యార్థులు ఉన్నత విద్యతోపాటు క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి రానించాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు.శనివారం పెద్దమందడి మండల కేంద్రంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని గ్రామ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ జ్ఞాపకార్థం నిర్వహించే జిల్లాస్థాయి క్రికెట్ క్రీడా పోటీలను వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, గ్రామీణ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా పోటీలతో యువకుల మధ్య స్నేహభావం పెంపొందుతోందని, దాంతోపాటు దేహదారుద్యం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.క్రికెట్ క్రీడా ఆడుతూనే నాగర్ కర్నూల్ లోని క్రికెట్ మైదానంలో కుప్పకూలి అక్కడే మృతి చెందిన క్రికెట్ క్రీడాకారుడు స్వర్గీయ పవన్ కుమార్ గారి జ్ఞాపకార్థం ఈ క్రీడలు నిర్వహించే నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు.బిఈ క్రీడను నిర్వహించేందుకు సహకరించిన యువకులకు గ్రామ గ్రామ పెద్దలను సైతం ఎమ్మెల్యే అభినందించారు.క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించాలని జన్మనిచ్చిన గ్రామానికి కన్న తల్లిదండ్రులకు యువకులు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ఆయన క్రికెట్ ఆట ఆడి పోటీలను ప్రారంభించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగా రవి, జిల్లా యూత్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, మాజీ జెడ్పిటిసి వెంకటస్వామి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్య రెడ్డి, మణిగిల్ల మాజీ సర్పంచ్ కొండా రవీందర్ రెడ్డి, పెద్దమందడి మాజీ ఉపసర్పంచ్ జావేద్, న్యాయవాది త్రినాథ్, రాఘవేందర్, నాయకులు నరేష్ పలువురు నాయకులు, కార్యకర్తలు యువకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారులి

## మద్దూరుకు చేరుకున్నా

# సి ఎం కప్ టార్ చ్ర్యాలీ




**మద్దూరు జనవరి10(ప్రజా ప్రతిభ రిపోర్టర్ జాకబ్)**

సీఎం కప్ క్రీడా పోటీలలో భాగంగా నిన్న జిల్లా కేంద్రంలో ప్రారంభమైన సీఎం కప్ టార్చ్ ర్యాలీ శనివారం మద్దూరు మండల కేంద్రానికి రావడం జరిగింది సీఎం కప్ టార్చ్ ర్యాలీ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ యువజన విభాగం అధికారి జంగపల్లి వెంకట నరసయ్య గారు మాట్లాడుతూ ఈనెల18 వ తేదీ నుంచి జరగబోయే సీఎం కప్ క్రీడల్లో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో ఉన్న యువతీ యువకులు క్రీడా పోటీలలో పాల్గొనుటకు రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై ఆసిఫ్,మండల పంచాయతీ అధికారి జి. వెంకటేశ్వర్లు వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, నోముల కిరణ్, సిద్దేశ్వర్ క్రీడాకారులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పండుగలకు ఊరేళ్తున్నారా

## ఈ జాగ్రత్తలు పాటించండి.

## జిల్లా ఎస్పీ డా.శబరీష్.

**మహబూబాబాద్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**



సంక్రాంతి పండుగ సందర్భంగా అనేక మంది తమ స్వగ్రామాలకు ప్రయాణాలు చేస్తుంటారు. ఈ సమయంలో ఖాళీగా ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా పోలీసులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్ తెలిపారు.సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో చోరీల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, రాత్రి వేళల్లో గస్తీని మరింత పటిష్టం చేశామని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లా ప్రజలు కూడా పోలీసులకు సహకరించి భద్రతా చర్యలు పాటించాలని సూచించారు.సంక్రాంతికి ఊరెళ్లే వారికి మహబూబాబాద్ జిల్లా పోలీసుల సూచనలు..జిల్లాలోని కాలనీలు, ఇళ్లు, షాపులు, అపార్టుమెంట్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.ఇంట్లో లేని సమయంలో నమ్మకమైన ఇరుగు--పొరుగు వారిని ఇంటిని గమనించమని చెప్పాలి.విలువైన వస్తువులను ద్విచక్ర వాహనాల డిక్కీలు లేదా కార్లలో వదిలివేయరాదు.వాహనాలను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలపరాదు.బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా మీతో పాటు తీసుకెళ్లాలి.ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.గేటుకు తాళం వేసి ఉన్న ఇళ్లలోనే దొంగలు పడే అవకాశం ఎక్కువ ఉంది.ఊర్లకు వెళ్లేవారు ఇంట్లో ఒక గదిలో లైట్ వెలిగించి ఉంచడం మంచిది.ఇంటి ముందు చెత్త, పత్రికలు, పాల ప్యాకెట్లు పేరుకుపోకుండా చూడాలి.పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలి.విలువైన వస్తువులు, ఆర్థిక విషయాలను ఇతరులతో పంచుకోవద్దు.వాహనాలకు హ్యాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ తప్పనిసరిగా వేయాలి.ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే బ్యాంక్ లాకర్లలో భద్రపరచుకోవడం ఉత్తమం.టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవచ్చు.ఇంటి ప్రధాన ద్వారానికి సెంట్రల్ లాకింగ్ లేదా నాణ్యమైన సెక్యూరిటీ లాక్ వాడాలి.సీసీ కెమెరాలను ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పరిశీలించాలి,డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో ఉంచాలి.హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా మొబైల్ నుంచే ఇంటిని ప్రత్యక్షంగా చూడవచ్చు.దృఢమైన తలుపులు, నాణ్యమైన గ్రిల్స్‌తో రెండంచెల భద్రత ఏర్పాటు చేసుకోవాలి.కొత్త వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలి.ప్రజలు పోలీస్ గస్తీకి సహకరించాలి, బీట్ కానిస్టేబుల్ నంబర్ దగ్గర ఉంచుకోవాలి.అనుమానితుల కదలికలను వెంటనే పోలీసులకు తెలియజేయాలి.ఇంటికి తాళం వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి.నమ్మకమైన వాచ్‌మెన్ / సెక్యూరిటీ గార్డులను నియమించుకోవాలి.కాలనీవాళ్లు కమిటీలు ఏర్పాటు చేసి సీసీ కెమెరాలు, వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేసుకోవాలి.అపార్టుమెంట్లలో కొత్తవారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలి.సోషల్ మీడియాలో మీ ప్రయాణ వివరాలు షేర్ చేయకపోవడం మంచిది. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ చిరునామా, ఫోన్ నంబర్‌ను పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలి.అనుమానాస్పద కదలికలపై డయల్ 100 లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలి.

# రావిరాల, రాజుల కొత్తపల్లి చెరువుల పునరుద్ధరణ పనులను ప్రారంభించిన

## ఎమ్మెల్యే డా భూక్యా మురళి నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్.

## చెరువు కట్టల పునరుద్ధరణ పనులు నాణ్యతతో చేయాలి.

## నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే అధికారులను సస్పెండ్ చేస్తా.

## ప్రొక్లైన్ నడిపి పనులను ప్రారంభించిన.ఎమ్మెల్యే





**మహబూబాబాద్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లానెల్లికుదురు మండల కేంద్రంలోనిరావిరాల,రాజులకొత్తపల్లి గ్రామాలలో చెరువు కట్టల మరమ్మత్తు పనులను ప్రొక్లైన్ నడిపి పనులనుప్రారంభించినమహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్ డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్,ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ.చెరువుల కట్టల మరమ్మత్తుల పనులను నాణ్యతతో చేపట్టాలని, నాన్యత ప్రమాణాలను పాటించకుంటే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామన్నారు.నెలరోజుల్లో పనులుపూర్తి చేయాలని ఆదేశించారు.నెల్లికుదురు మండలంలోని రావిరాల, రాజుల కొత్తపల్లి గ్రామలలో గత రెండు సంవత్సరాల క్రితం కురిసిన అకాల భారీ వర్షాలకు చెరువులకు గండి పడడంతో రావిరాల చెరువుకు రూ. 52లక్షలు మంజూరవగా, రాజుల కొత్తపల్లి చెరువుకు రూ. 1కోటి 45 లక్షలు మంజూరు కాగా గండి పూడ్చి, కట్టపై మొక్కలు తొలగించి తూమ్ క్లీనింగ్ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రావిరాల గ్రామంలో భారీ వర్షాలకు ఇండ్లు నష్టపోయిన వారిని గుర్తించి త్వరలోనే ఇల్లు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసీసీ అధ్యక్షురాలుఉమా మురళి నాయక్, ఇంచార్జి ఎంపీవో కదారి ఉమేష్, రావిరాల సర్పంచ్ కత్తుల కళ్యాణి యాకన్న, రాజుల కొత్తపల్లి సర్పంచ్ కొండ జనార్దన్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు, పంచాయతీ కార్యదర్శులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రానున్న మున్సిపల్ ఎన్నికల్లో మహిళలే కీలక పాత్ర వహించాలి

## కాంగ్రెస్ పార్టీ లో మహిళా మణులు సత్తా చాటాలి.

**మహబూబాబాద్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రివ్యూ మీటింగ్ ముఖ్య అతిథిగా రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ మహబూబాబాద్ జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి వార్డులో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి.అని అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ గెలుపుకు మహిళలు ఒక శక్తి మరి ప్రచారంలో పాల్గొనాలని ప్రతి గడప గడప కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షమ పథకాలను తీసుకెళ్లాలని అంతేకాకుండా గత పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ చేసిన అరాచకాలను ఎండగడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి నీ వివరించాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇస్తే వారి గెలుపు కోసం పనిచేయాలని ఈ సందర్భంగా కోరారు.మహాబబాబాద్ జిల్లాలో మహిళా కార్యకర్తలు సభ్యతలు పెద్దమొత్తంలో చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ వెంట రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు ఆంగోత్ సుగుణ వీరితో పాటు జిల్లాలోని అన్ని మండలాల మహిళా అధ్యక్షురాల్లు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వీబీ జీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలి

## ప్రజలకు ఉపాధి,

## పంచాయతీలకు పాలన హక్కులు కల్పించాలి.

## డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్.

**మహబూబాబాద్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కులను కలరాస్తూ గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారలను నిర్వీర్వం చేసింది.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో తీసుకొచ్చిన వికసిద్భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవిక మిషన్ చట్టం ( వీబీజీ రామ్ జీ ) గ్రామీణ ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు పేద ప్రజల పైన ప్రమాదకరమైన విధమైన మార్పుల ను పూర్తిగా తిప్పి కొట్టాలని అన్నారు.అంతే కాకుండా బీజేపీ కేంద్రంలో తీసుకుంటున్న తప్పుడు నిర్ణయాల వల్ల పేద ప్రజలు ఉపాధిని కోల్పోతారని అంతేకాకుండా నిరుద్యోగం తీవ్రంగా పెరుగుతుంది.మరియు దినసరి కూలీలకు కనీస వేతనాల కన్నా తక్కువ వేతనాలు చెల్లించి దోపిడి చేస్తారని దీనివల్ల ముఖ్యంగా మహిళలు ఉపాధి అవకాశాలు కోల్పోతారని దళిత ఆదివాసి గిరిజనుల కుటుంబాలు తీవ్రంగా నష్ట పోతాయని రానున్న రోజుల్లో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగి గ్రామీణ జీవన ప్రమాణాలు కూలిపోతాయని అంతే కాకుండా గ్రామంలో నిర్మించే ఆస్తులపైన ప్రజల హక్కులు కోల్పోతారని ప్రజల ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ఇప్పుడు పనులు గ్రామసభ నిర్ణయం పై కాకుండా ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని తాత చట్టంలో గ్రామసభలు పంచాయతీ పనులు వాటిక అయ్యే ఖర్చులను గ్రామ పరిధిలోనే నిర్ణయించేవి కానీ ఇకపై పనులు నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్ వెంట మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ ముఖ్య మురళి నాయక్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అజ్మీర సురేష్, పట్టణ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య ,పట్టణ నాయకులు ,ఖలీల్ , ఎడ్ల రమేష్ ,పద్మం ప్రవీణ్, దిలీప్, పట్టణ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డిపై డాక్టర్ సంతోష్ చేసిన ఆరోపణలకు

## ఆర్ఎంపీలకు సంబంధం లేదు.

## ఆర్ఎంపీల సంఘం ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండల అధ్యక్షులు చిగుళ్ల రమేష్



**మద్దూరు జనవరి10(ప్రజా ప్రతిభ రిపోర్టర్ జాకబ్)**

సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డిపై చేర్యాల అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ చేసిన ఆరోపణలకు మద్దూరు దూల్మిట్ట ఉమ్మడి ఆర్ఎంపీ డాక్టర్లకు ఎలాంటి సంబంధం లేదని ఆర్ఎంపి ల సంఘం ఉమ్మడి మద్దూరు దూల్మిట్ట మండల అధ్యక్షుడు చిగుళ్ల రమేష్ ఖండించారు.శనివారం మద్దూరు మండల కేంద్రంలో ఆర్ఎంపి డాక్టర్ల సంఘం సమావేశం మద్దూరు,దూల్మిట్ట మండలాలలోని అన్ని గ్రామాల ఆర్ఎంపీలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మద్దూరు దూల్మిట్ట ఉమ్మడి మండలాల సంఘం మండల అధ్యక్షులు చిగుళ్ల రమేష్ మాట్లాడుతూ. .కొమురవెల్లి మండలం ఐనాపూర్ గ్రామ ఆర్ఎంపీ డాక్టర్ నర్సింహులు ను చేర్యాల అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ ఇబ్బంది పెడుతున్నాడని సిపిఎం నాయకులు ఆరోపించారని అలాగే సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి తనని చందా అడిగాడని ఇవ్వనందుకు తనపై కక్ష కట్టి బద్నాం చేస్తున్నాడని గురువారం రోజున చేర్యాల లో ఉన్న అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ కొంతమంది ఆర్ఎంపీలమైన మాతో కలిసి మీడియా సమావేశం ఏర్పాటు చేశాడు. మీడియా సమావేశం అని మాకు తెలుపకుండా ఆర్ఎంపీల సమావేశం ఉన్నది అందరూ రావాలని సమాచారం ఇవ్వడంతో అక్షర హాస్పిటల్ కి వెళ్ళాము తీరా కూర్చున్న తర్వాత మీడియా సమావేశం ఏర్పాటు చేశారని తెలిపారు.సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లారెడ్డి పై డాక్టర్ సంతోష్ కుమార్ చేసిన ఆరోపణలకు ఆర్ఎంపీలకు ఎలాంటి సంబంధం లేదని మాకు రాజకీయ లతో సంబంధం లేదు ఆర్ఎంపీలను లాగొద్దని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్ఎంపీల సంఘం గౌరవ అధ్యక్షులు మంద శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తాడెం సత్యనారాయణ,ఉపాధ్యక్షులు చెన్న భాస్కర్, కోశాధికారి తౌట వేణు, రాములు, రాజు,చిలక రాంబాబు,ఉప్పలయ్య, ఐలయ్య ల తో పాటు అన్ని గ్రామాల ఆర్ఎంపీలు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ఉరి వేసుకుని రైతు హత్మ హత్య




**మద్దూరు జనవరి 10(ప్రజా ప్రతిభ రిపోర్టర్ జాకబ్)**

మండలంలోని మర్మాముల శివారు బంజరు గ్రామానికి చెందిన ఇండ్ల సిద్దిరాములు(60) అనే వ్యవసాయ రైతు ఇటివల వ్యవసాయం కోసం కోసం చేసినా అప్పుల బాధతో మనస్తాపానికి గురై ఇంటి ముందు గల పందిరికి శనివారం తెల్లవారు జామున ఉరి వేసుకుని హత్య చేసుకున్నట్లు మద్దూరు ఎస్సై ఏం.డి ఆసీఫ్ తెలిపారు. బార్య తారమ్మ ఫిర్యాదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతునికి ఇద్దరు కూతుర్లు, ఇద్దరు కుమారులున్నాట్లు తెలిపారు.

# భారత యువజన సమైక్య (డివైఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్







**గజ్వేల్ ప్రతినిధి జనవరి 10. (ప్రజా ప్రతిభ);**

గజ్వేల్ డివిజన్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ఈరోజు కుక్కునూరుపల్లి మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది ఈరోజు వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం సందర్భంగా సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తుమ్ముకుంట ఆంక్ష రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతోపాటు ఉద్యోగాల్లో రాణించాలి అలాగే క్రీడల్లో కూడా ముందుండాలని పిలిపించారు అలాగే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా స్పోర్ట్స్ హబ్బుగా మార్చాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు అన్నారు అలాగే డివైఎఫ్ఐ సంఘం చెడు దారిలో వెళ్లకుండా వారిని సరైన మార్గంలో వెళ్లడం కోసం సంక్రాంతి క్రీడల సందర్భంగా కుకునూరుపల్లి మండల కేంద్రంలో గజ్వేల్ డివిజన్ వ్యాప్తంగా ఉన్న గ్రామాల అందరిని ఒకే తాటిపై తీసుకొచ్చి గుర్తించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలియజేయడం జరిగింది, పాఠశాల స్థాయి నుంచి నేను కూడా మీలాగానే కింద కూర్చొని నేర్చుకొని నేను జిల్లా అధ్యక్షురాలుగా అయ్యాను అని యువతను ఉద్దేశించి మాట్లాడినారు, అలాగే డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ అరవింద్ మాట్లాడుతూ నిరుద్యోగ సమస్యల పైన పోరాటం చేస్తూనే నేడు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి కి వ్యతిరేకంగా యువతను చైతన్యం చేస్తూ ఇలాంటి టోర్నమెంట్ నిర్వహిస్తూనే గ్రామాల ప్రాంతంలో గంజాయికి వ్యతిరేకంగా డివైఎఫ్ఐఆధ్వర్యంలో కమిటీ లు ఏర్పాటు చేస్తూ రానున్న రోజుల్లో ఉద్యమాలు నిర్వహిస్తమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లెం కనకవ్వ ఐలయ్య, ఉపసర్పంచ్ సత్యం, ఎన్ ఎస్ వై డి సి సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దుబ్బాక యాదగిరి, ఎంఈఓ సత్తయ్య,యువజన నాయకులు చిన్ని కృష్ణ.

21

https://prajaprathibha.com RNI: APTEL 2013/54721

ప్రజా ప్రతిభ

తెలంగాణ జిల్లాలు

telanganaDistricts

Praja Pratibha News

ఆదివారం
11 జనవరి 2026

## కుట్టు శిక్షణతో మహిళలు
# ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**లద్నూరు గ్రామ సర్పంచ్ రేణుక కనకరాజు**



**మద్దూరు జనవరి10(ప్రజా ప్రతిభ రిపోర్టర్ జాకబ్)**

కుట్టు మిషన్ శిక్షణతో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండలంలోని లద్నూరు గ్రామ సర్పంచ్ కాసర్ల రేణుక కనకరాజు అన్నారు.శనివారం సపియో నోడల్ ఏజెన్సీ ఆఫ్ సాక్ష్యం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ కేంద్రాన్ని సర్పంచ్ రేణుక కనకరాజు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అమే ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రేణుక మాట్లాడుతూ మహిళలు వంటింటికే పరిమితం కాకుండ ఇంటి పనులు ముగిశాక ఖాళీ సమయంలో కుట్టు మిషన్ నేర్చుకుంటే కొంత ఆర్థికంగా ఎదగ వచ్చున్నారు. కుట్టు మిషన్ ఏర్పాటు చేసిన సంస్థ ప్రతి నిధులను అమే అభినందించారు.ఈ శిక్షణా కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ ఏం. సౌజన్య, ఫీల్డ్ ఆఫీసర్ వంశీ, లక్ష్మ, కుట్టు శిక్షణా మహిళలు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

**మద్దూరు ఎస్సై ఏం. డి ఆసీఫ్**

**అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ల పట్టివేత**



**మద్దూరు జనవరి10(ప్రజా ప్రతిభ రిపోర్టర్ జాకబ్)**

దూలిమిట్ట మండల శివారు మోయతుమ్మెద వాగునుండి ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండ మేదిని బుచ్చి రెడ్డి,లింగం అనే వ్యక్తులు అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నా ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని ట్రాక్టర్లను పోలిస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్లు మద్దూరు ఎస్సై ఏం.డి ఆసిఫ్ ఒక ప్రకటనలో విలేఖర్లకు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**గజ్వేల్ నియోజకవర్గం, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన లెంకలి ముత్యాలు గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి భవాని బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్ శనివారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితోపాటు రాజేష్ గౌడ్,చెక్కల రాములు ,వార్డు సభ్యులు చిన్నబోయిన మల్లేష్,మ్యాకల శ్రీనివాస్,దండు కరుణాకర్,చెక్కల స్వామి,దేగల ప్రభాకర్,కుమ్మరి కరుణాకర్, తదితరులు ఉన్నారు.

## చైన మాంజా వద్దు అది మన ప్రాణానికే ముప్పు

**స్వచ్ఛమైన దారాన్ని వాడి సంక్రాంతిని ఆనందంగా గడుపుదాం**

**భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు**



**గజ్వేల్ నియోజకవర్గం, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

సంక్రాంతి పండుగా అనగానే పిండి వంటలతో పాటు గాలి పటాలు గుర్తుకొస్తుంటాయి. చిన్న పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా గాలి పటాలు ఆనందంతో ఎగిరేస్తుంటామని ఈ గాలి పటాలు ఉపయోగించే దారం చైనా మంజా వాడొదన్నారు. వీటి వల్ల చాలా ప్రమాదం ఉందన్నా భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత, శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. ఈ సందర్భంగా శనివారం నాడు గజ్వేల్ లో అయన మాట్లాడుతూ చిన్న పిల్లలను ద్వీచక్ర వాహనం పై వెళ్లేటప్పుడు నెమ్మదిగా వెళ్ళాలన్నారు. మంజా దారం మెడకు చుట్టుకునే ప్రమాదం ఉంది. కనుక మనము వాహనం పై వెళ్ళేటప్పుడు మెడకు మఫ్లర్ లేదా రుమాలు లాంటిది కట్టుకోవడం వల్ల మనకు చైనా లాంటి మంజా వల్ల రక్షణ ఉంటుందన్నారు. రాబోయే 10 రోజుల పాటు తగు జాగ్రత్తలు తీసుకొని ముందుకు నడవాలన్నారు. చైనా మాంజా కాకుండా మామూలు దారం వాడి పండుగను ఆనందంగా గడపాలన్నారు.

# పట్టా కలిగి ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

## జిల్లా వ్యవసాయ అధికారి బి. సరిత

**మహబూబాబాద్ జనవరి 10 (ప్రజా ప్రతిభ).**

మహబూబాబాద్ పట్టణంలోని రైతు వేదిక కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారి బి సరిత రైతులకు పట్టా కలిగి ఉన్న ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకి ఆధార్ కార్డు ద్వారా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసే పక్రియను గమనించారు. వారికి తగిన సూచనలు అందించారు.

**రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎందుకు చేసుకోవాలి ?**

కేంద్ర రాష్ట్ర వ్యవసాయ పథకాల లబ్ధి సులభంగా పొందవచ్చు.పీఎం కిసాన్ సహాయానికి ఫార్మర్ ఐడీ తప్పనిసరి.రైతు వివరాలు ఖచ్చితంగా నమోదు అయి పారదర్శకత పెరుగుతుంది.బీమా, సబ్సిడీలు, రుణాలు డీలు, రుణాలు మరియు ప్రభుత్వ పథకాలు త్వరగా అందుతాయి.ఒకే ఐడీతో లబ్ధి నేరుగా బ్యాంకు ఖాతాలోకి వస్తుంది.భవిష్యత్ పథకాల ప్రయోజనాలు సులభం.స్పష్టమైన గుర్తింపుతో మోసాలు తగ్గుతాయి.రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) కు అవసరమైన పత్రాలు,ఆధార్ కార్డు నంబర్.భూమి పాస్బుక్ వివరాలు ,ఆధార్కు లింక్ అయి ఉన్న మొబైల్ నంబర్ తప్పనిసరిగా అవసరం ఉంటుందని తెలిపారు.రైతు రిజిస్ట్రేషన్ (ఫార్మర్ ఐ.డి) ఎక్కడ చేపించుకోవాలి? ఇప్పుడు మీదగ్గర లోని మీ-సేవ కేంద్రాల్లో కేవలం రూ.15/- మాత్రమే (అన్ని పన్నులు కలుపుకుని) చెల్లించి నమోదు చేసుకునే అవకాశం కల్పించబడినది,రైతు వేదికలోని వ్యవసాయ విస్తరణాధికారి



ద్వారా ఉచితంగా నమోదు చేసుకోవచ్చు అని తెలిపారు.యూరియా కోసం రైతులు ఆందోళన చెంద వలసిన అవసరం లేదనిమండలం లో తగినంత యూరియా సరఫరా చేస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి ఎన్. తిరుపతి రెడ్డి మహబూబాబాద్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి టీ.పూజిత రైతులు పాల్గొన్నారు. ఎన్. తిరుపతి రెడ్డి. మండల వ్యవసాయ అధికారిమహబూబాబాద్ తెలిపారు.

## సారాయి తయారీ అమ్మక దారులు
# బెల్లం విక్రయించే ఇద్దరు వ్యక్తులకు జ్యుడీషియల్ రిమాండ్

**మహబూబాబాద్ జనవరి 10 (ప్రజా ప్రతిభ)**

మహబూబాబాద్ మండలంలోని కొరవి రైల్వేగేటు, అనంతారం రైల్వే గేటు కురవి మండలంలోని పిల్లిగుండ్ల తండ రైల్వే గేటు ప్రాంతాలలోమహబూబాబాద్ ఎక్సైస్ సీఐ జి చిరంజీవి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి ట్రైన్ ద్వారా బెల్లం రవాణా చేసి సారాయి తయారు చేస్తే అట్టి సారాయి తయారీకి బెల్లం సరఫరా చేస్తున్నటువంటి ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 80 కేజీల నల్ల బెల్లం, ఐదు లీటర్ల సారాయి వాటి రవాణాకు ఉపయోగించినటువంటి ఒక హెూండా యాక్టివా ద్విచక్ర వాహనాన్ని సీజ్ చెయ్యగాతదుపరి వారిని మహబూబాబాద్ జడ్జి ముందు ప్రవేశపెట్టగా జడ్జి వారికి (14) రోజుల రిమాండ్ విధించారు . జడ్జి ఆదేశాల ప్రకారం వారిని మహబూబాబాద్ జైలుకు తరలించాం.ముద్దాయిల వివరాలు 1.గుగులోతు నిజ్జు తండ్రి హరి గ్రామం జ్యోతిబస్ నగర్ కాలనీమహబూబాబాద్.2.గుగులోతు దేశు తండ్రి సేవ్య పెద్ద తండా గ్రామం, కురవి మండలం.ఎవరైనా సారాయి తయారుచేసినా, అమ్మినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని,ఇట్టి దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై అశోక్, హెడ్ కానిస్టేబుల్ మధు కానిస్టేబుల్ శాలెం రాజు పాల్గొన్నారు.




## క్రీడలతో స్నేహ భావం....
# శారీరక దారుఢ్యం పెంపొందుతుంది

**పైతర సర్పంచ్ కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు**

**యాబన్నగారి రవితేజ రెడ్డి**





**కొల్చారం, జనవరి 10, ప్రజా ప్రతిభ ప్రతినిధి(వరిగుంతం యేసు రత్నం)**

క్రీడలతో స్నేహభావం శారీరక దారుఢ్యం పెంపొందుతుందని పైతర సర్పంచ్ కొల్చారం మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యాబన్న గారి రవితేజ రెడ్డి అన్నారు. కొల్చారం మండలంలోని పైతర గ్రామంలో క్రీడా పోటీలను ఉప సర్పంచ్ సుధాకర్ తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ యాబన్న గారి రవితేజ రెడ్డి మాట్లాడుతూ యువకులంతా ఉత్సాహంతో క్రీడా పోటీల్లో పాల్గొనడం ఆనందదాయకమని అన్నారు. విజేతలకు ఈ నెల 14న నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మరెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు వార్డ్ మెంబర్స్ పోచయ్య, యాదయ్య, భూమేష్, పెంటయ్య, శంకరయ్య మాజీ ఎంపీటీసీలు చంద్రశేఖర్ రెడ్డి, ఆరుట్ల ఎల్లయ్య మాజీ సర్పంచులు మురళి గౌడ్, ఎ ల్లేశం నాలుగు టీముల స్పాన్సర్స్ సోమన్న గారి నరసింహారెడ్డి ఆర్గనైజర్లు క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సిద్దిపేట జిల్లాను రద్దు చేస్తే మరో తెలంగాణ ఉద్యమం

**రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం కార్య నిర్వహణ అధ్యక్షులు**

**దేవి రవీందర్**

**గజ్వేల్ ప్రతినిధి జనవరి 10, (ప్రజా ప్రతిభ);**

గజ్వేల్ అంబేద్కర్ సర్కిల్ వద్ద జిల్లాలను కుదిస్తాం అన్న పొంగులేటి వ్యాఖ్యలకు అంబేద్కర్ సర్కిల్లో నిరసన తెలిపిన సందర్భంగా రాష్ట్ర ఎంపీటీసీల పోరం కార్యనిర్వాహన అధ్యక్షులు దేవి రవీందర్ మండల పార్టీ అధ్యక్షులు బెండమధులు మాట్లాడుతూ ఎక్కువ జిల్లాలతో ఇబ్బంది అవుతుందని చెప్పి పొంగిలేటి వ్యాఖ్యానించడం సరికాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇబ్బందులు ఉండకూడదని పరిపాలన సౌలభ్యం కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ జిల్లాలు డివిజన్లను మండలాలు ఏర్పాటు చేసి ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు దానికి అనుగుణంగా 2016 వ సంవత్సరం నుంచి నేటి వరకు పాలన కొనసాగింది నేడు జిల్లాలను కుదిస్తామని చెప్పి చెప్పడం అంతకంటే అవివేకం మరొకటి లేదు ఒకపక్క పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్ లో ఉన్న మండలాలను కరీంనగర్ లో కలుపుతామని గతంలో చెప్పారు మొన్న అసెంబ్లీలో జిల్లాలను కుదిస్తం సిరిసిల్ల సిద్దిపేట మీద ప్రత్యేక శ్రద్ధ పెడతామని చెప్పి పొంగులేటి మాట్లాడడం రాజ్యాంగ విరుద్ధమైనటువంటి మాటలు రాజ్యాంగబద్ధంగా జిల్లాలు ఏర్పాటు చేసుకొని ప్రజలకు పరిపాలన అందించిన విషయాన్ని మరిచి ప్రజలకు మంచి చేయాలి అని ఉంటే మరి ఏదైనా మంచి కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందాలితప్ప విరుద్ధమైనటువంటి ప్రకటనలతో ప్రజలను అయోమయానికి గురిచేస్తే ప్రజా హాగ్రహం తప్పదు సిద్దిపేట జిల్లాను తొలగిస్తామనే విషయాన్ని విరమించుకోవాలి ఈ విషయంపై తక్షణమే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేయాలి లేనిపక్షంలో జిల్లా ప్రజలను కలుపుకొని పార్టీలకు అతీతంగా రేపటినుండి జిల్లా వ్యాప్త ఆందోళన చేపడుతామని అన్నారు



ముఖ్యమంత్రి కి మంత్రులకు సయోధ్య కుదరక ప్రకటనలు చేస్తున్నారా లేదా ముఖ్యమంత్రి మంత్రుల చేత అనిపిస్తున్నారా అనే విషయం ప్రజలు గ్రహించక ముందే ప్రజాగ్రహానికి గురికాకముందే ప్రజా అగ్రహానికి గురికాకముందే మీరు మాట్లాడిన మాటలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ అల్వాల బాలేష్ బొగ్గుల చందు పంబాల శివకుమార్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కళ్యాణ్ కర్ నర్సింగరావు గొడుగు స్వామి మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి తుమ్మ శ్రీనివాస్ చేబర్తి సురేష్ గాలింక శ్రీనివాస్ బైరాం శివకుమార్

## ఇన్స్పైర్ మనక్ పోటీల్లో
# జాతీయస్థాయికి ఎన్నికైన దామరకుంట విద్యార్థిని

### - బి సింధుజ

**గజ్వేల్ నియోజకవర్గం, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

గత మూడు రోజులుగా( జనవరి 7 నుండి 9)కామారెడ్డి జిల్లా కేంద్రం లో గల విద్యానికేతన్ పాఠశాలలో ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ మరియు 53వ రాజేశ్వరి రాజ్య స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా, సిద్దిపేట జిల్లా , మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట నుండి పదవతరగతి విద్యార్థిని బి సింధుజ తన గైడ్ టీచర్ మార్గదర్శకత్వంలో తయారు చేసిన పెస్టిసైడ్ లను పిచికారి చేసే యంత్రంతో పాటుగా యూరియాను రెండు వైపులా అతి సులభంగా వేసే , ఎటువంటి విద్యుత్ శక్తి గాని , బ్యాటరీలు కానీ అవసరం లేకుండా కేవలం ట్రాలీను నెట్టడం ద్వారా "చక్రశీ ఇరుసు సూత్రం" ఆధారం గా పనిచేసే , వీల్ ఫెస్టిసైడ్స్ స్ప్రేయర్ పనిచేసేవిదంగా ,దీనికి తోడుగా నట్ అండ్ బోల్ట్ సిస్టం ద్వారా రైతుకు తన పని అవసరానికి తగ్గట్టుగా తయారు చేసిన పనిముట్లను అమర్చుకోవచ్చు ,అవి కలుపు తీసే యంత్రం, మెత్తని సాలు ల మధ్య దున్నే పరికరం, గడ్డి కోసే యంత్రము ఇలా ఒకే పరికరం ద్వారా 11 రకాల పనులను రైతులు స్వతగా ఒక్కరే , స్త్రీ గాని పురుషులు గాని అతి సులభంగా చేసుకునే పరికరంను అద్భుతంగా ప్రదర్శించి జాతీయస్థాయికి ఎన్నికైన



సందర్భంగా స్థానిక శాసనమండలి అంజి రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రమును మెమొంటోను అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి ఏ వెంకట రాములు మరియు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డి , ఇతర ఉపాధ్యాయ బృందం , అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ , విద్యార్థి సింధూజ ను ,తన గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్య భౌతిక శాస్త్రమును అభినందించారు.

## గజ్వేల్‌లో ఘనంగా మైనంపల్లి
# హనుమంతరావు జన్మదిన వేడుకలు

### మహంకాళి ఆలయానికి 10,000 విరాళం
### అందజేసిన ఉప్పల ప్రవీణ్

**గజ్వేల్ నియోజకవర్గం, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు శనివారం మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి 10 000 రూపాయలు విరాళం అందజేసిన కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ అనంతరం మహంకాళి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి, మైనంపల్లి ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత పురోగతి సాధించాలని అమ్మవారి ఆశీస్సులు కోరారు ఈ సందర్భంగా టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సంప్రదాయాలకు ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని అన్నారు. మైనంపల్లి జన్మదినాన్ని ఆలయంలో ప్రత్యేక పూజలతో జరుపుకోవడం శుభప్రదమని, ఆయనకు మరింత బలం, ఆశీర్వాదం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఉపసర్పంచ్‌ల ఫోరం
# అధ్యక్షలుగా వన్నాల శివాజీ

### హుజురాబాద్ బీసీ జేఏసీ అధ్యక్షల ఆధ్వర్యంలో ఘన సన్మానం.
### బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, అధ్యక్షులు సందేల వెంకన్న.
### వేముల అశోక్ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ ఏఎంసి డైరెక్టర్.. మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి నరసింహా రెడ్డి.



**హుజురాబాద్ ప్రతినిధి, జనవరి 10, ప్రజా ప్రతిభ:**

హుజురాబాద్ పట్టణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షలు గా ఎన్నికైన వన్నాల శివాజీ కి ఘన సన్మానం స్థానిక హుజురాబాద్ పట్టణంలో బీసీ జేఏసీ అధ్యక్షల



ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ ఉపసర్పంచ్ గా ఎన్నికై ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షలుగా ఎన్నికైన శుభ సందర్భంగా వన్నాల శివాజీ కి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షలు మాట్లాడుతూ..ఉపసర్పంచ్ గానే కాక ముందు మరెన్నో పదవులను అధిరోహించాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల ఎప్పటికప్పుడు తన సేవలను అందిస్తూ, ప్రజల ఆధార అభిమానాలను చురగుణాలని తెలిపారు. ఈ యొక్క సన్మాన కార్యక్రమంలో బీసీ జేఏసీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షలు వెంకన్న, వేముల అశోక్ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ ఏఎంసి డైరెక్టర్, బండారి సదానందం, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి నరసింహారెడ్డి, పూలే కమిటీ అధ్యక్షలు ఇప్పలపల్లి చంద్రశేఖర్, వడ్లకొండ, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గరవేణి శ్రీకాంత్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## గ్రామాల్లో ఎక్కడ కూడా -చైనా
## మాంజా ను అమ్మకూడదు ,వాడకూడదు

### -దీనిని ఉల్లంఘించిన వాళ్లపై కఠిన చర్యలు తప్పవు
### - మర్కుక్ ఎస్ఐ దామోదర్



**గజ్వేల్ నియోజకవర్గం, జనవరి 10 (ప్రజా ప్రతిభ):**

గ్రామంలో ఎక్కడ కూడా చైనా మాంజా ను అమ్మకూడదు ఽ కొన కూడదు దీన్ని ఉల్లంఘించిన వాళ్ల పైచట్టరీత్యా చర్య తీసుకోబడును,ఎవరైనా చైనా మాంజా అమ్మినట్టు సమాచారం ఉన్నచొ పోలీస్ స్టేషన్ నం :8712667341కి ఫోన్ చేసి తెలుపగలరు మీ వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి .

## మున్సిపల్ ఎన్నికల్లో
# కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడం ఖాయం

### రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షభంలోకి నెట్టిన కాంగ్రెస్
### నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం

**హైదరాబాద్, జనవరి10**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రావిరీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరఫున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షత్రస్థాయి పరిస్థితులపై క్షణ్ణంగా సవిరీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షలు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు. కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.



## ఎయిర్ టెల్ నుంచి సరికొత్త చవక ప్లాన్

**ఏడాదిపాటు చెల్లుబాటు అయ్యే అపరిమిత కాలింగ్ ప్లాన్**

**ప్లాన్ ధర రూ. 1,849**

**ఇంటర్నెట్ అవసరం లేని వారికి ఉపయోగపడే ప్లాన్**




**న్యూఢిల్లీ:** ప్రముఖ టెలికాం సంస్థ ఎయిర్‌టెల్ తన కస్టమర్లకు ఊరటనిచ్చేలా మరో ఆకర్షణీయమైన ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తరచూ రీఛార్జ్ చేయాల్సిన తలనొప్పికి చెక్ పెట్టేలా, తక్కువ బడ్జెట్‌లోనే దీర్ఘకాలిక ప్లాన్‌లపై ఎయిర్‌టెల్ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే ఏడాది పొడవునా చెల్లుబాటు అయ్యే, అపరిమిత కాలింగ్ సౌకర్యంతో కూడిన కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది.

ఎయిర్‌టెల్ తాజాగా తన రీఛార్జ్ ప్లాన్ పోర్ట్‌ఫోలియోను పూర్తిగా అప్‌గ్రేడ్ చేసింది. వినియోగదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎక్కువ వ్యాలిడిటీ కలిగిన ప్లాన్‌లను అందిస్తూ, తరచూ రీఛార్జ్ చేసుకునే ఇబ్బందిని తగ్గిస్తోంది. తక్కువ ధరలో ఏడాది పాటు కాలింగ్ అవసరాలను తీర్చే ప్లాన్ కావాలనుకునే వారికి ఇప్పుడు సరైన ఆప్షన్ లభించింది. ఎయిర్‌టెల్ అందిస్తున్న ఈ ప్రత్యేక ప్లాన్ ధర కేవలం రూ. 1,849 మాత్రమే. ఈ ఎయిర్‌టెల్ ప్రీపెయిడ్ ప్లాన్ నిజంగానే 365 రోజుల పూర్తి వ్యాలిడిటీని అందిస్తుంది. రీఛార్జ్‌పై అధికంగా ఖర్చు చేయకూడదనుకునే వినియోగదారులకు ఇది బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు.

ఈ ప్లాన్‌లో ప్రధాన ఆకర్షణ ఏమిటంటే, ఏడాది పొడవునా అన్ని నెట్‌వర్క్‌లకు అపరిమిత వాయిస్ కాలింగ్ సదుపాయం లభిస్తుంది. అయితే ఇది పూర్తిగా వాయిస్-ఓన్లీ ప్లాన్ కావడంతో ఇందులో మొబైల్ డేటా సౌకర్యం ఉండదని వినియోగదారులు గమనించాలి. ఇంటర్నెట్ అవసరం తక్కువగా ఉండి, కాలింగ్‌కే ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే వారికి ఈ ప్లాన్ చాలా ఉపయోగకరంగా మారనుంది.

## ఎస్‌బీఐ ఖాతాదారులకు షాక్..

**పెరిగిన ఏటీఎం ఛార్జీలు..**

**ఎస్‌బీఐ ఏటీఎం లావాదేవీల ఛార్జీల పెంపు**

**ఉచిత పరిమితి దాటిన తర్వాత అదనపు భారం**

**నగదు విత్‌డ్రాయల్‌పై రూ. 23, ఇతర లావాదేవీలపై రూ. 11 (జీఎస్టీ అదనం)**

**శాలరీ ఖాతాదారులకు ఉచిత లావాదేవీల సంఖ్యపై పరిమితి**

**కొత్త ఛార్జీలు 2025 డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు ప్రకటన**

**న్యూఢిల్లీ:** దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తమ ఖాతాదారులకు షాకిచ్చింది. ఏటీఎం లావాదేవీలపై ఛార్జీలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్‌ఛేంజ్ రుసుములు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు బ్యాంకు తెలిపింది. పెంచిన ఈ కొత్త ఛార్జీలు 2025 డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ మార్పుల ప్రభావం ప్రధానంగా సేవింగ్స్, శాలరీ ఖాతాదారులపై పడనుంది.

సవరించిన నిబంధనల ప్రకారం.. ఎస్‌బీఐ ఖాతాదారులు ఉచిత పరిమితి దాటిన తర్వాత ఇతర బ్యాంకుల ఏటీఎంలలో చేసే నగదు విత్‌డ్రాయల్‌పై ఇకపై రూ. 23తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఛార్జీ రూ. 21 ( జీఎస్టీ అదనం)గా ఉండేది. అలాగే, బ్యాలెన్స్ చెకింగ్, మినీ స్టేట్‌మెంట్ వంటి నాన్-ఫైనాన్షియల్ లావాదేవీలపై ఛార్జీని రూ. 10 నుంచి రూ. 11కి (జీఎస్టీ అదనం) పెంచారు. సేవింగ్స్ ఖాతాదారులకు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో నెలకు 5 ఉచిత లావాదేవీల పరిమితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు. ముఖ్యంగా శాలరీ ప్యాకేజీ ఖాతాదారుల విషయంలో ఎస్‌బీఐ కీలక మార్పులు చేసింది. గతంలో వీరికి ఏ ఏటీఎంలోనైనా అపరిమిత ఉచిత లావాదేవీల సౌకర్యం ఉండగా, ఇప్పుడు దానిని నెలకు 10కి పరిమితం చేసింది. ఈ 10 లావాదేవీలు దాటిన తర్వాత చేసే ప్రతి ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కు రూ. 23, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కు రూ. 11 (జీఎస్టీ అదనం) చెల్లించాలి. అయితే, కొన్ని ఖాతాలపై ఈ పెంపు ప్రభావం ఉండదని బ్యాంకు స్పష్టం చేసింది. ఎస్‌బీఐ బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ (బీఎస్‌బీడీ) ఖాతాల సర్వీస్ ఛార్జీలలో ఎలాంటి మార్పులు లేవు. అలాగే, ఎస్‌బీఐ డెబిట్ కార్డుతో ఎస్‌బీఐ ఏటీఎంలలో చేసే లావాదేవీలపై ఛార్జీలు యథాతథంగా ఉంటాయి. కార్డు లేకుండా చేసే క్యాష్ విత్‌డ్రాయల్స్‌పైనా కొత్త ఛార్జీలు వర్తించవు.

## ఫోన్‌పే నుంచి ‘బోల్ట్’..

**ఒక్క క్లిక్ తో వీసా, మాస్టర్‌కార్డ్ చెల్లింపులు!**

**వీసా, మాస్టర్‌కార్డ్ లావాదేవీల కోసం ‘బోల్ట్’ ఫీచర్‌ను ప్రారంభించిన ఫోన్‌పే**

**డివైజ్ టోకెనైజేషన్ ద్వారా సురక్షితమైన, వేగవంతమైన చెల్లింపులు**

**ప్రతిసారీ సీవీవీ నంబర్ ఎంటర్ చేయాల్సి రావడం నుంచి వెసులుబాటు**

**వ్యాపారుల యాప్ లోనే చెల్లింపులు.. లావాదేవీల డ్రాప్-అవుట్స్ తగ్గుదల**




**న్యూఢిల్లీ:** ప్రముఖ డిజిటల్ చెల్లింపుల సంస్థ ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే తమ యూజర్ల కోసం ఒక కీలకమైన ఫీచర్‌ను అందుబాటులోకి తెచ్చింది. వీసా, మాస్టర్‌కార్డ్ క్రెడిట్, డెబిట్ కార్డ్ లావాదేవీల కోసం ‘ఫోన్‌పే పీజీ బోల్ట్’ పేరుతో కొత్త సదుపాయాన్ని శనివారం ప్రారంభించింది. ఈ ఫీచర్ ద్వారా యూజర్లు ఒకే క్లిక్‌తో అత్యంత వేగంగా, సురక్షితంగా చెల్లింపులు పూర్తి చేయవచ్చు.

ఈ కొత్త విధానం ‘డివైస్ టోకెనైజేషన్’ టెక్నాలజీపై పనిచేస్తుంది. యూజర్లు తమ వీసా లేదా మాస్టర్‌కార్డ్ వివరాలను ఫోన్‌పే యాప్‌లో ఒక్కసారి సేవ్ (టోకెనైజ్) చేస్తే సరిపోతుంది. ఆ తర్వాత ఫోన్‌పే పేమెంట్ గేట్‌వే ఉన్న ఏ మర్చంట్ యాప్‌లోనైనా మళ్లీ మళ్లీ కార్డ్ వివరాలు ఎంటర్ చేయాల్సిన పనిలేదు. అదే డివైస్ లో చేసే తదుపరి లావాదేవీలకు సీవీవీ నంబర్ కూడా అడగదు. దీంతో చెల్లింపుల ప్రక్రియ చాలా సులభతరం అవుతుంది.

సాధారణంగా ఆన్‌లైన్ చెల్లింపుల సమయంలో యూజర్‌ను వేరే పేజీకి రీడైరెక్ట్ చేస్తుంటారు. ‘బోల్ట్’ ఫీచర్‌తో ఆ అవసరం ఉండదు. మొత్తం లావాదేవీ మర్చంట్ యాప్‌లోనే పూర్తవుతుంది. ఇది యూజర్‌కు సౌకర్యంగా ఉండటమే కాకుండా, లావాదేవీలు మధ్యలో ఆగిపోయే (డ్రాప్-అవుట్స్) సమస్యను తగ్గిస్తుందని కంపెనీ చెబుతోంది. దీనివల్ల వ్యాపారులకు లావాదేవీల సక్సెస్ రేటు కూడా పెరుగుతుంది.

ఈ సందర్భంగా ఫోన్‌పే మర్చంట్ బిజినెస్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ యువరాజ్ సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. “భారతీయులకు డిజిటల్ చెల్లింపులను సులభతరం చేసే మా ప్రయాణంలో ‘బోల్ట్’ ఫీచర్ ఒక ముఖ్యమైన ముందడుగు. టోకెనైజేషన్ ద్వారా యూజర్లకు వన్-క్లిక్ అనుభవాన్ని అందిస్తున్నాం. ఇది యూజర్ల సౌకర్యాన్ని పెంచడంతో పాటు, మా మర్చంట్ భాగస్వాముల వ్యాపారాభివృద్ధికి కూడా దోహదపడుతుంది” అని వివరించారు.




# నా విధిని ఎవరూ మార్చలేరు

## శుభమన్ గిల్

వడోదర: ఫామ్‌లో లేని బ్యాటర్ శుభమన్ గిల్‌ను టీ20 వరల్డ్‌కప్‌కు ఎంపిక చేయని విషయం తెలిసిందే. అయితే ఆ విషయంలో తన విధిని ఎవరూ మార్చలేరన్నారు. నా నుదుటి మీద ఏది రాసి ఉన్నా, దాన్ని నా నుంచి ఎవరూ తీసుకెళ్లలేరన్నారు. ఆదివారం నుంచి న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో ఆడనున్న గిల్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. నేను ఎక్కడ ఉండాలో అక్కడ ఉన్నానని, నా విధిని నానుంచి ఎవ్వరూ తీసుకెళ్లలేరని అన్నారు. ఇండియా తరపున ఇప్పటి వరకు గిలర్ 36 వన్డేలు ఆడారు. దాంట్లో అతను 869 రన్స్ చేశాడు. 28.03 సగటు, 138.59 స్ట్రయిక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడతను. దేశం కోసం ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలని ప్లేయర్లు నమ్ముతారని, సెలెక్టర్లు వాళ్ల నిర్ణయం వాళ్లు తీసుకుంటారని, తానెప్పుడూ ఆ సందర్భాన్ని గడిపేస్తానని, జీవితం సింపుల్‌గా మారుతుందన్నారు. అయితే ఏ ఫార్మాట్ కూడా అనుకున్నట్లు ఈజీ కాదు అన్నారు. 2011 నుంచి ఇండియా వన్డే వరల్డ్‌కప్ నెగ్గలేదన్నారు. టీ20 జట్టు ఎంపిక విషయంలో సెలెక్టర్ల నిర్ణయాన్ని గౌరవిస్తానన్నారు.

## అర్ధ శతకంతో మెరిసిన గార్డ్‌నర్..

**రెండొందలు కొట్టిన గుజరాత్..!**

**న్యూఢిల్లీ:** మహిళా ప్రీమియర్ లీగ్ నాలుగో సీజన్ రెండో మ్యాచ్‌లోనే రెండొందలు స్కోర్ నమోదైంది. గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ అషే గార్డ్‌నర్(65) అర్ధ శతకంతో మెరవగా.. అనుష్క శర్మ(44) యూపీ వారియర్స్ బౌలర్లను ఉతికేసింది. వీరిద్దరూ ఔటయ్యాక టెయిలెండర్లు జార్జియా వరేహం(27 నాటౌట్), భారతి ఫుల్‌మలి(14 నాటౌట్)లు సైతం సిక్సర్లతో చెలరేగారు. దాంతో, నిర్ణీత ఓవర్లలో గుజరాత్ 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది.

డబ్ల్యూపీఎల్ నాలుగో సీజన్‌లో భారీ స్కోర్ బాదేసింది గుజరాత్ జెయింట్స్. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్‌కు చుక్కలు చూపించి గుజరాత్ బ్యాటర్లు. ఓపెనర్లు బేత్ మూనీ(13), సోఫీ డెవినె(38)లు ఇచ్చిన శుభారంభాన్ని కెప్టెన్ అషే గార్డ్‌నర్(65), అనుష్క శర్మ(44)లు కొనసాగించారు. అయితే.. పవర్ ప్లేలోనే ఓపెనర్లు ఔట్ కావడంతో గుజరాత్ 55 పరుగులకే రెండు బిగ్ వికెట్లు కోల్పోయింది. అయినా కూడా గార్డ్‌నర్, అనుష్కలు ఏమాత్రం ఒత్తిడికి లోనవ్వలేదీ ద్వయం.

బాదుడే పరమావధిగా పెట్టుకున్న వీరిద్దరూ వరల్డ్‌క్లాస్ బౌలర్లు దీప్తి శర్మ(2-32), ఎకిల్‌స్టోన్‌లను అలవోకగా ఎదుర్కొని.. విధ్వంసక ఆటతో గుజరాత్ స్కోర్ బోర్డును ఉరికించింది. టెయిలెండర్లు జార్జియా వరేహం(27), భారతి ఫుల్‌మాలి(14)లు కూడా బ్యాట్లకు పని చెప్పారు. వరేహం మూడు, భారతి రెండు సిక్సర్లతో




విరుచుకుపడ్డారు. దీప్తి వర్మ వేసిన 20 వ ఓవర్లో భారతి వరుసగా రెండు సిక్సర్లు బాదడంతో గుజరాత్ స్కోర్ రెండొందలు దాటింది. టాపార్డర్ మిడిలార్డర్ సమిష్టిగా రాణించగా గుజరాత్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 రన్స్ కొట్టింది.

## జమీమాకు ప్రత్యేక బహుమతి ఇచ్చిన గవాస్కర్..

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ నుంచి టీమ్ ఇండియా మహిళా క్రికెట్ స్టార్ జెమీమా రోడ్రిగ్స్‌కు అరుదైన బహుమతి లభించింది. గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ అరుదైన బ్యాట్ ఆకారంలో ఉన్న గిటార్‌ను జెమీమాకు గవాస్కర్ బహుమతిగా ఇచ్చారు. శుక్రవారం జరిగిన ఓ కార్యక్రమంలో ఈ ప్రత్యేక బహుమతి ఇచ్చి జెమీమాను ఆశ్చర్యపరిచారు. ఇక ఈ గిటారుతో వీరిద్దరూ ఫొటోలకు ఫోజులిస్తూ సందడి చేశారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. కాగా, గతేడాది జరిగిన మహిళల వన్డే ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియాపై సెమీఫైనల్‌లో జెమీమా 127 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి జట్టును ఫైనల్‌కు చేర్చిన విషయం తెలిసిందే. ఆ సమయంలో టీమ్ ఇండియా కనుక కప్పు గెలిస్తే.. జెమీమా గిటార్ వాయిస్తుంటే తాను పాట పాడుతానని గవాస్కర్ వాగ్దానం చేశారు. ఇక ఫైనల్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించి కప్పు గెలిచింది. దీంతో అప్పుడు ఇచ్చిన హామీని గవాస్కర్ ఇప్పుడు నెరవేర్చుకున్నారు.



## మలేషియా ఓపెన్

# సెమీస్‌లో ఓడిన పీవీ సింధు

**కౌలాలంపూర్:** హైదరాబాదీ స్టార్ షట్లర్ పీవీ సింధు మలేషియా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో సెమీస్‌లో ఓటమి పాలైంది. చైనా క్రీడాకారిణి వాంగ్ జిహి చేతిలో ఆమె పరాజయాన్ని చవిచూసింది. శనివారం జరిగిన మ్యాచ్‌లో వరల్డ్ నెంబర్ టూ ప్లేయర్ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 16-21, 15-21 స్కోరుతో సింధుపై సునాయాస విజయాన్ని నమోదు చేసుకున్నది. చైనీస్ ప్లేయర్ దూకుడు ముందు సింధు తేలిపోయింది. కాలి గాయం కావడం వల్ల గత అక్టోబర్ నుంచి ఆటకు దూరంగా ఉన్న పీవీ సింధు చాలా గ్యాప్ తర్వాత తొలి టోర్నమెంట్ ఆడింది. రెండో గేమ్‌లో 11-6 స్కోరుతో లీడింగ్‌లో ఉన్నా.. ఆ తర్వాత తన పట్టు కోల్పోయింది. సింధు ఓటమితో మలేషియా ఓపెన్ టోర్నీలో ఇండియన్ ప్లేయర్ల స్టోరీ ముగిసింది. వాస్తవానికి సింధు ఈ మ్యాచ్ ఆరంభంలో తన సామర్థ్యానికి తగినట్లు ఆడింది. హార్డ్ హిట్టింగ్ చేసింది. క్రాస్ కోర్టు స్మాష్‌లతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టింది. ఓ దశలో5-2 తేడాతో తొలి గేమ్‌లో ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. కానీ ఆ తర్వాత వాంగ్ ఊపందుకున్నది.

ఓ దశలో 13-13 పాయింట్లతో తీవ్ర పోటీపడ్డారు. ఇక 15-14 స్కోరు ఉన్నప్పుడు వాంగ్ తన ప్రతాపాన్ని చూపింది. సింధుపై తీవ్ర వత్తిడి తెచ్చింది. ఏకధాటిగా షాట్లతో చెలరేగింది. ఆ జోరుకు పీవీ సింధు చేతులెత్తేసింది. రెండో గేమ్ ఆరంభంలో కూడా సింధు దూకుడుగా ఆడినా.. రెండో హాఫ్‌లో వాంగ్ తన స్ట్రోక్ ప్లేతో ప్రత్యర్థిని చిత్తు చేసింది.



## 12 వస్తోన్న మనశంకరవరప్రసాద్ గారు

### టిక్కెట్ల ధరల పెంపునకు సర్కార్ గ్రీన్ సిగ్నల్



**టాకీస్:** 'మన శంకరవరప్రసాద్ గారు' థియేటర్లలో సందడి చేయడానికి సిద్ధమవుతున్నారు. చిరంజీవి కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ క్రమంలో స్పెషల్ ప్రీమియర్‌తో పాటు, టికెట్ ధరలు పెంచుకునేందుకు తెలంగాణ ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. జనవరి 11న స్పెషల్ ప్రీమియర్‌కు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ షో టికెట్ ధరను రూ.600గా నిర్ణయించింది. రాత్రి 8 గంటల నుంచి 10 గంటల మధ్య షోను ప్రదర్శించాల్సి ఉంటుంది. జనవరి 12వ తేదీ నుంచి ఏడు రోజుల పాటు సింగిల్ స్క్రీన్‌లో రూ.50 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.100 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని తెలుపుతూ జీవో జారీ చేసింది. ఈ చిత్రం టికెట్ ధరలు పెంచుకునేందుకు ఇప్పటికే ఏపీలో గ్రీన్ సిగ్నల్ వచ్చింది. అక్కడ స్పెషల్ ప్రీమియర్ షో టికెట్ ధర రూ.500 కాగా (జీఎస్టీతో కలిపి).. సింగిల్ స్క్రీన్‌లో రూ.100 (జీఎస్టీతో కలిపి) మల్టీప్లెక్స్‌లలో రూ.125 (జీఎస్టీతో కలిపి) టికెట్ ధర పెంచుకునే అవకాశాన్ని ఏపీ ప్రభుత్వం కల్పించింది. చిరంజీవి సరసన నయనతార నటించిన ఈ సినిమాలో వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

## ప్రజల జేబులు కొల్లగొట్టిన రాజాసాబ్




### తొలిరోజే 112 కోట్లు వసూళ్లు

**టాకీస్:** రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ సినిమా మొదటి రోజు వసూళ్లపై చిత్రబృందం తాజాగా స్పందించింది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం మొదటి రోజే కలెక్షన్ల సునామీ సృష్టించింది. దీంతో ఈ సినిమా తొలి రోజున ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల మార్కును దాటేసి సరికొత్త రికార్డులను నెలకొల్పింది. ఈ విషయాన్ని చిత్రబృందం సోషల్ మీడియా వేదికగా అధికారికంగా ప్రకటించింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, మరియు కల్కి చిత్రాల తర్వాత ప్రభాస్ ఖాతాలో చేరిన ఆరో రూ. 100 కోట్ల ఓపెనర్ ఇది. దీంతో ఇండియాలో ఈ ఘనత సాధించిన ఏకైక హీరోగా ప్రభాస్ చరిత్ర సృష్టించారు. తెలుగు రాష్ట్రాల్లో రూ. 58 కోట్ల వసూళ్లను సాధించగా.. కర్ణాటక / ఇతర రాష్ట్రాలలో రూ. 18 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.36 కోట్లు రాబట్టినట్లు సమాచారం.



# ఆషిక రంగనాథ్‌కు పెరిగిన ఆఫర్స్

**టాకీస్:** కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన అమిగోస్ అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ముద్దుగుమ్మ ఆషిక రంగనాథ్. తొలి సినిమాతోనే తన అందంతో అభినయంతో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ సినిమా విజయం సాదించపోయినా ఈ అమ్మడికి మంచి మార్కులు పడ్డాయి. ఆతర్వాత కింగ్ నాగార్జునతో నా సామిరంగ సినిమాలో నటించింది. ఈ సినిమాలో తన నటనతో కట్టిపడేసింది ఆషిక రంగనాథ్. ఈ సినిమా ఓ మోస్తరు విజయం సాధించింది. ఆతర్వాత ఆషిక రంగనాథ్‌కు ఆఫర్స్ పెరిగాయి. ప్రస్తుతం ఈ అమ్మడు వరుస అవకాశాలతో దూసుకు పోతుంది. ఈ క్రమంలోనే మాస్ మహారాజ రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి అనే సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా జనవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన పోస్టర్స్, సాంగ్స్, టీజర్ సినిమాపై అంచనాలను పెంచేయి. అలాగే రీసెంట్ గా వచ్చిన ట్రైలర్ సినిమా పై భారీ హైప్ క్రియేట్ చేసింది. ఈ సినిమాలో ఆషిక రంగనాథ్ గ్లామరస్ రోల్ లో కనిపించనుందని తెలుస్తుంది. ఈ సినిమాపై ఆషిక రంగనాథ్ భారీ ఆశలు పెట్టుకుంది. ఈ సినిమాతో పాటు మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న విశ్వంభర సినిమాలోనూ నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ దశలో ఉంది. కాగా సోషల్ మీడియాలోనూ ఈ చిన్నది క్రేజీ ఫోటోలను పంచు కుంటుంది.




**టాకీస్:** తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.

## సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్

**టాకీస్:** టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల ప్రస్తుతం తన కోలీవుడ్ డెబ్యూ మూవీ 'పరాశక్తి' ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. సుధా కొంగర దర్శకత్వంలో శివకార్తికేయన్ సరసన ఆమె నటించిన ఈ చిత్రం శనివారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అయితే ఈ చిత్ర ప్రమోషన్స్ కోసం కేరళలోని కొచ్చికి శ్రీలీల వెళ్లగా.. అక్కడ జరిగిన ప్రెస్ మీట్‌లో ఒక ఆసక్తికరమైన ఘటన చోటుచేసుకుంది. సినిమా ప్రమోషన్స్ సందర్భంగా ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను ఫ్లర్ట్ చేస్తూ సరదాగా అడిగిన ప్రశ్నలు, దానికి ఆమె ఇచ్చిన క్యూట్ రియాక్షన్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక మలయాళ రిపోర్టర్ శ్రీలీలను పలకరిస్తూ మీకు తమిళం వచ్చా అని అడగగా, ఆమె అవును వచ్చు అని సమాధానమిస్తుంది. అనంతరం ఆ రిపోర్టర్ శ్రీలీల అందాన్ని పొగుడుతూ.. మిమ్మల్ని మొదటిసారి నేరుగా చూస్తున్నాను, మీరు చాలా అందంగా ఉన్నారు అని చెప్పడంతో ఆమె ఒక్కసారిగా సిగ్గుపడుతూ నవ్వేశారు. అయితే వెంటనే ఆ రిపోర్టర్ ట్విస్ట్ ఇస్తూ.. మీరు నాకు ఒక సిస్టర్ లాగా అనిపిస్తున్నారు అని అనడంతో, శ్రీలీల తనదైన శైలిలో.. తాను మెడికల్ స్టూడెంట్ అన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. నేను డాక్టర్‌ను, సిస్టర్‌ను (నర్సును) కాదు అంటూ చమత్కరించారు. శ్రీలీల ఇచ్చిన ఈ ఫన్నీ కౌంటర్‌తో అక్కడ నవ్వులు పూశాయి. ప్రస్తుతం ఈ క్యూట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## నేను డాక్టర్‌ని.. సిస్టర్‌ను కాను

### విలేకరికి శ్రీలీల ఫన్నీ రిప్లై



Printed published and own by him Dr. kongarapu Ganapathi, Phone number: 9494451230, D.No 1/164 Balanki street, paalakonda-532440.
Officeaddress D-NO: 8-33-13, Near Kalabarathi opp com office, pithapuram colony, Maddilapalem visakhapatnam-530003. RNI:APTEL 2013/54721.
Editor in Chief: Danuri Srinivas - 9441500341